సాహితీ గవాక్షం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
26-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 237, పేజీలు : 10+4 వెల : 6.50

ప్రధాని వాట్సప్ ఛానెల్‌కు 50 లక్షల ఫాలోయర్లు

బిలాస్‌పూర్ రైలులో ప్రయాణించిన రాహుల్
5లో

## అసైన్డ్, లంక భూములపై
# పేదలకు హక్కులు



### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి ధర్మాన
### ప్రైవేటు వర్సిటీల బిల్లు, వస్తు, సేవల పన్ను బిల్లుకు ఆమోదం
### సమావేశాలు బహిష్కరించిన టిడిపి ఎమ్మెల్యేలు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తీసుకునివచ్చిన భూ సంస్కరణలు పేద, సామాన్య రైతులతోపాటు అన్ని వర్గాలకు మేలు చేస్తున్నాయని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాధరావు స్పష్టం చేసారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం తొమ్మిదిగంటలకు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు తెలుగుదేశం ఎంఎల్ఏలు ఎవ్వరు హాజరు కాలేదు, చంద్రబాబు రిమాండ్‌పై వాయిదా తీర్మానానికి అంగీకరించనందున టిడిపి ఎంఎల్ఏలు సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.మూడవ రోజు సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎంఎల్ఏలకు స్పీకరు తమ్మినేని అవకాశం కల్పించారు.ఆయా అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి విశ్వరూప్. మెరుగు నాగార్జున,కాకాణి గోవర్ధన్‌రెడ్డి బదులిచ్చారు.
అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర భూసర్వేపై జరిగిన చర్చలో ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ అసైన్డ్ లాండ్స్‌పై గతంలో ఎవరు దృష్టి పెట్టలేదన్నారు. వైఎస్సార్ హయంలో 7లక్షల ఎకరాలు అసైన్ట్ ల్యాండ్ అందజేసారన్నారు. సిఎంజగన్ మరిన్ని అడుగులువేసి రెవెన్యూ వ్యవస్థలో కీలక సంప్కరణలను తీసుకుని వచ్చారన్నారు.లంక భూములపై సాగుదారులకు సంపూర్ణ హక్కును కల్పిస్తు ≫2

## నిపుణుల కమిటీ సిఫార్సులు విస్మరించిన టిడిపి సర్కార్

### అమరావతి రాజధాని కోసం భూసేకరణలో అవకతవకలు
### భూసమీకరణలో భారీగా ఆర్థిక భారం
### మాస్టర్‌ప్లాన్‌కు కన్సల్టెంట్ల ఎంపికలోనూ లోపాలే
### తూర్పారబట్టిన 'కాగ్'

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని కోసం గత ప్రభుత్వం భూసేకరణలో నిపుణుల కమిటీ సిఫార్సులను విస్మరించిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశాల్లో కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.రాజధానికి అవసరమైన మొత్తంలో భూమిలో 70శాతం భూసమీకరణ ద్వారా సేకరించాలనే నిర్ణయం వల్ల భారీ ఆర్థిక భారం పడిందని కాగ్ నివేదికలో స్పష్టం చేసింది.రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి కన్సలెంట్ల ఎంపికలో తగిన విధానాన్ని అనుసరించలేదని తప్పుపట్టింది.నామినేషన్ పద్ధతిలో ఎంపిక చేయటాన్ని కాగ్ తప్పుపట్టింది. భూసమీకరణ కోసం ఎపి సీఆర్డీఏ రూ.2,244 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సేకరించిన ఈ భూమి నిరుపయోగంగా ఉందని విమర్శించింది.విశాఖలో 876 పరిశ్రమల్లో 70 పరిశ్రమలు సరైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు కాగ్ గుర్తించింది.అమరావతి ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ భూముల్లో మౌలిక సదుపాయాల కల్పన కోపం రూ.13,802 కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదన ఉన్నా, దీనిలో 2021 నాటికి రూ.183 కోట్లు మాత్రము ఖర్చు చేసినట్లు కాగ్ గుర్తించింది.ప్రాధాన్యం ఉన్న మౌలిక సదుపాయాల ప్యాకేజీల కోసం రూ.3,23కోట్లు ఖర్చుచేసారు. 2015-20 మధ్య కాలంలో రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర గ్రాంట్లు రూ.129 కోట్లు తగ్గుదల, 2016-2018 మధ్య కాలంలో పనితీరు గ్రాంట్లులో రూ.28.93 కోట్ల కోత పడిందని తెలిపింది. 2016-2021 మధ్య నిధుల వినియోగంపై కాగ్ పలు అభియోగాలు చేసింది.
తాడిపత్రి, శ్రీకాళహస్తి, పుంగనూరు, అద్దంకి మున్సిపాలిటీలను వాటి అర్హతకు తగినట్లు పెంచలేదని కాగ్ గుర్తించింది.2016-22 మధ్య కాలంలో 2022 లేబర్ సెస్ కింద రూ.55.39 కోట్లు వసూలు చేసారని వివరించింది.వసూలు చేసిన రూ.55.39 కోట్లను ఎపి భవన కార్మికుల సంక్షేమ బోర్డుకు బదిలీ చేయలేదని కాగ్ పేర్కొంది.రాజధాని కోసం భూసేకరణపై గత ప్రభుత్వం తీరును కాగ్ తప్పుపట్టింది.అమరావతి ప్రాంతంలో పనుల నిలుపుదల వల్ల నిధులు నిరుపయోగంపై ప్రస్తుత ప్రభుత్వ తీరును కాగ్ నివేదిక తప్పుబట్టింది.2019 మే నుంచి వివిధ పనులను నిలిపివేసారన్న కాగ్ తెలిపింది. జలవనరుల పరిధిలో ప్రజా వేదికను నిబంధనలకు విరుద్ధంగా అనాధికారికంగా కట్టారు. ఆ తరువాత ఆ వేదికను కూల్చివేయడం వల్ల రూ.11.51కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని తెలిపింది.

## ఎన్డీఏకు అన్నా డిఎంకె గుడ్‌బై
### ఒంటరి పోటీకి నిర్ణయం

**చెన్నై, సెప్టెంబరు 25:** కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ఎన్డీఏకు గుడ్‌బై చెప్తున్నట్లు ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం అన్నాడిఎంకె వెల్లడించింది. ఈ మేరకు పార్టీ మీటింగ్‌లో అన్నా డిఎంకె ఎంపిలు, ఎమ్మెల్యేలు, మిగిలిన నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. ఈ మేరకు ఆ పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ, తమిళనాడు మాజీ మంత్రి కెపి మునుస్వామి ప్రకటించారు. తమిళ నాడులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంతర్వాత అన్నాడిఎంకె బిజెపితో పొత్తును తెంచుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి లేకుండానే ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు అన్నాడిఎంకె స్పష్టం చేసింది. గత కొన్ని రోజుల నుంచి అన్నాడిఎంకె,బిజెపి నేతలు బహిరంగంగానే ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటున్నారు. దీంతో ఎన్డీఎనుంచి అన్నా డిఎంకె బయటికి వస్తుందని రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చ జరిగింది. తమ పార్టీని, పార్టీ నాయకులను నిరంతరం అవమానిస్తున్న బిజెపితో పొత్తు ఉండబోదని ఇప్పటికే చాలా మంది అన్నాడిఎంకె నేతలు బహిరంగంగానే ప్రకటించగా అధికారికంగా మాత్రం సోమవారం ప్రకటించారు. ఈ ≫2

## చంద్రబాబు కస్టడీ, బెయిలు పిటిషన్లపై
# విచారణ నేటికి వాయిదా



### రెండు రోజుల కస్టడీ విచారణ నివేదిక
### సీల్డ్‌కవర్‌లో జడ్జికి అందజేసిన సిఐడి అధికారులు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్. సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఎసిబి కోర్టులో విచారణ సోమవారం జరిగింది. సిఐడి,చంద్రబాబు న్యాయవాదుల వాద, ప్రతివాదనల తరువాత విచారణ మంగళవారానికి వాయిదా పడింది. సిఐడి కస్టడీ పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఎసిబి న్యాయస్థానం ఆదేశించింది.ఈ రెండు పిటిషన్లపై మంగళవారం విచారణ జరిపి ఉత్తర్వులు ఇస్తామని ఎసిబి న్యాయస్థానం ఆదేశించింది.
అంతకు ముందుకు రెండు రోజుల కస్టడీ నివేదికను సిఐడి అధికారులు సీల్డ్ కవర్‌లో న్యాయస్థానానికి అందజేసారు.మరో అయిదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసారు.తొలుత బెయిల్ పిటిషన్‌పై విచారించాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు.ముందుగా కస్టడీ పిటిషన్‌ను విచారించాలని సిఐడి న్యాయవాదులు అభ్యర్థించారు.ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సోమవారం ఉదయం సిఐడి న్యాయవాది ఎసిబి కోర్టులో కౌంటర్ దాఖలు చేసారు.కౌంటర్‌లో సవరణలు చేసి ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశిస్తూ మధ్యాహ్నానికి వాయిదా వేసారు. తరువాత న్యాయమూర్తి విచారణను ప్రారంభించిన సందర్భంలో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ముందు విచారణ కొనసాగించాలని కోరారు.అయితే ≫2

### 'సుప్రీం'లో నేడు విచారణ

**విజయవాడ, సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సోమవారం ఈ పిటిషన్‌ను చంద్రబాబు న్యాయవాది సిద్దార్ లూథ్రా మెన్షన్ చేసారు.చంద్రబాబు జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారని అత్యవసరంగా విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ చంద్రచూడ్‌ను కోరారు. ఇది ఆంధ్రప్రదేశ్ వ్యవహారమని అక్కడ ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని సిజెఐ వద్ద ప్రస్తావించారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సిజెఐ చంద్రబాబు ≫2

### మహిళా బిల్లుకు అసెంబ్లీ మద్దతు
### ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా రిజర్వేషన్ మద్దతుగా అసెంబ్లీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.సోమవారం మూడవ రోజు అసెంబ్లీ సమావేశంలో ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించారు.పార్లమెంట్ ఉభయసభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా బిల్లుకు ఆమోదం లభించింది. ఇదొక చారిత్రత్మక పరిణామం,ఈ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పాలనా వ్యవస్థలో స్త్రీలకు అత్యధిక భాగస్వామ్యం ఇవ్వాలనే లక్ష్యంతో సిఎం జగన్ తీసుకుని వచ్చిన సంస్కరణలకు ఈ బిల్లు మరింత బలాన్ని చేకూర్చిందని బిల్లుకు మద్దతు ప్రకటన సందర్భంలో సభ అభిప్రాయపడింది, సభలో మహిళా బిల్లు అంశంపై చర్చకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అనుమతినిచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ఉషశ్రీచరణ్ చర్చలో పాల్గొంటూ సీఎం జగన్ సారధ్యంలో మహిళా సాధికారతకు అడుగులు వేసినట్లు తెలిపారు. వైఎస్సార్ చేయూతలో మహి ≫2

## 1 నుంచి పవన్ నాలుగో విడత వారాహి యాత్ర



**విజయవాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రంలో నాలుగువ విడుత వారాహి యాత్రను త్వరలోనే ప్రారంభించనున్నారు.చంద్రబాబు అరెస్ట్ తరువాత రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ ములాఖత్‌లో కలుసుకున్నారు. అనంతర పరిణామాల్లో టిడిపితో జనసేనతో పొత్తుకు నిర్ణయించుకుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు.చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా జనసేన టిడిపితో కలిసి సంఘటిత ఉద్యమాలను చేస్తోంది.ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్రను చేపట్టాలని నిర్ణయించుకున్నారు.ఈ యాత్రను ఉమ్మడి కృష్ణా జిల్లా దివిసీమలో అక్టోబరు 1నుంచి పవన్ కల్యాణ్ చేపడతారు. అవనిగడ్డలో ఈ యాత్ర ప్రారంభం కానున్నది. సోమవారం ఉమ్మడి కృష్ణా జిల్లా ముఖ్య నాయకులతో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంలో వెల్లడించారు.
అవనిగడ్డ నుంచి మచిలీపట్టణం, పెడన, కైకలూరు నియోజకవర్గాల మీదుగా ఈయాత్ర సాగే విధంగా రూట్ మ్యాప్‌ను ఖరారు చేసినట్లు నాదెండ్ల తెలిపారు. తెలుగుదేశంతో ఎందుకు జనసేన పొత్తులో వెళ్తుంది, చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ చేసిన వ్యవహారంపై పవన్ వారాహి యాత్ర సందర్భంగా వెల్లడిస్తారని తెలిపారు.



సోమవారం జగ్గంపేట నియోజకవర్గంలో మహిళలు, టిడిపి నేతలు చేపట్టిన నిరసన దీక్షలో భువనేశ్వరి

## రాష్ట్రం కోసం కష్టపడడం చంద్రబాబు తప్పా?

### ప్రజల ఆదరాభిమానాలే కొండంత అండ
### సింహంలా బయటకొచ్చి మీ కోసం మళ్లీ పనిచేస్తారు
### ప్రజల సొమ్ము కోసం ఆశపడే కుటుంబం మాది కాదు
### జగ్గంపేట నిరసన దీక్షలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి ప్రజల కోసం కష్ట పడ టమే చంద్రబాబు చేసినతప్పా అని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రశ్నించారు. ప్రజలఆదరాభిమానాలే చంద్రబాబుకు కొండంత అండ అని అన్నారు. ప్రజల సొమ్ము కోసం ఆశపడే కుటుంబం తమదికాదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో మహిళలు, టిడిపి నేతలు చేపట్టిన నిరసన దీక్షలో సోమవారం భువనేశ్వరి పాల్గొని సంఘీభావంతెలిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన అనంతరం ఆమెమాట్లాడారు.
చంద్రబాబు సింహంలా బయటకు వచ్చి మీ కోసం మళ్లీ పనిచేస్తారని అన్నారు. ఆయన 45 ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలతోనే ముడిపడి ఉందన్నారు. ప్రజల్ని ముందుకు నడిపించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. అవినీతి మరక అంటించి 17 రోజులుగా జైల్లో పెట్టారన్నారు. ఆయనేం తప్పు చేశాడని జైల్లో నిర్బంధించారని ≫2

## బాబుపై ఆధారాల్లేని
# తప్పుడు కేసులు

### 17 రోజులుగా ఒక్క ఆధారం చూపని వైనం
### వచ్చేవారం నుంచి మళ్లీ 'యువగళం' పాదయాత్ర
### ఎన్నికల్లో టిడిపికి వన్‌సైడ్ విజయం తథ్యం: అచ్చెన్నాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఎటువంటి ఆధారాల్లేకుండా చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలో ఇలాంటి తరహా కేసు ఇదివరకెన్నడూ లేదని, ప్రాథమిక ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో సోమవారం భువనేశ్వరి, బ్రాహ్మణి, అచ్చెన్నాయుడు ములాఖత్ అయ్యారు. అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా ఆధారాలుంటే అరెస్టు చేస్తారు కానీ చంద్రబాబును అరెస్టు చేశాక ఆధారాలు సేకరిస్తామని సిఐడి అధికారులు చెప్తున్నారు.
17 రోజులుగా ఒక్క ఆధారం కూడా చూపించలేదు. ఫైల్ ఎక్కడుందంటే లేదంటారు. అరెస్టు చేసేవరకు ఎఫ్ఐఆర్‌లో పేరు లేదన్నారు. ≫2

## 'కృషి'బ్యాంక్ డైరెక్టర్ శ్రీధర్ అరెస్టు
### రూ. 36కోట్ల కుంభకోణంలో 22 యేళ్లకు పట్టుబడిన నిందితుడు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రెండువేల దశకంలో వెలుగుచూసిన కృషీ బ్యాంక్ గోల్‌మాల్ గురించి అందరికి తెలిసిందే. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటై 2001లో బిచాణా ఎత్తేసిన కృషి బ్యాంక్ గోల్‌మాల్ ఉదంతంలో 36.37 కోట్ల రూపాయలను బ్యాంకు ఛైర్మన్, ఎండిగా వున్న కొసరాజు వెంకటేశ్వరరావు సహా ఇతర డైరక్టర్లు కొట్టేయడం విదితమే. అప్పటి ఘటనలో బ్యాంకు ఛైర్మన్, ఎండి అయిన కొసరాజు వెంకటేశ్వరరావు సహా మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఆ సమయంలో డైరక్టర్‌గా వుండి, ఎ3 నిందితుడుగా వున్న కాగితాల శ్రీధర్ (ఇప్పుడు అతని వయస్సు 51 సంవత్సరాలు)ను 22 ఏళ్ల తరువాత సిఐడిఅధికారులు తాజాగా అరెస్టు చేశారు. అప్పట్లో సికింద్రాబాద్‌లో వున్న శ్రీధర్ ఆ తరువాత పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు ఉడాయించి అక్కడే రహస్యంగా జీవించసాగాడు. కాగా శ్రీధర్ ఆచూకి గురించి సిఐడి వాకబు చేయగా అతని ఆచూకీ ≫2



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న 2021 బ్యాచ్ ఐఎఎస్ అధికారుల బృందం

# తప్పుడు కేసులు

>> వాళ్లు సెలెక్ట్ చేసుకుని చెప్పాలనుకున్నవే బయటకు చెప్తున్నారు తప్ప వాస్తవాలు ప్రజలకు చెప్పలేదు. చంద్రబాబును రెండు రోజులు కస్టడీకి తీసుకుని 33 ప్రశ్నలు అడిగారు. డబ్బులు ట్రాన్సాక్షన్ ఎక్కడ జరిగింది, ఎవరికి డబ్బులు అందాయో చెప్పడం లేదని విమర్శించారు. సిఐడీ కస్టడీలో సంబంధం లేని ప్రశ్నలు చంద్రబాబుకు వేశారు. ఆయనను అడిగిన 33 ప్రశ్నలు తీసుకున్నాం. లీగల్ ఒపినీయిన్ తీసుకుని, స్టడీ చేసి ప్రతీ ప్రశ్నకూ సమాధానం రేపు ఇస్తామని చెప్పారు. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడని తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన నేతను తప్పుడు కేసుల్లో ఇరికించారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తి, లక్షల కోట్ల బడ్జెట్‌ను రాష్ట్రానికి ఖర్చు చేసిన వ్యక్తి రూ.371 కోట్లు అవినీతి చేశాడని ఆరోపించి జైల్లో పెట్టారు. తప్పు చేసి జైలుకి వెళ్లే ప్రజల్లో ఇంతటి స్పందన ఉండదు. ప్రతీరోజూ ప్రజలు బయటకు వచ్చి నిరసనలు తెలుపుతున్నారన్నారు. 70 దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువత ఎక్కడికక్కడ అరెస్టును ఖండించి రోడ్లపైకి వస్తున్నారు. పోలీసులు ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణిచి వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఐటీ ఉద్యోగులు రాజమండ్రికి వస్తుంటే అల్లకల్లోలం సృష్టించారు. ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుందని అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే మనం పోరాటం చేయాలని చంద్రబాబు సూచించారు. చంద్రబాబు సూచనలతో పార్టీని ముందుకు తీసుకెళ్తాం. చంద్రబాబు భద్రతపై మాకు అనుమానలు వస్తున్నాయి. సరైన శుభ్రత లేదు. జైలు అధికారిపైనా నిఘా పెట్టారు. దోమలు విపరీతంగా ఉన్నాయి. ఈ జైల్లోనే డెంగ్యూతో ఓ ఖైదీ మరణించారని, పోరాటమే ఏకైక మార్గమని చంద్రబాబు అన్నారని తెలిపారు. అనుమతులన్నీ తీసుకుని వచ్చే వారం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. చంద్రబాబుపై ఈ కేసు కావాలని పెట్టిందే. గ్రామస్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నేత వరకూ జనసేన కార్యకర్తలతో కలిసి కార్యక్రమాలు చేయాలని ఆదేశాలిచ్చాం. ఇప్పటికే కలిసి కార్యక్రమాలు చేస్తున్నారు. చిన్నపిల్లాడిని అడిగినా చంద్రబాబుపై కేసులు కక్ష సాధింపే అంటారని, రాజశేఖర్‌రెడ్డి 30 కేసులు వేసి ఒక్కటైనా నిరూపించారా? జగన్ తల్లి విజయలక్ష్మి వేసిన పిటీషన్‌పై గతంలో కోర్టులు చివాట్లు పెట్టడంతో వెనక్కి తీసుకోలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబును ప్రశ్నలు అడగటానికి అధికారులు నీళ్లు నములుతున్నారని కేసులు ఆలస్యం చేసి, నాలుగు రోజులు జైల్లో పెట్టి శునకానందం పొందాలని చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మేం సిద్ధంగా ఉన్నాం. గుండు కొట్టించుకోవడానికి బొత్స సత్యనారాయణ సిద్ధంగా ఉండాలి. ప్రజలు తిరగబడిఆ కొట్టే పరిస్థితి వచ్చింది. టిడిపి వన్ సైడ్‌గా గెలవబోతుందని అచ్చెన్నాయుడు జోస్యం చెప్పారు. టిడిపిలో ప్రతీ కార్యకర్త ఒక చంద్రబాబులా పోరాడతారు. అరెస్టులు, కేసులకు భయపడం . తప్పు చేయాల్సిన అవసరం మాకు లేదు. లీగల్ అంశాలపైనే లాయర్లతో మాట్లాడేందుకు, నేషనల్ మీడియాకు వాస్తవాలు చెప్పేందుకు లోకేష ఢిల్లీకి వెళ్లారు. వచ్చేవారం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభిస్తామని తెలిపారు.

# పేదలకు హక్కులు

>> న్నామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌పై సర్వహక్కులు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.ప్రజల పక్షాన నిలబడే నాయకుడు సీఎం జగన్ అన్నారు.రెవెన్యూశాఖలో తీసుకుని వచ్చిన మార్పులు మేలు చేస్తునాన్నయన్నారు.అందరు గర్వపడే విధంగా సీఎం జగన్ నేతృత్వంలో ఈ సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు,. సంస్కరణలు చేయాలంటే సమాజాన్ని అర్ధం చేసుకోవాలన్నారు.సీఎం జగన్ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నారన్నారు.భూములు బలవంతంగా లాక్కునే పరిస్థితులు నేడు లేవన్నారు. అసైన్డ్ ల్యాండ్‌పై సర్వహక్కులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.సమగ్ర భూసర్వే సత్ఫలితాలను సాధిస్తుందన్నారు.ఈ చర్చలో నందిగామ శాసనసభ్యుడు మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ భూసర్వేతో కొన్నేళ్లుగా మిగిలిపోయిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నరు.అయితే సర్వే సందర్భంలో ప్రయోజనదారులకు స్వల్ప భూమ అంశాలపై ఇబ్బందులున్నట్లు అక్కడక్కడ గమనించినట్లు తెలిపారు.ఈ అంశాలను పరిష్కరించాలని కోరారు.అన్ని వర్గాలకు న్యాయం చేసే ఉద్దేశంతోనే భూసమగ్ర సర్వే జరుగుతున్న దశలో చిన్న,చిన్న అంశాలను పరిష్కరించాలన్నారు.పాడేరు శాసనసభ్యురాలు భాగలక్ష్మి మాట్లాడుతూ పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కు గొప్పవరమన్నారు,ఈ దిశలో చర్యలు చేపట్టిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఎంఎల్‌ఏ సుధాకర్‌బాబు మాట్లాడుతూ వాగ్దానాలు చేయడమేకాదు,వాటిని అమలు చేయడం సీఎం జగన్‌కే సాధ్యమన్నారు.గత ప్రభుత్వహయంలో పేదలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.గత ప్రభుత్వం పేద రైతుల సమస్యలను గాలికి వదిలేసారన్నారు.గత ప్రభుత్వ వదిలేసిన సమస్యలను సీఎం జగన్ పరిష్కరించారన్నారు.అందరికి సమానమైన స్థాయి,న్యాయం జరగాలన్నదు ప్రభుత్వ ఆలోచన అన్నారు. వ్యవసాయాన్ని పండుగ మాదిరిగా చేసిన మహానేత జగన్ అన్నారు.సీఎం జగన్ కార్మికులు,కర్షకులను ప్రేమిస్తారన్నారు.భూమాతను కొందరికే సొంతం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.పవన్ విల్లనకు సపోర్టు చేస్తున్నాడన్నారు.స్కిల్ స్కామ్‌లో దొరికిన వ్యక్తికి పవన్ సపోర్టు చేస్తున్నాడన్నారు.రాజకీయాల్లో ఉండేందుకు చంద్రబాబు అనర్హుడు అన్నారు. ఏ వర్గానికి చంద్రబాబు న్యాయం చేయలేదన్నారు. ఏ రోజైనా పేదలకు ఇళ్ళ పట్టాలు చంద్రబాబు ఇచ్చాడా అన్నారు.33లక్షల మందికి ఇళ్ల పట్టాలు,ఇళ్లు సిఎం జగన్ ఇచ్చారన్నారు.వీటికి అంతరాయం కలిగించాలని చంద్రబాబు న్యాయస్థానాల ద్వారా ప్రయత్నించాడన్నారు. రెవెన్యూలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేసారు.గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు.సమగ్ర భూసర్వే గొప్ప కార్యక్రమం అన్నారు. క్యూఆర్‌కోడ్ ద్వారా భూవివరాలు తెలుసుకోవచ్చునన్నారు. అన్ని వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అసైన్డ భూములపై హక్కులు కల్పించడం అనేది పేదవారికి సీఎం జగన్ ఇచ్చిన గొప్పవరమన్నారు.ఈ క్రమంలో భూదాన్- గ్రామదాన్ సవరణ బిల్లును రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు సభలో ప్రవేశపెడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చట్టానికి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొన్ని సవరణలు చేసినట్లు తెలిపారు.ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.అంతకు ముందు సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చ జరిగింది. మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి సీఎం జగన్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయన్నారు.

ఏపీ విద్యార్థులు ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించడం హర్షణీయం అన్నారు.గత ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఆంక్షలు పెట్టిందన్నారు.సీఎం జగన్ పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అందిస్తున్నారన్నారు.రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీకింద రూ.160,23కోట్లు,మత్స్యకార భరోసా కింద రూ.6.10కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ రూ.817,61 కోట్లు, వైఎస్సార్ ఫించను కానుక రూ.13,410,52 కోట్లు వ్యయం చేసిందన్నారు.ఏపీ ప్రైవేటు యూనివర్శిటీస్ సవరణ బిల్లు, గూడ్స్‌అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లు2023, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సవరణ బిల్లు 2023,ఏపీ వస్తు సేవల పన్నుల సవరణ బిల్లు-2023ను ఆయా మంత్రుల ప్రతిపాదన మేరకు స్పీకరు తమ్మినేని సీతారామ్‌లో సభలో ప్రవేశపెట్టేందుకు అనుమతినిచ్చారు,బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదితమయ్యాయి.విద్యలో సీఎం జగన్ విప్లవాత్మకంగా నాడు,నేడు తదితర కార్యక్రమాలతో మార్పులు తీసుకుని వచ్చారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి వ్యాఖ్యానించారు.ఇంగ్లీషు మాధ్యమంలో విద్యాబోధన మంచి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు.ఇచ్చిన ప్రతిహామీని నేరవేర్చిన వ్యక్తి సీఎం జగన్ అని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు.చంద్రబాబు రుణహామీపై రైతులను మోసం చేసాడన్నారు.చంద్రబాబు పెట్టి వెళ్ళిపోయిన బకాయిలన్ని సీఎం జగన్ చెల్లించారన్నారు.గత నాలుగేళ్ళగా సిఎం జగన్ రైతు భరోపా కింద రూ.34 వేలుకోట్లు అందించారన్నారు.సభలో ప్రశ్నోత్తర సమయంలో టిడిపి సభ్యులు అడిగిన ప్రశ్నలు చర్చకు వచ్చిన సందర్భంగా వారు లేకపోవడం పట్ల స్పీకరు తమ్మినేని సీతారామ్ విచారం వ్యక్తం చేసారు.



సోమవారం ఛత్తీస్‌గఢ్‌లోని జైపూర్‌లో 'గ్రామీణ అవాస్ న్యాయ్ యోజన' మహిళలకు చెక్కును అందజేస్తున్న రాహుల్ గాంధీ. చిత్రంలో సిఎం భూపేష్ బఘేల్

# అసెంబ్లీ మద్దతు

>> ళలను సీఎం జగన్ ఆదుకుంటున్నారన్నారు. యువత పేరుతో చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో దోచుకుతిన్నాడన్నారు.హెరిటేజ్‌కు లబ్ధిని కలిగించేందుకు మిగతా డైయిరీలకు నష్టం కలిగించారు. స్కాముల సీఎంగా చంద్రబాబు గుర్తిండిపోతారు. సీఎం జగన్ సారథ్యంలో మహిళా సాధికారిత కోసం గత ప్రభుత్వాల కంటే పది రేట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు .పాస్ కావడానికి మూడేళ్ల ముందుగానే రాష్ట్రంలో 50శాతం రిజర్వేషన్లుకల్పించా రన్నారు. నాలుగున్నరేళ్ళ కాలంలో ప్రతిఆడబిడ్డ కన్నీళ్లు సిఎం జగన్ తుడిచారన్నారు. మహిళా సాధికారత కోసం సిఎం జగన్ ఎంతో కృషి చేసారన్నారు.సీఎం జగన్ మహిళల కోసం చేసిన కృషి మరువలేనిదన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి,ఏమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎంఎల్‌ఏ కె,శ్రీదేవి,ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదిత రులు మహిళా బిల్లుపై స్వల్పకాలిక చర్చల్లో పాల్గొంటూ మంత్రివర్గంలో అత్యధిక ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారన్నారు.తాను పదవి చేపట్టిన తరుణంలో ఒక మహిళకు ఉపముఖ్యమంత్రి పదవి నిచ్చిన ఘనత సిఎంజగన్‌దన్నారు. స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్లు,నామినేటేడ్ సంస్థలో మహిళలకు 55శాతం వరకు అవకాశం కల్పించిన నేత జగన్ అన్నారు.మహిళలు ఆర్ధికంగా నిలద్రొక్కుకునేందుకు సిఎం జగన్ అండగా నిలిచార న్నారు. మహిళా బిల్లుకు సభ మద్దతును ప్రకటించిన అనంతరం స్పీకరు తమ్మినేని సీతారామ్ సభను రేపటికి వాయిదా వేసారు.

# విచారణ

>> న్యాయవాదిని ప్రశ్నించారు.ఈ నెల 8న ఆయనను అరెస్ట్ చేసారని లూథ్రా ఆయనకు తెలిపారు. సిఐడి కస్టడీలో ఉన్నారన్నారు. ఇప్పుడున్నారా? అని న్యాయమూర్తి ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసు అత్యవసరంగా విచారించాల్సి ఉందని చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా సిజెఐకి సూచించారు.దాంతో పిటిషన్ అంశాన్ని ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈ కేసు ఈరోజుకు విచారణకు వస్తుందని భావించారు. అయితే సిజెఐ మంగళవారం మెన్షన్ చేయాలని సూచించారు.ఏపీ ప్రభుత్వం తరపున హైకోర్టులో ముకుల్ రోహత్గీ, సిఐడి తరపున వాదించిన రంజిత్‌కుమార్‌లు ఈ రోజు సుప్రీం కోర్టుకు హాజరయ్యారు.

# శ్రీధర్ అరెస్టు

>> లభించింది. ఇదే సమయంలో అతనిపై వున్న నాన్ బెయిలబుల్ వారంట్‌ను అమలు చేసి అరెస్టు చేసి హైద రాబాద్‌కు తీసుకువచ్చి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. సిఐడి ఎస్‌పి రాంరెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం ఈ నేరగాడిని అరెస్టు చేసింది. కాగా 22 ఏళ్లగా పరారీలో వున్న ఓ నేరగాడిని అరెస్టు చేసిన సిఐడి బృందాన్ని ఆ విభాగం అదనపు డిజిపి మహేష్ భగవత్ అభినందించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 551140
2nd Prize Rs.7000/- 73394
3rd Prize Rs.3500/-
14557 24787 28412 32237 44222
49605 51373 79671 89654 96808
4th Prize Rs.200/-
0425 1787 2519 3277 3411 3935 7273
8418 9023 9129
5th Prize Rs.100/-
0930 1191 2416 4644 4833 8160 8476
8824 9153 9635
6th Prize Rs.50/-
0134 1785 2671 4028 5783 7674 8981
0172 1852 2725 4055 5847 7747 9403
0403 2009 2757 4159 5974 7775 9405
0455 2041 2779 4399 5991 7792 9493
0519 2051 2825 4661 6318 7963 9517
0526 2096 2858 4793 6447 8443 9750
0813 2227 2988 4898 6462 8572 9896
0830 2254 3225 5027 6573 8642 9934
0877 2259 3248 5186 6701 8729 9950
0878 2280 3261 5242 6814 8888 9959
0974 2340 3374 5465 6841 8912
0980 2367 3390 5505 6862 8920
1101 2385 3499 5568 7176 8950
1425 2503 3510 5603 7568 8967
1603 2608 3699 5713 7623 8976

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 221932
2nd Prize Rs.7000/- 53689
3rd Prize Rs.3500/-
33296 35868 43020 44541 48890
56190 63009 78649 87860 99337
4th Prize Rs.200/-
4021 4273 4512 5049 7341 7549 8274
8736 8846 9799
5th Prize Rs.100/-
0195 1737 5085 5156 5231 5449 6009
6470 6659 7040
6th Prize Rs.50/-
0548 2076 3445 4848 6404 8273 9364
1053 2186 3519 4917 6424 8298 9445
1130 2193 3531 4980 6449 8477 9740
1175 2284 3545 5055 6467 8605 9751
1191 2379 3565 5134 6575 8689 9788
1242 2389 3923 5193 6872 8713 9829
1255 2662 3976 5331 6888 8764 9844
1281 2897 4212 5516 6975 8857 9927
1301 2922 4453 5660 7126 8882 9960
1455 2983 4485 5666 7273 8899 9975
1589 3143 4589 5902 7303 8919
1820 3152 4666 5926 7333 9059
1956 3303 4668 6197 7892 9200
1995 3331 4769 6317 7974 9240
2005 3372 4845 6350 8138 9281

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 367715
2nd Prize Rs.7000/- 38886
3rd Prize Rs.3500/-
05112 15872 21691 48473 53086
53775 53815 59950 61769 94050
4th Prize Rs.200/-
0118 0184 2157 3145 3787 5719 6651
6780 7581 8519
5th Prize Rs.100/-
0217 0874 4051 5804 5806 6166 6315
9236 9737 9879
6th Prize Rs.50/-
0073 1609 3354 4232 6130 7650 9150
0094 1620 3457 4314 6264 7731 9173
0218 1775 3513 4343 6295 7817 9321
0392 2225 3656 4468 6567 7844 9327
0399 2436 3664 4620 6570 7888 9431
0448 2493 3776 4635 6704 7958 9695
0495 2585 3790 4865 6913 7968 9786
0725 2595 3803 4867 6987 8138 9814
0753 2692 3857 4915 7054 8331 9891
0758 2703 4056 4945 7063 8476 9931
0967 2797 4112 5012 7183 8659
1124 2860 4149 5252 7228 8742
1185 2888 4167 5346 7343 8801
1349 3008 4184 5394 7528 8952
1434 3243 4223 5545 7649 8975

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 564323
2nd Prize Rs.7000/- 17599
3rd Prize Rs.3500/-
20656 30534 36519 40702 52450
74542 81783 93864 96774 99792
4th Prize Rs.200/-
1025 1143 2497 3369 3408 3900 4526
6652 9368 9743
5th Prize Rs.100/-
0193 1823 2141 2949 3557 4027 7137
7437 8798 9708
6th Prize Rs.50/-
0160 1477 3184 4364 6132 7077 8848
0209 1522 3323 4382 6278 7223 8939
0324 1983 3351 4503 6281 7398 9071
0351 2089 3594 4784 6296 7405 9100
0414 2191 3647 5024 6476 7425 9105
0441 2330 3649 5093 6527 7616 9253
0678 2386 3697 5234 6558 7617 9363
0687 2481 3839 5487 6664 7663 9561
0708 2515 3982 5561 6738 7982 9795
0871 2635 3996 5587 6764 8194 9942
1123 2652 4051 5671 6769 8364
1206 2694 4068 5834 6858 8400
1250 2740 4222 5870 6894 8410
1314 3031 4267 6062 6952 8516
1381 3115 4317 6080 7016 8549

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 162200
2nd Prize Rs.7000/- 99224
3rd Prize Rs.3500/-
12138 17806 22212 24085 25117
27907 39251 41917 46844 49103
4th Prize Rs.200/-
0449 1410 1664 3074 4475 6316 7688
7909 8796 9890
5th Prize Rs.100/-
0031 1075 1397 2274 3189 4609 5858
8501 9207 9955
6th Prize Rs.50/-
0103 1795 2823 4239 5320 7171 8640
0295 1843 2981 4351 5419 7297 9008
0376 1883 3121 4378 5425 7309 9069
0439 1932 3387 4460 5727 7486 9221
0537 1944 3409 4467 5957 7713 9243
0668 2250 3547 4586 5992 7935 9430
0787 2254 3658 4631 6144 8010 9461
0995 2380 3661 4651 6166 8049 9684
1082 2426 3768 4883 6236 8080 9813
1324 2456 3830 5124 6351 8083 9875
1332 2460 3840 5162 6409 8119
1579 2487 3914 5190 6490 8179
1663 2500 4102 5268 7029 8423
1666 2513 4152 5297 7095 8463
1759 2726 4217 5307 7138 8539

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 449254
2nd Prize Rs.7000/- 90605
3rd Prize Rs.3500/-
01754 08151 37132 38235 41317
48538 50606 61459 62392 78875
4th Prize Rs.200/-
0199 1405 2331 2971 3047 3156 3394
3892 6705 6937
5th Prize Rs.100/-
0057 2036 2608 3850 4087 5982 5998
6365 8763 9010
6th Prize Rs.50/-
0006 1420 2592 4183 5290 7321 9027
0034 1512 2618 4225 5294 7329 9187
0037 1516 2805 4226 5507 7432 9271
0082 1535 2833 4391 5943 7792 9379
0101 1759 2840 4422 5945 7837 9482
0311 1780 3005 4553 6079 7897 9579
0390 1982 3080 4620 6160 7960 9591
0946 2014 3262 4669 6261 8054 9652
1065 2273 3331 4801 6297 8120 9752
1073 2275 3420 4819 6509 8202 9962
1093 2433 3681 4887 6684 8495
1120 2555 3772 4902 6933 8741
1203 2556 3836 5025 6949 8751
1299 2573 4004 5063 7036 8774
1329 2590 4177 5259 7082 8852

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 559221
2nd Prize Rs.7000/- 63694
3rd Prize Rs.3500/-
04598 07821 12246 19564 40480
57158 58814 61016 65486 66435
4th Prize Rs.200/-
1929 2872 3284 3664 4238 4722 5992
8120 9148 9658
5th Prize Rs.100/-
1558 2811 4823 4826 5770 7025 7533
8198 9730 9747
6th Prize Rs.50/-
0325 1406 2814 4068 5506 7162 8764
0339 1451 2905 4298 6078 7359 8778
0433 1512 3197 4321 6096 7385 8874
0621 1576 3223 4341 6179 7476 9086
0704 1705 3302 4395 6254 7630 9093
0776 2037 3448 4406 6309 7870 9312
0787 2064 3475 4459 6313 7898 9566
0826 2073 3479 4510 6407 8017 9655
0832 2178 3533 4729 6477 8021 9725
0977 2181 3593 4761 6680 8116 9947
1121 2203 3596 5150 6870 8139
1159 2470 3707 5207 6914 8200
1176 2550 3787 5303 6954 8544
1238 2592 3863 5470 7131 8608
1367 2713 4033 5493 7146 8739

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 449377
2nd Prize Rs.7000/- 77048
3rd Prize Rs.3500/-
05186 45675 51139 67387 69670
71721 74578 75325 82693 89774
4th Prize Rs.200/-
0119 2691 3060 4457 4759 5491 6968
7237 8972 9100
5th Prize Rs.100/-
1085 1526 3334 4792 6064 6823 8801
9072 9925 9956
6th Prize Rs.50/-
0256 1733 3151 4669 5673 7304 8814
0367 1762 3351 4727 5704 7381 8948
0459 1949 3519 4826 5737 7404 8978
0503 1954 3576 4871 5956 7498 9030
0542 2108 3620 5091 6173 7731 9207
0791 2130 3953 5122 6174 7802 9224
0797 2132 4102 5208 6235 7829 9478
0833 2192 4284 5407 6335 7994 9523
0885 2235 4345 5414 6460 8098 9619
0952 2268 4471 5449 6547 8148 9623
1169 2291 4488 5479 6615 8349
1173 2667 4514 5510 6772 8373
1216 2722 4600 5587 6795 8519
1251 3010 4605 5632 6813 8734
1436 3053 4642 5660 7303 8794

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 134305
2nd Prize Rs.7000/- 27232
3rd Prize Rs.3500/-
03112 12336 30650 35540 37904
61858 85408 92052 92901 99576
4th Prize Rs.200/-
2489 2844 2869 3568 5558 6376 6880
8529 9766 9782
5th Prize Rs.100/-
0013 0335 0931 1894 2248 2338 4567
6125 7970 9717
6th Prize Rs.50/-
0084 1238 3182 4853 5670 7396 8891
0123 1645 3247 4871 5746 7461 8897
0134 1776 3396 4878 5883 7649 9276
0344 1869 3458 4914 6090 7708 9355
0419 2128 3613 4945 6150 7709 9406
0591 2324 3975 5017 6219 8037 9625
0599 2478 4166 5038 6493 8144 9668
0703 2515 4210 5092 6520 8434 9687
0894 2524 4276 5288 6648 8467 9709
0930 2693 4291 5325 6673 8475 9998
0932 2710 4445 5404 6750 8580
0940 2722 4470 5455 6782 8653
1067 2961 4618 5521 6868 8694
1224 3007 4842 5538 6881 8795
1234 3122 4845 5587 7080 8822

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 865510
2nd Prize Rs.7000/- 46416
3rd Prize Rs.3500/-
02274 04842 09797 34722 34944
42760 52334 52987 54453 74872
4th Prize Rs.200/-
0310 0463 2351 2764 3051 3674 4001
7075 7983 8728
5th Prize Rs.100/-
0291 1727 4375 4664 4912 6111 7192
7606 9751 9990
6th Prize Rs.50/-
0035 1874 3327 4479 5944 7582 8966
0127 1912 3557 4589 6248 7635 9056
0152 1999 3606 4655 6286 7655 9301
0334 2004 3625 4661 6507 7719 9341
0869 2014 3693 4673 6569 7937 9472
0873 2175 3710 4745 6683 8058 9589
1013 2214 3761 4760 6849 8115 9614
1214 2435 3778 4931 6900 8127 9712
1222 2461 3908 4989 7023 8140 9722
1227 2691 3963 5129 7044 8354 9737
1286 2721 4014 5131 7059 8368
1289 2767 4127 5503 7069 8379
1405 2992 4179 5652 7153 8393
1602 3074 4270 5727 7318 8858
1696 3273 4427 5873 7543 8960

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/09/23

DAY - SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 139344
2nd Prize Rs.7000/- 52314
3rd Prize Rs.3500/-
17501 28717 39528 41136 41938
52819 63400 74305 85510 96234
4th Prize Rs.200/-
1139 1653 2400 4223 6552 7352 7550
7861 8331 9973
5th Prize Rs.100/-
0401 0501 0564 2711 3902 5724 6564
8630 9529 9954
6th Prize Rs.50/-
0006 1611 2892 4288 5891 7807 9121
0182 1665 2949 4511 6055 7833 9278
0233 1908 2964 4587 6080 7853 9521
0522 2156 3049 4588 6084 7918 9569
0575 2248 3151 4675 6128 8005 9580
0718 2273 3345 4698 6499 8030 9649
0745 2293 3428 5001 6558 8085 9724
0802 2368 3438 5060 6834 8209 9871
0805 2382 3493 5169 7210 8303 9881
0968 2441 3507 5237 7228 8305 9932
1327 2689 3828 5251 7411 8311
1479 2812 3942 5379 7643 8313
1501 2839 4028 5453 7651 8404
1530 2848 4170 5492 7684 8847
1607 2861 4195 5807 7727 8936

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 984970
2nd Prize Rs.7000/- 73142
3rd Prize Rs.3500/-
16765 27105 27755 38926 49895
51802 62606 73709 84436 95661
4th Prize Rs.200/-
1033 3313 3504 3761 4282 7054 7185
7529 9108 9949
5th Prize Rs.100/-
0155 0338 0605 2857 3019 3130 5178
5814 8105 8552
6th Prize Rs.50/-
0284 1953 3484 4884 6372 7552 9096
0301 2164 3486 5026 6374 7590 9311
0303 2185 3524 5084 6497 7601 9395
0311 2255 3784 5134 6546 7617 9481
0391 2422 3850 5392 6550 7911 9512
0492 2683 3891 5420 6584 7936 9526
0759 2811 3897 5557 6639 8037 9606
0920 2872 3959 5597 6771 8059 9680
1144 2942 4074 5599 6782 8309 9854
1198 2953 4104 5639 6788 8463 9860
1367 2970 4161 5651 6819 8603
1401 3265 4267 5703 6928 8653
1461 3361 4407 5767 7234 8710
1579 3418 4780 5800 7379 8713
1678 3471 4786 5854 7402 8822

# విచారణ నేటికి వాయిదా

>> సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న దశలో ఏలా బెయిల్ పిటిషన్‌పై ముందుగా నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తి తెలిపారు.ఆ తరువాత న్యాయమూర్తి సిఐడి కస్టడీ అంశంపై ఉభయ పక్ష న్యాయవాదుల వాదనలను విన్నారు.ఈ కేసుతో పాటు,చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పైన విచారణ మంగళవారానికి వాయిదా పడింది.స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న చంద్రబాబును ఎసిబి కోర్టు ఆదేశాల మేరకు సిఐడి కస్టడీకి తీసుకుంది. న్యాయవాదుల సమక్షంలో రాజమండ్రి సెంట్రల్ జైలు రెండు విచారణ నిర్వహించి ఆయనను వర్చువల్‌గా ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పర్చింది.

ఎసిబి కోర్టు ఆయన రిమాండ్‌ను మరో 11 రోజుల పాటు పొడిగించింది.ఈ నేపథ్యంలో సిఐడి ఆయనను మరో అయిదు రోజులు కస్టడీకి కోరింది.ఆయన రెండు రోజులపాటు కస్టడీ జరిపిన విచారణ సహకరించలేదని కోర్టుకు తెలిపింది.ఇదే సమయంలో కస్టడీ పిటిషన్ పొడిగింపు అంశంపై సిఐడి వాదనకు చంద్రబాబు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు.ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.ఈ క్రమంలో విచారణను ఎసిబి కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

# ఎన్డీఏకు అన్నా డిఎంకె గుడ్‌బై

>>సందర్భంగా పార్టీ ఆఫీస్ ముందు అన్నా డిఎంకె నేతలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తమిళనాడు మాజీ సిఎంలు అన్నాదురై, జయలలితలపై తమిళనాడు బిజెపి చీఫ్ అన్నామలై ఇటీవల చేసిన వ్యాఖ్యలు బిజెపి, అన్నాడిఎంకె పార్టీల మధ్య వివాదానికి కారణమయ్యాయి. అప్పటి నుంచి ఇరు పార్టీలకు చెందిన నేతలు తీవ్ర విమర్శలు గుప్పించుకుంటూనే ఉన్నారు. మొదట తమిళ దిగ్గజం అన్నాదురైపై సంచలన వ్యాఖ్యలు చేసిన అన్నామలై ఆ తర్వాత జయలలితపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 1956లో మధురైలో జరిగిన ఓ కార్యక్రమంలో హిందూ మతాన్ని అన్నాదురై అవమానించారని అన్నామలై ఆరోపించారు. ఆ తర్వాత అన్నాదురైని మధురైలో దాచి ఉంచారని, క్షమాపణలు చెప్పిన తర్వాత ఆయన తప్పించుకున్నారని అన్నామలై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇదే ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర మాటలయుద్ధానికి దారితీసింది. ఆ తర్వాత తమిళనాడు మాజీ సిఎం జయలలితపైనా అన్నామలై తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. అన్నాడిఎంకె అధికంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతి జాబితాను విడుదల చేస్తానని అనడంతో ఆ పార్టీల నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కూటమిలో ఉన్న పార్టీ పట్ల బిజెపి ఈ విధంగా వ్యవహారించడం సరికాదని మండిపడ్డారు.

# చంద్రబాబు తప్పా?

>>ప్రశ్నించారు. ప్రజల సొమ్ము ఆయనేమి తీసుకోలేదు మా కుటుంబానికి ప్రజల సొమ్ము అవసరం లేదు. నేను హెరిటేజ్ కంపెనీ నడుపుతున్నా అందులో 2శాతం అమ్ముకున్నా రూ.4 వందల కోట్లు వస్తాయని భువనేశ్వరి తెలిపారు. మీ అందరికీ ఎన్టీఆర్ తెలుసు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నమ్మిన వ్యక్తి అలాంటి మహోన్నత వ్యక్తి నీడలో నేను పెరిగాను. నేను బ్రాహ్మణి ఏనాడు బయటకు రాలేదు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తున్నామని మన రాష్ట్రంలో, దేశంలో ఎక్కడైనా విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వం కంటే ఎన్టీఆర్ ట్రస్టు ముందుంటుందన్నారు. సొమ్ము కోసం కాదు.. మీ కోసం, ప్రజల కోసం మేము వస్తున్నాం. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 2వేల మంది అనాథ పిల్లలను ఉచితంగా చదివిస్తున్నాం. అలాంటి సేవే మాకు ఎన్టీఆర్ చూపించిన మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలనే పరితపిస్తుంటారు. ప్రజలకు ఏం చేద్దాం అన్నదానిపై ఆయన ఆలోచిస్తారన్నారు. హైదరాబాద్‌లో రాళ్లు, రప్పలున్న ప్రాంతంలో హైటెక్ సిటీ నిర్మించారు. కనీసం సదుపాయాలు లేని ప్రాంతంలో హైటెక్ సిటీ ఏంటని ఆనాడు అందరూ నవ్వారు కానీ ఇప్పుడు అక్కడ వేలాది మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. చంద్రబాబు సంపద సృష్టించే నాయకుడు. కానీ నేడు ఆయన్ను జైల్లో నిర్బంధించారు. కుటుంబం ఏమైనా ఫర్వాలేదు. ప్రజలు ముందు అని ఆలోచించే వ్యక్తిని జైల్లో పెట్టినందుకు బాధ కలుగుతోంది. బ్రిటీష్ పాలకుల కాలంలో మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి వ్యక్తులు జైలుకు వెళ్లారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజల కోసం జైలుకు వెళ్లారు. రాష్ట్రం, ప్రజల కోసం కష్టపడటం తప్పా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నత స్థానాల్లో ఉండి లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. యువత జీవితాలు మార్చడం తప్పా అని ప్రశ్నించారు. మా కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు ఐటీ ప్రొఫెషనల్స్ హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం వస్తుంటే పోలీసులు భయపెట్టి ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. సెల్‌ఫోన్లు కూడా లాక్కున్ని వారి సమాచారం తెలుసుకున్నారు. దీన్ని నేను ఖండిస్తున్నా. తెలంగాణా నుండి ఏపికి రావడానికి వీసా కావాలా ప్రజాస్వామ్యం దేశంలో ప్రజలకుఎ ఎక్కడికైనా వెళ్లే హక్కుంది. మహిళలు తలచుకుంటే ఏదైనా చేయగలరు. ఎప్పుడూ బయటకు రాని మహిళలు చంద్రబాబు కోసం బయటకు వచ్చారని చంద్రబాబుకు సంఘీభావం తెలిపి నిరసనలు చేస్తున్న ప్రతీ ఒక్కరికీ భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, కోర్పు లచ్చయ్యదొర, పోతుల మోహనరావు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**26-9-2023, మంగళవారం**
**శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,**
**దక్షిణాయనం, భాద్రపద మాసం,**
**వర్షఋతువు, శుక్లపక్షం**
ద్వాదశి రా.1.05, శ్రవణం ఉ.9.40,
వ.మ.1.16-2.42,
దు.ఉ.8.23-9.10,
2) రా.10.47-11.35.
శుభసమయం - లేదు,
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:**గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి. వస్తువుల కొనుగోలు.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు.

**మిథునం :** ఆకస్మిక ధనలాభం. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ధనలాభం.

**కర్కాటకం:**భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. పనులలో విజయం సాధిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సంతానం నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**కన్య :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రమోషన్లు ఉంటాయి

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వ్యవహారాలలో కుటుంబసభ్యుల సాయం అందిస్తారు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు.

**ధనుస్సు :** రుణ వత్తిడులు తీరి ఊరట చెందుతారు. మానసిక ప్రశాంతత తీరి ఊరట చెందుతారు.

**మకరం :** శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కుంభం:** సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. సభలో పాల్గొంటారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## చంద్రబాబు పచ్చి అవినీతిపరుడని ప్రజలు విశ్వసిస్తున్నారు
### - అంబటి రాంబాబు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పచ్చి అవినీతిపరుడని చట్టం విశ్వసిస్తున్న తరుణంలో చంద్రబాబును నీతిమంతుడిగా ప్రజల ముందు ఉంచేందుకు టిడిపి ఎంఎల్ఏలు ప్రయత్నిస్తున్నారని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.అసెంబ్లీ మూడవ రోజు సమావేశాల్లో పలు అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ సాక్ష్యాధారాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసిందన్నారు.చంద్రబాబు అరెస్ట్‌పై శాసనసభలో టిడిపి ఎంఎల్ఏలువాయిదా తీర్మానం కోరారన్నారు.స్పీకరు పొడియం దగ్గర నానా యాగీ చేసారన్నారు.తీరా ఈ వ్యవహారంపై చర్చకు రండి అనగానే పారిపోయారన్నారు.అచ్చెన్ననాయుడు న్యాయస్ధానంలో కేసుఉండగా సభలో చర్చ ఏమిటీ అని శాసనసభ బయట వ్యాఖ్యానించారన్నారు.మరి అటువంటివాడు వాయిదాతీర్మానం ఎందుకు కోరాడన్నారు.రెండు నాలుకల వైఖరి అచ్చెన్నదన్నారు. బాబు పిటిషన్లు కోర్టు తిరస్కరిస్తుందంటే కేసు బలీయంగా ఉందో అర్ధమవుతుందన్నారు.చంద్రబాబు ఇంకా పలు నేరాలు చేసారన్నారు.ఇవన్ని బయటకు ఒక్కొక్కటి బయటపడుతాయన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు.

## సత్యదేవుని సందర్శించిన భువనేశ్వరి
### వేద ఆశీర్వచనం అందించిన పండితులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుండి బయట పడాలని, చంద్రబాబు ఆరోగ్యంకోసం ఆయన సతీమణి నారా భువనేశ్వరి సోమవారం అన్నవరం సత్యదేవుని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయ మర్యాదలతో అధికారులు భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ ఏసీ రమేష్ బాబు స్వామి చిత్రపటం, ప్రసాదం అందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ, తుని ఇంచార్జి యనమల దివ్యలు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భువనేశ్వరికి భారీ స్వాగతం పలకడంతో అన్నవరం కొండ కార్యకర్తలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, జ్యోతుల నెహ్రూ, పర్వత సురేష్, ముదునూరి మురళీ కృష్ణంరాజు, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, వర్మ, చిన రాజప్ప, యనమల కృష్ణుడు, వెన్నా శివ, బద్ధి రామారావు, ఉల్లి వీరభద్రరావు, యాళ్ళ జగదీష్, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విషవాయువు పీల్చి ఇద్దరు వ్యక్తులు మృతి

**బొబ్బిలి:సెప్టెంబరు 25ప్రభాతవార్త:** విషవాయువు పీల్చి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం గ్రోత్ సెంటర్లో ఉన్న సత్యన్నారాయణ రెడ్డి పెట్రోల్ బంకులో ఇద్దరు కూలీలు విషవాయువు పీల్చి పెద్దింటి పోలి నాయుడు(52)మరొకవ్యక్తి అన్సు(25)మృతి చెందారని ఎస్సై చదులవాడ సత్యనారాయణ తెలియజేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రోత్ సెంటర్ లోఉన్నసత్యనారయణ రెడ్డి పెట్రోల్ బంకు చింతాడ గ్రామం నుంచి వచ్చిన ముగ్గురు రోజువారీ కూలీలు భూమిలో ఉన్న పెట్రోల్ ట్యాంకు సుభ్రం చేస్తుండంగా ట్యాంకులో పెద్దింటి పోలినాయుడు దిగాడు.ఎప్పటి నుంచో నిల్వఉన్న పెట్రోల్ విషవాయువు పీల్చి లోన మృతిచెందాడని తెయగానే రోడ్డు ప్రక్కనే గత 10 రోజులుగా ఆగి ఉన్న లారీ క్లీనర్ ప్రమాదస్థలంకువచ్చి పోలినాయుడును బయటకు తీస్తానని చెప్పి ట్యాంకులోకి దిగాడు అంతలో అన్సు కూడా ఊపిరి ఆడక మృతి చెందాడు. ఈవిషయాన్నిపోలీసులకు తెలియపరచగా ఇరు కుటుంబాలను రప్పించి శవపంచనామా చేసి మృతిదేహాలను కుటుంబసభ్యులకు అందజేసారు. బొబ్బిలి ఆర్‌డిఓ పి శేషశైలజ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదంకు కారణమైన ట్యాంకు పరిశీలించారు. అనంతరం కేసునమోదు చేసి దర్యాప్తు చేయమని పోలీసులకు ఆదేశించారు పెట్రోల్‌బంకు ఓనర్‌ను అదుపులోకి తీసుకొన్నారు.

## బాబుకు మద్దతుగా పరిటాల సునీత
# ఆమరణ నిరాహార దీక్ష



మాజీ మంత్రి పరిటాల సునీతతో దీక్షలో సంఘీభావంగా కూర్చున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

### సంఘీభావం తెలిపిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్

**అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ రాప్తాడు నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పరిటాల సునీత సోమవారం అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డు జొన్న ఐరన్ మార్ట్ సమీపంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆమరణ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గుంతకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. సైకో సీఎం జగన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో ఏమి అభివృద్ధి చేశారన్నారు.

జగన్‌పాలన అంతా మొత్తం టిడిపి వారిపై అక్రమ కేసులు పెట్టడానికే సరిపోయిందన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ఇంత వరకు ప్రత్యేక హోదా ఊసే ఎత్తలేదన్నారు. పరిశ్రమలు లేక ఉద్యోగాలు లేవన్నారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో కియా ఫ్యాక్టరీ తెచ్చి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అభివృద్ధి వైపు బాబు అడుగులేశారన్నారు. నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. బాబు చేసిన తప్పేంటి అంటే ఇంతవరకు ఆధారాలు చూపించలేదన్నారు. జగన్‌పోలీసులకు సిఐడి అధికారులను చేతిలో పెట్టుకుని బాబుపై అక్రమ కేసులు పెడుతున్నారనాన్రు. జగన్‌రెడ్డి షర్మిల పాదయాత్రలు చేసినప్పుడు బాబు పోలీసులచే రక్షణ కల్పించారన్నారు. అక్రమ ఇసుక రవాణా, భూదందాలు మద్యం మాఫజయా ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కువయ్యాయన్నారు. పేద వారు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక కూడా దొరకలేని దుస్థితి జగన్ కల్పించారన్నారు.

బాబు కోసం పరిటాల సునీత ఆమరణనిరాహార దీక్ష చేయడం ఇక్కడకి వచిచన మహిళలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ బాబుకి తోడుగా బాబుతో నేను అంటూ రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా దీక్షలు, నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 144 సెక్షన్‌పెట్టి ఎక్కడే గాని నిరసన తెలుపకూడదని ఉద్దేశ్యంతో 144 సెక్షన్ పెట్టారన్నారు. మర్డర్లు చేశారా, రౌడీ ఇజం చేశారా ఎందుకు 144 సెక్షన్ పెట్టారన్నారు. కేవలం బాబుకి సంఘీభావం ఎవరు తెలపకూడదని ఉద్దేశ్యంతోనే 144 సెక్షన్ పెట్టారన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా బాబు కోసం చేసే పోరాటం ఆగదన్నారు. ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగపాల్‌నాయుడు, ఆదిరెడ్డి, రామాంజి, రామాంజినేయులురెడ్డి, మున్నా, బాషా, చాంద్‌బాషా, నబిరసూల్, నరేంద్ర, హరినాథ్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# 'ఆయుష్ సిబ్బందిని భర్తీ చేయండి'




జెడ్డంగి పిహెచ్‌సిలో మూతపడిన ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో ఆసుపత్రులు వరుసగా మూతపడుతున్నాయి. ఆయుష్ కొనసాగడానికి వైద్యులు, కాంపౌండర్లు, పారా మెడికల్ సిబ్బంది లేరు. ఆయుష్ పోయాలంటే భర్తీ అనివార్యం. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి కొనసాగేది. ఇక్కడ వైద్యులు విజయవాడ బదిలీ కావడం, కాంపౌండర్ అడ్డతీగల బదిలీకావడంతో ఆసుపత్రి మూత పడింది, రాజవొమ్మంగిలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి మంజూరైనా వైద్యులు లేక ప్రారంభం కాలేదు. అడ్డతీగల మండలం చినవడిసకర్రలో ఆయుర్వేద ఆసుపత్రిని అడ్డతీగలకు మార్పు చేసారు. మారేడుమిల్లి మండలం వేటుకుర్రు ఆసుపత్రిని మారేడుమిల్లి మార్చారు. కూనవరంలో ఆయుర్వేద ఆసుపత్రిఉంది. ఈ ప్రాంతాల్లో వైద్యులు లేక మూత పడ్డాయి. రంపచోడవరంలో హోమియో ఆసుపత్రి ఉన్నా కొనసాగటం లేదు.

ఈసమస్యలుపై ఆయుష్ రీజినల్ జాయింట్ డైరక్టర్ టి.వెంకటకృష్ణను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా 8జిల్లాల పరిధిలో ఆయుర్వేద, హోమియో, యూనాని ఆసుపత్రులు కలిపి 144 ఉండగా 74 మంది వైద్యులు మాత్రమే ఉన్నారన్నారు. కాంపౌండర్లు 25 మంది, పారామెడికల్ సిబ్బంది 25 మంది ఉన్నట్లు వివరణ ఇచ్చారు. అల్లూరిజిల్లాలో ఆసుపత్రులు మూత పడటానికి వైద్యులు, సిబ్బంది లేకపోవడమే కారణమన్నారు. 2012సం.లో పోస్టులు ఎంపిక జరిగిందన్నారు.

ఇటీవల ఎపిపియస్సీ ద్వారా మూడు విభాగాలకు 72 వైద్యులు ఎంపికకు పరీక్షలు జరిగాయన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన వైద్యులు తమకు మార్కులు కలపాలని కోర్టును ఆశ్రయించారన్నారు. యూనాని వైద్యులకు కోర్టు అనుమతులు వచ్చాయన్నారు. పారామెడికల్, కాంపౌండర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీకి ఆయుష్ కమీషనర్ దృష్టిలో పరిశీలనలో ఉందన్నారు. ఆయుష్‌ను బ్రతికిస్తారో లేదో చూడాలి మరి.

# భోళాశంకరుని దర్శనం, భక్తుల సంబరం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

### ఇటు మృత్యుంజయ అభిషేకాలు, అటు నిత్యకళ్యాణం సంబరాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబర పడ్డారు. ఆలయంలో భోళాశంకరుని దర్శనానికి భక్తులు తహతహ లాడారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచు గడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయినికి ప్రత్యేకాలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవంనిర్వహించటం ఆనవాయితి. ఈనేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.

ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# షార్‌లో ఘనంగా సతీష్‌ధావన్ జయంతి వేడుకలు



సతీష్‌ధవన్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పిస్తున్న షార్ డైరెక్టర్ రాజరాజన్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో ఇస్రో మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ జయంతికి అంతరిక్ష శాస్త్రవేత్తలు ఘనంగా నివాళి అర్పించారు. షార్‌లోని జీరోపాయింట్ వద్ద ఉన్న ధవన్ విగ్రహానికి పూజలు చేసి నివాళి అర్పించారు. సతీష్‌ధావన్ పేరుతో నిర్మించిన మెమోరియల్ ఆసుపత్రిలో ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీహరికోటతో ధవన్‌కు ఉన్న సంబంధాలను ఈ సందర్భంగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు గుర్తు చేసుకున్నారు. ఇక్కడి ప్రకృతి అందచందాలు, వలస విహంగాల కేరింతలు, అమాయకులైన యానాదుల జీవితాలు, వివిధ విలువైన వృక్ష జాతులు ధావన్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎంతో ఆకట్టుకున్నాయని పలువురు శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1920 సెప్టెంబర్ 25న శ్రీనగర్‌లో జన్మించిన ధవన్ 1972లో డాక్టర్ విక్రమ్ సారాభాయ్ హఠాన్మరణానంతరం ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి అంతరిక్ష పరిశోధనలో ఎన్నో మైలురాళ్లను ఆయన అధిగమించారు. ముఖ్యంగా రాకెట్ ప్రయోగ కేంద్రమైన శ్రీహరికోటలో ఎస్ఎల్‌వి3 ప్రాజెక్టుకు సారధ్యం వహించారు. ఇటీవల చంద్రయాన్-3తో ప్రపంచ ప్రఖ్యాతి సాధించిన ఇస్రో అభివృద్ధి అభివృద్ధిలో ధావన్ పాత్ర ఎంతో ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు కొనియాడారు. డైరెక్టర్ రాజరాజన్‌తో పాటు అసోసియేట్ డైరెక్టర్ హమీద్, కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, కార్యక్రమాల అమలు ఛైర్మన్ శంకరన్, పలు విభాగాల డిప్యూటీ డైరెక్టర్లు రఘురామ్, రమేష్‌బాబు, సెంథిల్‌కుమార్, గ్రహందొరై, ముత్తుచెలియన్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## వైభవంగా శ్రీవారి రథోత్సవం
### గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు

**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం 6.55 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్ప స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయదేవేరులతో మలయప్ప స్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేసారు. శ్రీవారిని భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధి దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలో రథోత్సవం అన్ని విధాలా ప్రసిద్ధమైంది. రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికి ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు, ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూల శరీరంవేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఎవి. ధర్మారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు , జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీమలయప్ప



**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ జరిగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనాలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామి పుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజారోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి

**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన సెప్టెంబర్ 26న చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6 నుండి 9 గంటల వరకు శ్రీ వరాహస్వామి వారి ఆలయం వద్ద గల స్వామి పుష్కరిణిలో శ్రీ దేవి, భూ దేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారికి శ్రీ చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం ఆ తరువాత చక్రస్నానం నిర్వహిస్తారు. ఇందుకోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టిటిడి భద్రతా సిబ్బందితో పాటు ఎన్‌పిఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలని టిటిడి కోరుతోంది. భక్తులు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

**అధికారులు టీమ్ వర్క్‌ను అభినందించిన జెఇఒ..**

శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో మాడ వీధులు, బయటి క్యూలైన్లు, ఇతర సెక్టార్లలో బాధ్యతలు అప్పగించిన టిటిడి అధికారులు, ఉద్యోగులు టీమ్ వర్క్‌తో చక్కగా పనిచేశారని టిటిడి జేఈవో వీరబ్రహ్మం అభినందించారు. తిరుమలలో సోమవారం జరిగిన సెక్టోరల్ అధికారుల సమావేశంలో జేఈవో మాట్లాడుతూ గరుడ సేవ విజయవంతానికి అధికారులందరూ అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. మరో 20 రోజుల వ్యవధిలో జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. అనంతరం నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని సెక్టోరల్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్వీబీసీ సిఇఒ షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్ రెడ్డి, సెక్టోరల్ అధికారులుగా ఉన్న సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం
### టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుమల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారు. సోమవారం రాత్రి అశ్వవాహన సేవ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరైన ప్రతి భక్తుడు స్వామి వారిని కనులారా దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. మంగళవారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని ఆయన చెప్పారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు కూడా అద్భుతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని కరుణాకర్ రెడ్డి చెప్పారు. చిన్నతనం నుండే పిల్లల్లో భక్తి భావం పెంపొందించడానికి టిటిడి ప్రారంభించిన గోవింద కోటి రాసి యువత తరించాలని ఆయన పిలుపునిచ్చారు.

వార్త

ఎక్కడ ఆగిపోవాలో తెలిసిన వ్యక్తి ఎప్పటికీ ప్రమాదాల్లో చిక్కుకోడు.

-లావోట్సె

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ధైర్యాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్నఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే మానవజీవన పోరాటంలో విశ్వాసం అనేదిఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నంపెట్టే రైతన్నలనే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరని నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందలు కాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది ఆత్మాహుతులైపోతున్నారు. ఎవరు ఎన్నిమాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా వారిలో విశ్వాసం నింపేందుకు మరెన్ని ప్రయత్నాలు చేసినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కొన్ని కార్యక్రమాలు చేపట్టినా ముఖ్యంగా తెలంగాణలో కరెంటు కష్టాలు తొలగించి రైతుబంధు లాంటి పథకాలతో రైతులకు కొంత ఊరట నిస్తున్నా ఆత్మహత్యలు ఆగడం లేదు. గతంలో కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పరికరాలు తదితర ముడి పదార్థాలను సబ్సిడీ రేట్లతో అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. జరుగుతున్నాయి. అయినా రైతుల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింతగా దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. గ్రామీణ వ్యవసాయం చేసేవారు తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా పప్పుదినుసుల సాగు గణనీయంగా పడిపోతున్నది. దీనిని అధిగమించేందుకు పాలక వర్గాలు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు చేయడం లేదు. కొరతలు ఏర్పడినప్పుడు విదేశాల నుండి దిగుమతుల కోసమే ప్రయత్నిస్తున్నారు తప్ప స్వదేశంలో ఉత్పత్తులు పెంచేందుకు రైతులకు చేయూతనివ్వడం లేదు. ఏదిఏమైనా ప్రభుత్వ విధానాలు ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతుల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతులకు ఏమాత్రం లాభదాయకంగా లేవు. ఆరుగాలం శ్రమించి పండించే రైతన్నకు కనీస మద్దతు ధర దక్కడం లేదనేది అందరికి తెలిసిన విషయమే. వాస్తవానికి కేంద్ర పెద్దలు నిర్ణయిస్తున్న ధరలు ఏ కోణంలో చూసినా రైతులకు గిట్టుబాటు కావడం లేదు. యేడాదియేడాదికి ఖర్చులు పెరిగిపోతున్నాయి. కూలీల రేట్ల పరిస్థితి రైతులు మోయలేనంతగా తయారైనాయి. ఎరువుల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవంగా పెట్టుబడికి అవుతున్న ఖర్చులను పరిగణనలోకి తీసుకొని ధరలు నిర్ణయిస్తే కొంతలోకొంత మేలు జరిగే అవకాశాలు ఉండేవి. సాగు ఖర్చులు అవగాహన లేకుండా నిర్ణయిస్తున్న కనీస మద్దతు ధరలతో రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. ఈ కనీస మద్దతు ధరలు ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో ఖర్చులుఎలా అంచనావేస్తారో, ఎవరికి అర్థంకాని నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని, వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాలు, ధరల కమిషన్‌ను 1998లో భానుప్రతాప్ కమిటీ అధికారికంగానే ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1960లో దేశంలో ఏర్పడిన ప్రత్యేకపరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ ప్రతిపాదనల మేరకు వ్యవసాయ ఉత్పత్తులధర కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు నిర్ణయించడంలో కీలకపాత్రను ఈ కమిషనే నిర్వహిస్తుంది. పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర ప్రకటిస్తుందని చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అవగాహన లేకుండా అధ్యయనం చేయకుండా ఈ ధరలు నిర్ణయిస్తున్నారనేది రైతులవాదన. ఫలితంగా తమకు న్యాయమైన కనీస గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా ఇబ్బడిముబ్బడిగా పెరిగిన, పెరుగుతున్న ఎరువులు, కూలీల రేట్ల వల్ల సాగు ఖర్చు చుక్కలను అంటుకుంటున్నది. కూలీల కొరత పెరిగిన ఖర్చుల భారాన్ని భరించలేక వ్యవసాయానికే మంగళం పాడుతున్న రైతులు ఎందరో ఉన్నారు. అసలు ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా? లేదా అని రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. సబ్సిడీలు కూడా రైతులకు ఆశించి మేరకు సకాలంలో అందించలేకపోతున్నారు. అయితేఇలాంటి సబ్సిడీలు రైతులను బిచ్చగాళ్లుగా మారుస్తున్నాయని కొందరు మేధావులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. సబ్సిడీలతో ఆర్థిక వ్యవస్థ కూలిపోతుందని కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కింద ఎన్ని లక్షలకోట్ల మాఫీలు ఇస్తున్నారో, సబ్సిడీలుఅందిస్తున్నారో, వడ్డీలు రద్దుచేస్తున్నారో పెద్దలకు తెలియంది కాదు. అలా ఇవ్వడం తప్పని చెప్పడం లేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే అదితప్పదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ కూడా ఎందుకు వర్తింపచేయరు. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. అమెరికా, జపాన్ వంటి దేశాలు అత్యధికంగా ప్రోత్సాహకాలు ప్రకటించి అభివృద్ధిచెందినసాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో లెక్కకుమించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో అంతంత మాత్రం ప్రోత్సాహకాలు ఇస్తూ మరొకపక్క కాలం చెల్లిన పాతపద్ధతులతో కాలం వెల్లబుచ్చుతున్నారు. అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమం గురించి ఆలోచించాల్సిన తరుణమిది. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువుగా మార్చొద్దు.

విషయాలను యథాతథంగా చూడగల నేర్పరితనంతోబాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం.



సి.ఇ.స్టోవే

చేతినిండా పని లేనప్పుడు పనితో సతమతమవుతున్నవారిపై దాడి చేయడం సాధారణం.



ఆట్కిన్సన్

# ప్రజావాక్కు



## భారత్ గురించి కెనడా తెలుసుకోవాలి

ఇతర దేశాల నుండి ఉగ్రవాద చర్యలైనా లేక వేర్పాటువాద చర్యలైనా మన భారతదేశంలో ఎవరైనా, ఏ సంస్థ అయినా నిర్వహిస్తున్నప్పుడు భారత ప్రభుత్వం ఎప్పుడూ ఊరుకోదు. తప్పకుండా కఠినచర్యలు తీసుకుంటుంది. ఖలిస్థాన్ వేర్పాటు, ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ కెనడా పౌరునిగా ఉంటూ సిక్కు వేర్పాటు వాదానికి నాయకత్వం వహిస్తూ మనదేశంలో అల్లకల్లోలంచేస్తున్నప్పుడు మనదేశం మౌనంగా ఉండదు. ఒసామా బిన్‌లాడెన్ ప్రపంచమంతా మతం పేరు మీద ఉగ్రవాదాన్ని పెంచుతున్నప్పుడు అమెరికా సైన్యం పాకిస్థాన్‌లో చంపివేయ లేదా? అప్పుడు కెనడా ప్రభుత్వం ఎందుకు అమెరికాను వ్యతిరేకించలేదు? మరి నిజ్జర్, తెలియని వారిచేత చంపబడినప్పుడు ఎందుకు రాద్ధాంతం? దానికి భారత దౌత్యవేత్తలను నిందించడం ఎందుకు? ప్రపంచమంతా ఉగ్రవాదం మీద యుద్ధం చేస్తుండగా కెనడా ప్రభుత్వంమాత్రం దానిని ప్రోత్సహిస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## ప్రమాద భరితంగా వృక్షాలు

సికింద్రాబాద్ లాల్‌బజార్ నుండి సుచిత్ర మార్గంలో డైరీఫారం రోడ్డు గ్రీన్ ఫీల్డ్ నుండి ఎన్‌హెచ్ 44వరకు రక్షణశాఖకు చెందిన భూమిలో చెట్లు వృక్షాలు చాలా ఎత్తు పెరిగి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు వాహనాలు రాకపోకలకు, ఆనుకొని ఉన్న కాలనీల ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగిస్తున్నవి. ఈమార్గంలో చెట్ల కొమ్మలు, మండలు రోడ్డుపైకి ఒక మీటరు దూరం వచ్చినవి. కొన్నిచెట్ల కొమ్మలు ఎండిపోయి అప్పుడప్పుడు రోడ్డుపై పడుతున్నవి. త్రుటిలో ప్రమాదాలు తప్పిన సందర్భాలున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి మండలిచే ఆమోదించబడిన గ్యారంటీ పెన్షన్‌విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించడం లేదు. పేరులో మాత్రమే గ్యారంటీ కలిగి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు మరొక రూపాంతరంగా జిపిఎస్‌ను చెప్పవచ్చును. జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కాకముందు, అంటే అధికారంలోకి రాకముందు సిపిఎస్ రద్దు అనే హామీని ఎన్నికల ప్రచార సమయంలో ప్రకటించారు. జిపిఎస్ ప్రవేశపెట్టడం ద్వారా కేవలం సిపిఎస్ రద్దుహామీ నెరవేర్చుకునేందుకు చేసినట్లుగా ఉంది. అనేక రాష్ట్రాలు పాతపెన్షన్ విధానాన్నే అమలు చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## అవయవదాతలకు గౌరవం

అవయవదానం మహాదానం. మానవత్వంతో తోటి వారి ప్రాణాలు నిలబెట్టి మరణానంతరం కూడా జీవించి ఉండగలిగే గొప్ప కార్యం అవయవదానం. అవయవదాతలకు మరణానంతరం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో గౌరవప్రదమైనది. బ్రెయిన్‌డెత్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, గుండె, పాంక్రియాస్, చిన్నపేగు అవసరమైనవ్యక్తులకుఅమర్చవచ్చు. అవయవదాతలు, వారి కుటుంబ సభ్యుల త్యాగాన్ని గుర్తించి అంత్యక్రియల విషయంలో స్టాలిన్ తీసుకున్న నిర్ణయం అవయవదాతలకు ప్రోత్సాహకరం. ఈ నిర్ణయంమరింతమంది అవయవదానం చేయడానికి ఉపకరిస్తుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రభుత్వ వైఫల్యం

టీచర్లబదలీలు పదోన్నతులు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, కొందరి స్వార్థం వెరసి ఎనిమిదేళ్ల తర్వాత నిర్వహిస్తున్న పదోన్నతులు రెండో మల్టీజోన్‌లో ముందుకు సాగడం లేదు. క్యాడర్ స్ట్రెంత్‌ను ఖాతరు చేయకుండా 31 జీవోను అధికారులు ఇష్టారాజ్యంగా అమలు చేశారని రంగారెడ్డిజిల్లాకు చెందిన ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో టీచర్ల బదలీలు, పదోన్నతులపై హైకోర్టు స్టే ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టు, డివిజన్ బెంచ్‌ను సంప్రదించి స్టేను తొలగించాల్సి ఉండిపోయి ఎమ్‌జెడ్-1లోప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. ఇలా మల్టీజోన్‌లు, జిల్లాలు, పోస్టులు వేటిపై వివాదం ఉంటే వాటిని పక్కకుపెట్టి మిగతావి నిర్వహించాలనే ప్రభుత్వ చర్య సరికాదు. ఈచర్య టీచర్లను విభజించి పాలించడమే అవుతుంది. పిటిషన్‌లకు గల అవకాశాలను పరిశీలించి బదలీలు, ప్రమోషన్లు సంపూర్తిగా జరిగేందుకు కృషి చేయాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## కందకు లేని దురద..

లిక్కర్ స్కాంలో కల్వకుంట్ల కవిత, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిని ఇ.డి.,సంస్థల వారు అనేక మార్లు విచారించారు. ఆధారాలు దొరికితే వారిని ఏదో ఒకరోజు అరెస్టు చేస్తారు. రాజకీయాల్లో ఉన్న ప్రముఖుల కేసుల్లో ఇరుక్కోవడం, అరెస్టు అవడం తరువాత విడుదల అవటం జరుగుతుంటుంది. అలానే చంద్రబాబు నాయుడు కూడా అరెస్టుఅయ్యారు. చిన్నకోర్టు ఆయనకు శిక్ష విధించినా హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వాదనలు జరిగి ఎలాగోలా ఆయన విడుదలై బయటకి వస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# రసాయనరహిత వ్యవసాయమే జీవనాధారం

**మూడున్నర దశాబ్దాలుగా రసాయనాలతో అధిక పంటల వ్యవసాయ తతంగం ఇప్పుడు పతాకస్థాయికి చేరుకొని కొనసాగడం నేటి, రాబోయే తరాలకు ఒక పెద్ద శాపంగా పరిణమించింది. ఫర్టిలైజర్స్, ఇతర రసాయనాలు వాడకుంటే పంటలే పండవు అనే అత్యంత దుర్మార్గ ఆలోచన నేటి గ్రామస్థాయి అన్నిస్థాయిల రైతుల మెదట్లో పాతుకుపోయింది. లక్షల మంది రైతులు ఆత్మహత్యల పాలైనా అందుకు మూలకారణాన్ని బతికి ఉండి వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులు ఆలోచించడంలేదు. తమ స్వయం తప్పిదాలను గుర్తించడంలేదు. పైగా ప్రభుత్వాలే మమ్మల్ని కాపాడుతాయనే పరాధీనతలో సగటు రైతు కూరుకుపోయిండు. స్వతంత్ర ఆలోచన లేకుండా గుడ్డెద్దు చేల్లో బడి మేసినట్లు అధిక పెట్టుబడికి అలవాటుపడి అనేక పంటలు పండించే కల్చర్ వదిలి మోనో కల్చర్‌కు అలవాటుపడి కేవలం వరి, పత్తి చెరుకు మోనో కల్చర్ విషసం స్మృతిలో కొట్టుమిట్టాడుతున్నారు నేటి సగటు రైతులు. ఇప్పుడు 'వరి రైతుకు ఉరి' 'పత్తి మెడ మీద కత్తి' అని గ్రహించాల్సిన పరిస్థితి దాపురించింది.**

గడీల సుధాకర్‌రెడ్డి

మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైనది ఆహారం. ఆ ఆహార పంటలకు మూలం వ్యవసాయం. వ్యవసాయంలో రసాయనాలు ఉపయోగించకుండా పండించిన ఆహార ధాన్యాలే మనిషి మనుగడకు మూలం. స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, స్వచ్ఛమైన ఆహార పదార్థాలు లభించినప్పుడే మానవులు ఆరోగ్యంగా బతుకుతూ నిండు నూరేళ్లకాలం వెళ్లదీసే అవకాశం ఉంటుంది. ప్రపంచీకరణ, ఆర్థిక సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణల ప్రభావంతో మానవ సమాజం ధనమే సర్వస్వం అన్నట్లు వ్యవహారశైలిగా మారి ఆ ధన సంపాదన వ్యామోహంలో నిట్టనిలువునా కూరుకుపోయి, కూర్చున్న చెట్టుకొమ్మనే నరుక్కునే అత్యంత మూర్ఖవిధానాలను అన్ని విషయాల్లో అవలంబిస్తున్నాడు. విపరీతంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ పాలిథిన్ ఉత్పత్తులను వాడుతున్నాడు. భూమిని, వాతావరణాన్ని, నీటిని కాలుష్యమయం చేస్తున్నాడు. తినే ఆహార పంటలను వదలకుండా విచ్చలవిడిగా రసాయనాలు, ఫెర్టిలైజర్స్, పురుగు మందులు, కలుపు మందులు, గ్రోత్ ప్రమోటర్స్ మొదలగునవి ఉపయోగించి పండించడం మూలంగా ప్రజలు అనారోగ్యానికి గురవ్వడమే కాకుండా, రైతులు అధిక పెట్టుబడులతో అప్పులు పాలవుతూ సమాజాన్ని రోగగ్రస్తం చేస్తున్నారు. పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నారు. మూడున్నర దశాబ్దాలుగా రసాయనాలతో అధిక పంటల వ్యవసాయ తతంగం ఇప్పుడు పతాకస్థాయికి చేరుకొని కొనసాగడం నేటి, రాబోయే తరాలకు ఒక పెద్ద శాపంగా పరిణమించింది. ఫర్టిలైజర్స్, ఇతర రసాయనాలు వాడకుంటే పంటలే పండవు అనే అత్యంత దుర్మార్గ ఆలోచన నేటి గ్రామస్థాయి అన్ని స్థాయిల రైతుల మెదట్లో పాతుకుపోయింది. లక్షల మంది రైతులు ఆత్మహత్యల పాలైనా అందుకు మూలకారణాన్ని బతికి ఉండి వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులు ఆలోచించడం లేదు. తమ స్వయం తప్పిదాలను గుర్తించడం లేదు. పైగా ప్రభుత్వాలే మమ్మల్ని కాపాడుతాయనే పరాధీనతలో సగటు రైతు కూరుకుపోయిండు. స్వతంత్ర ఆలోచన లేకుండా గుడ్డెద్దు చేల్లో బడి మేసినట్లు అధిక పెట్టుబడికి అలవాటుపడి అనేక పంటలు పండించే కల్చర్ వదిలి మోనో కల్చర్‌కు అలవాటుపడి కేవలం వరి, పత్తి చెరుకు మోనో కల్చర్ విషసం స్మృతిలో కొట్టుమిట్టాడుతున్నారు నేటి సగటు రైతులు. ఇప్పుడు 'వరి రైతుకు ఉరి' 'పత్తి మెడ మీద కత్తి' అని గ్రహించాల్సిన పరిస్థితి దాపురించింది. అధిక పెట్టుబడుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు పంట భూములను, పరిసరాలను, ప్రకృతిని విషతుల్యం చేస్తూ వస్తున్నారు. ప్రజలకు అనారోగ్యాన్ని పంచుతున్నారు. ఇప్పుడు పంట భూముల్లో జీవం లేకుండా చేశారు. అంతా రసాయన విషమయమే. కనీసం నేల సారాన్ని ఇనుమడింప చేసే వానపాములను బతకనీయకుండా పాపాన్ని మూటగట్టుకుంటున్నారు ఆధునిక రైతులు. కేవలం ప్రభుత్వాలే రైతులను వ్యవసాయాన్ని బతికించలేవనే నగ్నసత్యాన్ని ఆధునిక రైతులు గుర్తించి



తమ వ్యవసాయాన్ని సమూలమార్పులతో లాభసాటిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అత్యావశ్యకత నేడు నెలకొంది. అధికపెట్టుబడికి కారణమవుతున్న హైబ్రిడ్ విత్తనాలను కొనడం మానేసి, అప్పుల పాలవడానికి ప్రధాన కారణమైన అన్ని రకాల రసాయనాలను కొనడం మానేసి స్థానిక విత్తనాలతో రసాయనరహిత వ్యవసాయం కొరకు ప్రతి రైతు ముందుకు రావాలి. నగరాల్లోని కొన్ని పట్టణాల్లోని మిద్దె తోటల పెంపకాన్ని ప్రతి పల్లె రైతులు చూసి నేర్చుకోవాలి. సేంద్రీయ వ్యవసాయం అవశ్యకతను మిద్దె తోటల పెంపకం ఆధునిక అవసరాలకు సరిపోకున్నా పెంపకందారుల కుటుంబాలు మాత్రం ఆరోగ్యంలో ముందుంటారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇప్పుడు ఏ ఒక్క రైతు రసాయనాలతో కూడిన వ్యవసాయాన్ని చేయకూడదు. అలాంటి వ్యయసాయం పాపకార్యమని తలచి సేంద్రీయ వ్యవసాయం చేసి పాపవిముక్తులు కావాలి. తాము వ్యవసాయంలో స్వయం ప్రతిపత్తి సాధించడం ఖాయమని గ్రహించాలి. సేంద్రీయ వ్యవసాయమే చేవగల్ల వ్యవసాయము అని, తమకు సమాజానికి మేలు చేసే వ్యవసాయం అని అదే అసలు సిసలు అయిన ఆరోగ్యకర వ్యవసాయం అనే అవగాహనతో ముందుకెళ్లాల్సిన తరుణం ఇది. ఎన్నోరకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్ల చెట్లు, ఔషధ మొక్కలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, పండించడం వ్యవసాయానికి అనుబంధం కావాలి. చిన్న,సన్నకారు రైతులు ఒక ఎకరం నుండి ఐదు ఎకరాల వ్యవసాయ భూములున్న అనుబంధంగా ఉన్నవారు సమూహాలుగా, సహకార బృందాలుగా గ్రామగ్రామాన ఏర్పడి మోనో కల్చర్ వదిలి బహుళ పంటల వ్యవసాయానికి నాంది పలికితేనే రైతులు అప్పుల బంధవిముక్తులై తామే అప్పులిచ్చే స్థితికి ఎదగొచ్చు. తమ వ్యవసాయానికి అనుబంధంగా కోళ్లు, గొర్రెలు, మేకలు, బర్రెలు, చేపల పెంపకం చేపడితే సరిసంపదలు రైతుల వశమవుతాయి. ప్రతీరైతు సముదాయం ఒక మినీ సూపర్ మార్కెట్ అవుతుంది. ప్రజాసమూహాలు ఆరోగ్యంగా ఉంటాయి. పర్యావరణం కాలుష్యనియంత్రణలో ఉంటుంది. అనేక లాభాలు సేంద్రీయ వ్యవసాయం ద్వారా కలుగుతాయి. కావాల్సింది రైతుల్లో సమష్టికృషి, సహకార భావన, ఐకమత్యభావన మూడున్నర దశాబ్దాల క్రితపు గతకాల వ్యవసాయ వైభవాన్ని గుర్తు చేసుకొని ఈతచెట్లు, తాటిచెట్లు పెంచుతూ నీరా తాగుతూ సమాజానికి తాగిస్తే, మద్యపాన బంధవిముక్తి కలిగిస్తే పల్లెలన్నీ ఆరోగ్యంగా ఆహ్లాదంగా జీవనం కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడతాయి. అరటి, అల్లనేరెడు, నేరేడు, జీడి, సపోటా, జామ, నిమ్మ, దానిమ్మ, సంత్ర, కొబ్బరి, మునగ, బొప్పాయి. చింత, మామిడి, వెలగ, సీతాఫలం, రామసీతాఫలం, లక్ష్మణఫలం మొదలగు సవాలక్ష పండ్ల చెట్లతోపాటు తీగజాతి, ఇతర అనిరకాల కూరగాయలు, ఆకు కూరలు, దుంపకూరలు పండించడం వలన రైతు ఆదాయానికి కొదువ ఉండదు. కావాల్సింది రైతులకు సమూహాలుగా ఏర్పడాలనే చిత్తశుద్ధి, కలిసి ఐకమత్యంగా పనిచేయడం అనే పట్టుదల. రసాయనాలు ఉపయోగిస్తేనే పంటలు పండుతాయి అనే పరమ చెత్త మూర్ఖపు ఆలోచనకు స్వస్తిపలకాలి. ఆకులలములు, చెర్లమట్టి, కుంట్లమట్టి, ఒర్రెలమట్టి, పశువులపేడ, గొర్రెరువు, కోడెరువు అసలు సిసలైన ఎరువులని గ్రహించి అనవసర పెట్టుబడుల బరువుకు దూరం కావాలి. సేంద్రీయ వ్యవసాయమే అన్ని విధాలా శ్రేయస్కరం. అది లేకుంటే మానవ జాతి అధోగతి. ●

# 'నారీశక్తి వందన్' మహిళలకు ముందడుగు



పరిమి శ్యామలా రాధాకృష్ణ

అభివృద్ధికి మారుపేరైన అమెరికాలో స్త్రీలు ఓటు హక్కును సంతరించుకోవడానికి 144 సంవత్సరాలు పట్టిందట! ఆ విషయానికొస్తే మన భారత మహిళలకు అనేక ప్రపంచ దేశాలలో కన్నా ముందే ప్రభుత్వం ఓటుహక్కుపై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు స్త్రీలు గర్వపడాలి. అలనాడు భారతీయ, బ్రిటిష్ ఉభయులూ కాలోనియాల్ శాసన సభ్యులు ఫ్రాంఛైజీని విస్తరించాలన్న ప్రతిపాదనలను ప్రతిఘటించారట. వారు ఓటు వ్యతిరేకులు. డాక్టర్ ఫోర్బ్స్ ప్రకారం 'ప్రజా వ్యవహారాల్లో మహిళలన్యూనత, అసమర్థత గురించి మాట్లాడారు. స్త్రీలకు ఓటు వేయడం వల్ల భర్తలు, బిడ్డలను నిర్లక్ష్యం చేస్తారని కొందరు అభిప్రాయపడ్డారట. 1935 నాటికి వయోజన జనాభాలో ఐదవ వంతు మంది మహిళలకు ఓటు హక్కు విస్తరించారట. ఆస్తిగల స్త్రీ, వితంతువు, జవాను భార్య ఇలా కొందరే ఓటు హక్కుదార్లు. ఓటు హక్కు మాట అటుంచి యుఎన్ నివేదిక భారతదేశానికి 148వ ర్యాంకు ఇచ్చినది. 542 సభ్యుల దిగువ సభలో 64 స్థానాల్లో మాత్రమే ఉన్నారు. ఓటు హక్కు మాట అటుంచి ఇంతటి అధునాతన పార్లమెంటు భవన ప్రారంభానికి, ప్రథమ పౌరురాలు ముర్ముగార్ని మరిచిపోయారంటే అది ప్రొటోకాల్ సహించదు సుమా! దాంపత్యవ్యాకరణం! అంటూ అంతుపట్టని కొందరు వ్యాఖ్యలు. కుటుంబ పొదరిల్లుకు మహిళ భావాల హరివిల్లు! అమ్మప్రేమ ముందు కొండకూడా చిన్నదైనది. ప్రేమకు పెన్నిధి అమ్మ. ఆ అమ్మకూడా మహిళేగా! ఆమెకు బ్రహ్మరథం పట్టమనికాదు. ఆమెకు ఉచిత స్థానం, సాధికారత ప్రేమాభిమానాలు, బాల్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్న చిన్నారి బాలికల ఉద్ధరణకు బాలికా బచావో చేయూతనివ్వండి! ఈ బాలికలే రేపటి భారతమాతకు ముద్దు మహిళలుకాదా? వారిని మహిళలుగా ఎదగనివ్వండి. అన్ని రంగాల్లో వారికందించిన చిరురిజర్వేషన్ ద్వారా అన్నిరంగాల్లో మేధావులుగా, సృజన నైపుణ్యాలతో వారు మెరికలవ్వనీయండి. దేశాభ్యుదయానికి ముఖ్యంగా గ్రామీణ మహిళాభ్యుదయానికి పురుషులుగా మీ వంతు మీరు అన్నయ్యలుగా, స్వార్థరహితులుగా నిలబడండి. సమిష్టి కృషే సంజీవని.కాదా? సమతా, సౌభ్రాతృత్వం, సమతుల్యత, సహనం, సత్‌తత్వం, పరతత్వాలను కమ్మివేయక మీలోని సంకుచితపొరలను ఇన్ని దశాబ్దాల తరువాత అయినా మీ మహిళా లోకానికి సహృదయంతో అవకాశమివ్వాలి. తొలిసారిగా బిల్లును 1927లో పెట్టారు. అటల్‌బిహారీ వాజ్‌పేయిగారి రోజుల్లో ఈ రిజర్వేషన్ బిల్లు ప్రయత్నాలు జరిగి కలగా కాలంతో కల్లలైపోయింది. మోడీగారు ఈ కాల సాకారరూప కల్పనకు, మహిళాలోకానికి అధికారం కల్పించే పనికి తనను ఒక పనిముట్టుగా భగవంతుడు వాడుకున్నాడా అన్నట్లు తమ ప్రభుత్వం హుందా అడుగు ముందుకు వేసిన చారిత్రాత్మక క్షణం నూతన పార్లమెంటు భవనంలో అదికూడా ప్రథమ కార్యక్రమంగా భారతావని నారీమణుల కోసం సరికొత్త ద్వారం తెరుస్తూ మేము నారీశక్తివందన్ అధినియం ద్వారా మనదేశం ప్రజాస్వామ్యమని మరొక్కసారి ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత తమకు దక్కిందని మోడీగారు అన్నారంటే అతిశయోక్తికాదు. ఏకగ్రీవ ఆమోదానికి మహిళల మంతా పురుషసమాజానికి అభివందనాలు. అలనాడే ఈ బిల్లును ప్రవేశపెట్టి తమ సోదరీమణులకు సాధికారితనిచ్చి, రెండు చక్రాలు లేనిదే బండి సవ్యతగా సాఫీగా నడవడానికి అనుకూలం కాదని ఆనాడే మహిళల ప్రాతినిధ్యానికి తమవంతు ప్రయత్నించిన కీర్తిశేషులు, పివి నరసింహారావు, రాజీవ్‌గాంధీ గార్లకు నివాళులు. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ మహిళ రిజర్వేషన్ బిల్లు గురించి మంచి ప్రోత్సాహకమైన అహంకార రహితంగా మంచి ఆలోచనలతో సరైన అవగాహనతో సామాన్య ప్రజానీకానికి ఉపయుక్తమయ్యేలా ప్రతిపాదనలు చేసినప్పుడు, మంచిని ఆయా రాష్ట్రాలను అనుకరించడం అందరికి, దేశానికి ముఖ్యంగా ఇంతటి మేలు వరాన్ని మహిళలకు అందించినప్పుడు ఎన్నికల సీజన్ అన్నట్లు కాకుండా సోదరసోదరీమణులం భారతీయులం అని లక్ష్యంగా మనవంతు మచ్చలేని మకుటాయమాన సేవలలో జీవం ఉండేలా, మనమేది చేసినా ఏదో పొందాలనే ఉద్దేశ్యంతోకాక, హృదయపూర్వకంగా సంకల్ప బలంతో వైఫల్యాలకు కృశించక, నీరసించక, మన పురుష ప్రపంచం మనకు చేదోడువాదోడుగా వెంటనడవగా సమిష్టిశక్తి దేశశాంతి, సమైఖ్యతలకేగాక, విశ్వశాంతికి అని ముందుకు సాగాలి. ●

# దేశ ప్రగతికి ఊతమివ్వనున్న సెమీకండక్టర్స్ పరిశ్రమ



యేచన్ చంద్రశేఖర్

నాటి ఆది మానవుని నుండి నేటి ఆధునిక మానవుని వరకు ఎడతెరిపి లేకుండా తన మేధస్సుకు పదును పెడుతూ, ఒకనాడు అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేస్తూ నూతన ఆవిష్కరణలను సృష్టిస్తూనే ఉన్నాడు. మానవుని ఈ నిర్విరామ కృషి ఫలితంగానే 1940వ దశకంలో ఎలక్ట్రానిక్స్ శకానికి అంకురార్పణ జరిగిందనుకోవచ్చు. ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగాన్ని విస్తరించేందుకు విశేషమైన సంభావ్యత కలిగిన కొత్త పరికరాల శ్రేణిలో మొదటిది అనదగ్గ ట్రాన్సిస్టర్స్‌ను 1947లో జాన్ బార్డీన్ ఇతర పరిశోధనా సిబ్బందికి చెందిన విలియం బి. షాక్లీలు కొనుగొన్నారు. ట్రాన్సిస్టర్‌లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌ల వంటి తదుపరి పరిణామాలతోపాటు స్ఫటికాకార ఘన పదార్థాలతో రూపుదిద్దుకునే సెమీకండక్టర్స్ అందుబాటులోకి వచ్చాయి. నిరంతర పరిశోధనలతో ఈ రంగం కొత్త పుంతలు తొక్కుతూ 1980 మధ్య నాటికి చవకైన మైక్రో ప్రాసెసర్‌లకు తెరలేపడంతో ప్రోగ్రామబుల్ మైక్రోవేవ్ ఓవెన్‌లు, థర్మోస్టాట్‌లు, వాషింగ్ మెషిన్లు, డ్రైయర్‌లు, సెల్ఫ్‌ట్యూనింగ్ టెలివిజన్లు, సెల్ఫ్‌ఫోకస్ కెమెరాలు, వీసిఆర్‌లు, వీడియోగేమ్‌లు, టెలిఫోన్లు, ఆన్సరింగ్ మెషీన్లు, సంగీత వాయిద్యాలు, గడియారాలు, భద్రతా వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. అంతేకాక వాణిజ్యం, పరిశ్రమలు, ప్రభుత్వ, ఇతర రంగాల్లో కూడా మైక్రోఎలక్ట్రానిక్స్‌ల ప్రవేశంతో రిటైల్ స్టోర్‌లలో ఆటోమేటిక్ టెల్లర్ మెషీన్‌లు, పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్ నుండి ఆటోమేటెడ్ ఫ్యాక్టరీ అసెంబ్లీ సిస్టమ్స్, ఆఫీస్ వర్క్‌స్టేషన్ల వరకు మైక్రోప్రాసెసర్ ఆధారిత పరికరాలు విస్తరించాయి. గత 50ఏళ్లలో సెమీకండక్టర్ టెక్నాలజీతో జరిగిన పరిణామాలు ఎలక్ట్రానిక్ పరికరాలను సూక్ష్మంగా, వేగంగా, మరింత విశ్వసనీయంగా మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా నేడు మన పాలపుంతలో ఉన్న నక్షత్రాల సంఖ్యకుసమానంగా ఉంటే దాదాపు 100 బిలియన్ల ఇంటిగ్రేటెడ్ డిజైన్‌పై దృష్టి సారించే కంపెనీలను 'కల్పిత' అని, తయారీపై దృష్టి సారించే కంపెనీలను 'ఫౌండ్రీస్' అని అలాకాక రెండు కార్యకలాపాలను నిర్వహించే సంస్థలను ఇంటిగ్రేటెడ్ డివైస్ మ్యానుఫ్యాక్చరర్స్ లేదా ఐఎమ్‌డిలు అని అంటారు. సెమీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్, ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్‌లు సంయుక్తంగా చేపట్టిన ఒకఅధ్యయనం ప్రకారం దేశీయంగా 67వేలమంది కాకుండా విస్తృత అమెరికా ఆర్థిక వ్యవస్థను పరిగణనలోనికి తీసుకుని 2030నాటికి 1.4 మిలియన్ల సెమీకండక్టర్స్ నిపుణులు, కంప్యూటర్ శాస్త్రజ్ఞులు, ఇతర ఇంజినీర్ల కొరత ఏర్పడనున్నట్లు అంచనా వేసింది. ఇండీడ్ జాబ్‌పోర్టల్ సమాచారం ప్రకారం 2019-2023 మధ్యకాలంలో దేశంలో ఈ రంగంలో ఏడు శాతం ఉద్యోగావకాశాలు పెరిగినట్లు తెలిసింది. ప్రత్యేకించి ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కెమికల్, మెటీరియల్స్ ఇంజినీరింగ్ పట్టభద్రులకు సెమీకండక్టర్స్‌లో డిమాండ్ ఉంటుంది. స్టాటిస్టా అంచనా ప్రకారం భారత్‌నుండి ప్రతి సంవత్సరం దాదాపు 25లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ కోర్సులలో తమ పేర్లనమోదు చేసుకుంటుండగా



ప్రపంచవ్యాప్తంగా ఇంజినీరింగ్‌పట్టా అందుకుంటున్న వారిలో దాదాపు 25 శాతం భారతీయులు కావడం విశేషం. ఈ ప్రత్యేకతను అవకాశంగా మలచుకుని మన ఇంజినీర్లకు పరిశ్రమలో సుశిక్షితులైన నిపుణులతో శిక్షణ అందించగలిగితే ప్రతిభావంతులైన ఇంజినీర్లు ఉద్భవించి తమ నైపుణ్యంతో ఈ కొరతను తీర్చవచ్చు. సెమీకండక్టర్స్ లేదా చిప్స్‌తయారీలో డిజైనింగ్, టెస్టింగ్, ప్యాకేజింగ్ వరకు ప్రతిదశలోనూ అత్యంత నైపుణ్యం గల వ్యక్తులు అవసరం. చిప్స్‌డిజైనింగ్ పరిశ్రమ నిపుణుల అంచనా ప్రకారం భారత దేశంలోప్రస్తుతం చిప్ డిజైనింగ్, డెవలప్‌మెంట్ విభాగాలలో దాదాపు లక్షా ఇరవైఐదువేల బ్యాచిలర్స్, మాస్టర్స్ లేదా పిహెచ్‌డి పూర్తి చేసిన ఇంజినీర్లు పనిచేస్తున్నారు. సాధారణంగా డిజైనింగ్ కార్యకలాపాలు నిర్వహించే సంస్థల్లో పనిచేయడానికి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్‌లో బిటెక్, విఎల్‌ఎస్ఐ డిజైన్‌లో ఎంటెక్ లేదా సెమీకండక్టర్ టెక్నాలజీ, మెటీరియల్స్‌సైన్స్ లేదా కెమికల్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి వాంఛనీయం. ఈ రంగంలో పనిచేసే వ్యక్తులు విభిన్న సాంకేతికతలకు సంబంధించిన అంశాలపై విధులు నిర్వర్తించవలసి ఉండడంతో కేవలం ఏదో ఒకకోర్సు పూర్తిచేసి నెట్టుకురావాలంటే సాధ్యమయ్యే పనికాదు. బిటెక్ లేదా ఎంటెక్‌స్థాయిలో ఏర్పడిన ప్రాథమిక అవగాహనతో ఉద్యోగ నిర్వహణతోపాటు అనుభవం గడిస్తూ కాలానుగుణంగా తమ నైపుణ్యానికి మెరుగులుదిద్దుకోవాల్సి ఉంటుందని స్వతంత్ర సెమీకండక్టర్ల అభిప్రాయం. వేగంగామారుతున్న అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేకపోవడంతో ఈ రంగంలోని సంస్థలు మేధో వలసను అరికట్టడంతోపాటు తమ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి శిక్షణార్థంభారీ మొత్తాన్ని వెచ్చిస్తుంటాయి. అమెరికాలోని ఒకప్రముఖ సెమీకండక్టర్ సంస్థ, తమ సంస్థలోని వందలాదిమంది ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం కోసం ప్రతియేటా 1.40 మిలియన్ డాలర్ల విద్యాసహాయాన్ని అందిస్తుంది. భారత్‌లో పరిశోధన, అభివృద్ధిని విస్తరించడానికి అమెరికాకుచెందిన మైక్రోచిప్ టెక్నాలజీ ఇన్కార్పోరేటెడ్ సుమారు 300 మిలియన్ డాలర్లు, అడ్వాన్స్ మైక్రో డివైజ్ వచ్చే ఐదేళ్లలో 400 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నాయి. కనీసం పది మిలియన్ డాలర్ల ప్రారంభపెట్టుబడితో 'ఇండియా యుఎస్ గ్లోబల్ ఛాలెంజెస్ ఇన్స్టిట్యూట్' ఏర్పాటు కోసం కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్‌టెక్నాలజీ, అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ యూనివర్సిటీస్‌ల మధ్యకుదిరిన అవగాహన ఒప్పందాన్ని వారు స్వాగతించారు. దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్‌పూర్తి చేసుకుంటున్న దాదాపు25లక్షల మందికిగాను కేవలం మూడులక్షలమందికి మాత్రమే అధికజీతాలు గల ఉద్యోగాలు లభిస్తున్నతరుణంలో దేశంలో సెమీకండక్టర్ పరిశ్రమకు ఇతోధికంగా ప్రోత్సాహాలు అందించి, ప్రత్యేకించి ప్రతియేటా ఇంజినీరింగ్ పట్టాపుచ్చుకుంటున్న లక్షలాది మందికి ఉపాధికల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం యూనివర్సిటీలు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. వచ్చే రెండునుండి ఐదుసంవత్సరాలలో డిజైన్, తయారీ, శిక్షణ, నైపుణ్యం, సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ కెమికల్స్ అండ్‌మెటీరియల్స్ ఇంజినీరింగ్, ప్యాకేజింగ్, టెస్టింగ్‌లకు సంబంధించిన పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు ఏర్పడనుండడంతో మనదేశం ఈరంగంలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు ప్రణాళికబద్ధమైనశిక్షణ అందించగలిగితే ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమకు నిపుణులైన మానవ వనరులను అందించి తన ఆధిపత్యాన్ని చాటుకోవడంతోపాటు రోజురోజుకు పెచ్చుమీరుతున్న నిరుద్యోగ సమస్యను కూడా అధిగమించవచ్చు. అయితే భారత్‌లో ఈ సాంకేతికపరమైన అంశాలను బోధించే అధ్యాపకులకు పరిశ్రమలో పనిచేసిన ప్రత్యక్షఅనుభవం లేకపోవడం ప్రతికూలాంశమని పరిశ్రమప్రముఖుల అభిప్రాయం. అందుచేత ఈ డొమైన్‌లో బోధించే అధ్యాపకులకు యుద్ధప్రాతిపదికన విస్తృతమైన అవగాహన కల్పించి వారిని సుశిక్షితులుగా తీర్చిదిద్దడం తక్షణ కర్తవ్యమే కాక పెను సవాలు కూడా. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బీహార్‌లో దారుణ ఘటన



## మహిళను వివస్త్రను చేసి నోట్లో మూత్రం పోయించిన వ్యక్తి

**పాట్నా, సెప్టెంబరు 25:** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించినా అదనపు వడ్డీ ఇవ్వ లేదని దళిత మహిళపై ఓ వ్యక్తి అత్యంత అమానవీయంగా ప్రవర్తించాడు. ఆమెను వివస్త్రను చేసి దాడి చేశాడు. ఆమె నోట్లో మూత్రం పోయించాడు. ఈ అమానుష ఘటన బీహార్ రాజధాని పాట్నాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పాట్నా జిల్లా మోసిమ్‌పుర్ గ్రామానికి చెందిన ఓ మహిళ భర్త స్థాని కంగా పలుకుబడి ఉన్న ప్రమోద్‌సింగ్ వద్ద కొన్ని నెలల క్రితం రూ.1500 అప్పుగా తీసుకున్నాడు. ఆ డబ్బును వడ్డీతో సహా తిరిగి చెల్లించినా అదనపు వడ్డీ ఇవ్వాల్సిందేనని ప్రమోద్‌సింగ్ డిమాండ్ చేశాడు. అందుకు వారు అంగీ కరించలేదు. దీంతో ఆ దంపతులపై కోపం పెంచుకున్న ప్రమోద్ గతవారం సదరు మహిళకు ఫోన్ చేసి బెదిరించాడు. అదనపు వడ్డీ ఇవ్వకపోతే గ్రామంలో నగ్నంగాఊరేగిస్తానని బెదిరించాడు.దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ విషయం తెలుసుకున్న ప్రమోద్ అతడి అనుచరులతో కలిసి మహిళ ఇంటికి వెళ్లాడు. ఆమెను బలవంతంగా తన ఇంటికి తీసుకెళ్లి ఆమెపై దాడి చేశాడు. మహిళను వివస్త్రను చేసి కర్రలతో కొట్టించాడు. అక్కడితో ఆగకుండా తన కుమారుడితో మహిళ నోట్లో మూత్రం పోయించాడు. అక్కడినుంచి తప్పించుకున్న బాధిత మహిళ మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రధాన నిందితులైన ప్రమోద్‌సింగ్, అతడి కుమారుడు పరారీలో ఉన్నారని,వారి కోసం గాలింపు చేపట్టినట్లు తెలిపారు. బాధిత మహిళ ప్రస్తుతం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని, ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని పోలీసులు వెల్లడించారు.



# 'జీతం తీసుకోని మీరు..రోజుకు అన్ని లక్షలు ఎలా ఖర్చు చేశారు'

## మమత స్పెయిన్ పర్యటనపై కాంగ్రెస్

**కోల్‌కతా, సెప్టెంబరు 25:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పెయిన్ పర్యటనపై ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి విమర్శలు గుప్పించారు. ముర్షిదాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో డెంగీ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, అయినా సిఎం ప్రజల సమస్యను అర్థంచేసుకోలేకపోతున్నారని అధిర్ ఆరోపించారు. 'అక్టోబరు, నవంబరు నెలల్లో డెంగీ కేసులు పెరిగే అవకాశం ఉంటుందని మేం ముందుగానే ప్రభుత్వాన్ని హెచ్చరించాం. అయినా ప్రభుత్వం ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది. ఒకవైపు ప్రజలు డెంగీ, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే, మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. ప్రజల సమస్యను ఆమె అర్థం చేసుకోలేకపోతున్నారు' అని విమర్శించారు. మమతి బెనర్జీ జీతం తీసుకోరని మేం విన్నాం. మరి మాడ్రిడ్‌లో ఉన్న విలాసవంతమైన హోటల్‌లో రోజుకు రూ.మూడు లక్షలు ఖర్చు చేశారు. మీకు ఇది ఎలా సాధ్యమైంది? ఈ పర్యటనపై ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారో తెలపండి? ఈ పర్యటన ఫలితంగా పెట్టుబడి పెట్టేందుకు ఒక్క పారిశ్రామికవేత్తనైనా రాష్ట్రానికి తీసుకువచ్చారా?' అని అధిర్ ప్రశ్నించారు.

# తొలిసారి ఓటు వేయనున్న 93 యేళ్ల వృద్ధుడు..



**రాయ్‌పుర్, సెప్టెంబరు 25:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఛత్తీస్ గఢ్‌లో అరుదైన పరిణామం చోటు చేసుకుంది. నక్సల్ ప్రభావిత జిల్లా కాంకర్‌లోని భైంసాకన్హర్ గ్రామంలో 93 యేళ్ల వృద్ధుడు తొలిసారి తన ఓటును నమోదు చేసు కున్నారు. దాంతో ఆయన త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అర్హులై ఉండి, ఓటర్ల జాబితాలో లేని వారిని చేర్చేందుకు జిల్లాయంత్రాంగం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా 93యేళ్ల షేర్ సింగ్ హెడ్కో ఇంటికి అధికారులు వెళ్లారు. ఇంతవరకు ఆయనకు ఓటు హక్కులేదని తెలుసుకొని ఆశ్చర్యపోయారు. ఓటు హక్కు కోసం సింగ్ సమ ర్పించిన పత్రాల్లోని లోపాల వల్లే ఇంతకాలం ఆయన పేరు చేరలేదని తెలుస్తోంది. ప్రస్తుతం అన్ని ప్రక్రియలు పూర్తిచేసి, ఆయన పేరు చేర్చారు. ఈ విషయం తెలిసిన తర్వాత నుంచి హెడ్కో ఓటు వేసేందుకు ఉత్సాహంగా ఉన్నారని కుటుంబ సభ్యు లు తెలిపారు. అయితే ఆయన వయసురీత్యా సరిగా మాట్లాడలేకపోతున్నారని చెప్పారు. అలాగే ఇతర జిల్లాలైన అంతాగఢ్, భానుప్రతాపూర్ జిల్లాలోని పలువురు వృద్ధుల పేర్లను కూడా తాజాగా జాబితాలోచేర్చారు.దీనిపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ కాంకర్ జిల్లాకలెక్టర్ ప్రియాంకాశుక్లా అభినందించారు.ఇది చెప్పుకోదగ్గ పరిణామమని వ్యాఖ్యానించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..ఐదుగురి మృతి




**భోపాల్, సెప్టెంబరు 25:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వెళ్తోన్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సోమవారం తెల్లవారుజామున ఉమారియా జిల్లాలోని ఘున్‌ఘటి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో విషయం తెలు సుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసు కున్నారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. మృతులంతా ప్రభుత్వ ఉద్యోగులే అని గుర్తించారు. అందరూ పుట్టినరోజు వేడుకకు కారులో వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. ఈ ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న కారు నుజ్జునుజ్జైందని తెలిపారు.

# వాట్సాప్ ఛానెల్‌కు 50 లక్షల మంది ఫాలోయర్లు

## ప్రత్యేక మెసేజ్ పోస్టు చేసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ ఇటీవలే ఛానెల్ పేరుతో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. రాజకీయ నాయకుల నుంచి సెలబ్రిటీల వరకు, వ్యాపార సంస్థల నుంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్స్ వరకు ప్రతి ఒక్కరు తమకు సంబంధించిన అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు ఫాలోవర్స్‌తో ఛానెల్ ద్వారా షేర్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ పరిచయం చేసిన కొద్ది రోజుల్లోనే దీన్ని ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రధాని మోడీ కూడా ఇటీవలె వాట్సాప్ ఛానెల్‌లో ఖాతాను ప్రారంభించారు. కొద్దిరోజుల్లోనే ఆయ న్ను 50 లక్షల మంది అనుసరించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధా ని ప్రత్యేక మెసేజ్‌ను పోస్ట్ చేశారు. వాట్సాప్ ఛానెల్‌తో మీరంతా నాతో అనుసంధామైనందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాను. నిరంతరం మీరు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు. ఈ మాధ్యమం ద్వారా మన సంభాషణలు కొనసాగిస్తున్నందుకు ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని అంశాల గురించి మనం మాట్లాడుకుందాం అని ప్రధాని మోడీ వాట్సాప్ ఛానెల్‌లో మెసేజ్‌ను పోస్ట్ చేశారు. మరోవైపు పలువురు సెలబ్రిటీలు సైతం వాట్సాప్ ఛానెల్‌లో ఖాతాలను ప్రారంభించారు. బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌ను 1.3 కోట్ల మంది అనుసరిస్తుండగా, 60 లక్షల మంది ఫాలోవర్లతో అక్షయ్ కుమార్ రెండో స్థానంలో ఉన్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌ను 80 లక్షల మంది, స్టార్స్ స్పోర్ట్స్‌ను 50 లక్షల మంది అనుసరిస్తున్నారు.

# యుపిలో విద్యార్థిపై చెంపదెబ్బలు

## సీనియర్ ఐపిఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లో ఓ ఉపాధ్యాయురాలు మతపరమైన వ్యాఖ్యలతోపాటు తోటి విద్యార్థులతో మరో వర్గానికి చెందని విద్యార్థికి చెంప దెబ్బలు కొట్టించిన ఘటన ఇటీవల తీవ్ర దుమారం రేపిన విషయం విది తమే. ఈఘటనపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ కేసులో యుపి పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టింది. ఆ ఘటనపై సీనియర్ ఐపిఎస్ అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా ఖుబ్బాపుర్ గ్రామంలో గత నెల ఓ స్కూల్‌లో ఉపాధ్యాయురాలు రెండో తరగతి విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించారు. హోంవర్క్ చేయకపోవడంతో ఆ విద్యార్థికి తోటి విద్యార్థులతో చెంపదెబ్బలు కొట్టించారు. మతపరమైన వ్యాఖ్యలుచేశారు. ఈ ఘటనకు సంబంధించిన విడియో వైరల్ కావడంతో ఇది కాస్తా తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో ముజఫర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనపై సుప్రీంకోర్టులో కేసు నమోదైంది. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం, యుపి ప్రభుత్వం, రాష్ట్ర పోలీసులపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ఆరోపణలు నిజమైతే, ఓ టీచర్ విధించిన అత్యంత దారుణమైన పనిష్‌మెంట్ ఇదే అవుతుంది. ఇది చాలా తీవ్రమైన కేసు, ఆందోళకరం. రాష్ట్ర మనస్సాక్షిని కదిలించాలి. టీచర్ ఓవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రవర్తించారు. విద్యార్థులకు బోధించాల్సింది ఇలాగేనా? నాణ్యమైన విద్యను అందించడం ఇదేనా? దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి' అని ధర్మాసనం వ్యాఖ్యా నించింది. ఇక ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లోనూ లోపాలు ఉన్నట్లు సుప్రీంకోర్టు గుర్తించింది. బాధిత విద్యార్థి తండ్రి చేసిన ఆరోపణలను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదు. కేసు నమోదు కూడా ఆలస్యంగా జరిగింది' అని న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. దీనిపై దర్యాప్తునకు సీనియర్ ఐపిఎస్ అధికారిని నియమించాలని యుపి ప్రభుత్వాన్ని ఆదేశం చింది. ఇక బాధిత విద్యార్థి చదువు బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వమే చూసు కోవాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా బాధిత విద్యార్థి, అతడిని చెంప దెబ్బలు కొట్టిన పిల్లలకు కౌన్సెలింగ్ ఇప్పించి ఆ నివేదికను సమర్పించాలని సూచించింది. అనంతరం ఈ కేసు విచారణను అక్టోబరు 30వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఘటనపై సదరు ఉపాధ్యాయురాలు తొలుత స్పం దిస్తూ ఇందుకు తానేం సిగ్గుపడడం లేదని చెప్పడం విశేషం. ఆ తర్వాత తన తప్పును అంగీకరించిన ఆమె, తాను దివ్యాంగురాలినని, అసైన్‌మెంట్ పూర్తి చేయకపోవడంతో విద్యార్థి వద్దకు తాను వెళ్లలేక విద్యార్థులతో చెంపదెబ్బ వేయించానని పేర్కొన్నారు. అయితే ఏ మతాన్ని ఉద్దేశిస్తూ తాను వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు.

# మంచి చేయాలంటే రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు

## కేంద్రమంత్రి సింధియా కుమారుడు మహానార్యమన్ సింధియా




**భోపాల్, సెప్టెంబరు 25:** మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోకి రావాల్సి న అవసరం లేదంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య కుమారుడు మహా నార్యమన్ సింధియా రాజకీయ ప్రవేశంపై తాజాగా స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక వ్యక్తి సమాజంలో మార్పులను ఖచ్చితంగా తీసుకురాగలడు అందుకు రాజకీయాల్లోకి రావాల్సి న అవసరం లేదు. మహా త్మాగాంధీ భారత్, దక్షిణాఫ్రికాలో రాజకీయేతర విప్లవాన్ని ఒంటరిగానే ప్రారంభించారు. కొన్ని సందర్భాల్లో సమాజంలో మార్పులు తీసుకురావా లంటే రాజకీయాలు ఒక మాధ్యమైనప్పటికీ మంచి పనులు చేయాలంటే దానికి రాజకీయాలను ఎంచుకోవాల్సిన అవసరంలేదు. ప్రస్తుతం రాజకీ యాల్లోకి వచ్చే ఆలోచన లేదు. మధ్యప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలని మా తండ్రి మద్దతుదారులు ఆశిస్తున్నారు. ఆశాభావంతో ఉండటం ప్రతి ఒక్కరి హక్కు.అయితే ఈ రాజకీయ అం శాలపై చర్చించడానికి ఇష్టపడను. ప్రస్తుతం నాకు ఆసక్తి ఉన్న పనిపైనే దృష్టిపెడు తున్నాను అని అన్నారు. గ్వాలియర్ డివిజన్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, మధ్యప్రదేశ్‌క్రికెట్ అసోసి యేషన్ సభ్యుడిగా మహానార్యమన్ సింధియా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభావంతులను ప్రోత్స హించడానికి క్రికెట్ లీగ్‌ను ప్రారంభించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ లీగ్ ప్రారంభానికి సంబంధించిన విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు.

# అధికారం కోసమే బతకడం లేదు: దేవెగౌడ భావోద్వేగం!



**బెంగళూరు, సెప్టెంబరు 25:** కావేరి జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య ఎంతోకాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నీటి ఎద్దడి, పంటల పరిస్థితిపై నిపుణుల కమిటీతో అధ్యయనం చేయించాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ లేఖ రాశారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన జెడి అధినేత ఓ సందర్భంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న నీటి పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు ఓ నిపుణుల బృందాన్ని పంపించాలని కేంద్రాన్ని కోరుతున్నా. రాజకీయాలకోసమో, అధికారం కోసమో నేను బతకడంలేదు. రాష్ట్ర ప్రజలను రక్షించేందుకే ఉన్నాం. మా పార్టీ కూడా అందుకే ఉంది అని హెచ్‌డి దేవెగౌడ భావోద్వే గంతో పేర్కొన్నారు. ఇక్కడి ప్రభుత్వం తమిళనాడుకు నీటిని విడుదల చేయడాన్ని తప్పుపట్టిన ఆయన రాష్ట్రప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆడుకుం టుందన్నారు. కావేరి జలాల పంపిణీ విషయంలో రెండు రాష్ట్రాలకు సం బంధం లేకుండా బయట ఏజెన్సీని ఏర్పాటు చేసేలా కేంద్ర జల్‌శక్తి మంత్రి త్వశాఖను ఆదేశించాలని మోడీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కావేరి జలాల విడుదల విషయంలో ఇటు కర్ణా టకతో పాటు తమిళనాడు లోనూ నిరసనలు కొనసాగుతున్నాయి. తమిళనాడుకు నీటిని విడుదల చేయడాన్ని నిరసిస్తూ కర్ణాటకలోని రైతు సంఘాలు ఆందోళన చేపట్టాయి. మొన్నటి వరకు మండ్యకే పరిమితమైన ఆందోళనలు తాజాగా రాష్ట్రమంతటా విస్తరించాయి. కావేరి బేసిన్‌లో ఈ సీజన్‌లో సరైన వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్లన్నీ నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని కన్నడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబరు26న బెంగళూరు బంద్‌కు పిలుపు నిచ్చాయి. మరోవైపు తమకు అవసరమైన నీటిని విడుదల చేసి తమ పం టలను రక్షించాలంటూ తమిళనాడు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

# కావేరి వివాదం: రేపు బెంగళూరు బంద్



**బెంగుళూరు, సెప్టెంబరు 25:** కర్ణాటక, తమిళనాడు మధ్య మరోసారి కావేరీ జల వివాదం రాజుకుంటోంది. నీటి విడుదలకు అనుకూలంగా, వ్యతిరేకంగా ఇరు రాష్ట్రాలకు చెందిన రైతులు ధర్నాలు, నిరసనలు చేపడుతున్నారు. నీటి పంచాయతీ సుప్రీంకోర్టుకు చేరింది. తమిళనాడుకు 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కావేరి బోర్డు ఆదేశించింది. దీనిపై కన్నడిగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడుకు నీరు విడుదల చేయవద్దని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రైతులు నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ది కావేరీ వాటర్ మెనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలకు వ్యతిరేకంగా కన్నడ అనుకూల సంస్థలు సెప్టెంబరు 26న బెంగళూరు బంద్‌కు పిలుపునిచ్చాయి. మరో 15 రోజులపాటు 5,000 క్యూసెక్కుల చొప్పున నీటిని కావేరీ బేసిన్ నుంచి తమిళనాడుకు విడుదల చేయాలంటూ ఇచ్చిన ఆదేశాలపై ఈ నెల 26న నిర్ణయం తీసుకుంటామని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో కన్నడ అనుకూల సంఘాలు, సంస్థలు బంద్‌ను చేపడుతున్నాయి. కర్ణాటక ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయనున్నాయి. రాజధాని బెంగుళూరుతో పాటు కర్ణాటక వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. దీనిపై ఆయా సంఘాలు తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నాయి. కర్ణాటక వాటర్ కన్జర్వేషన్ కమిటీ ప్రెసిడెంట్ కురుబుర్ శంతకుమార్ ఆధ్వర్యంలో ఈ బంద్ జరుగుతోంది. స్కూళ్లు, కాలేజీలు, ఐటి కంపెనీలు, ఫిల్మ్ చాంబర్ బంద్‌కు మద్దతుగా 26న సెలవు ప్రకటించాలని కోరారు. టౌన్‌హాల్ నుంచి ఎస్బీ ఎం సర్కిల్ వరకూ భారీ ప్రదర్శన చేపట్టనున్నారు. ఈ బంద్‌కు బిజెపి, జెడిఎస్, ఆమ్ ఆద్మీ పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఓలా ఊబర్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ కూడా అనుకూల నిర్ణయం తీసుకుంది. దీంతో విమానాశ్రయ క్యాబ్ సేవలపై ప్రభావం పడనుంది. బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్, కర్ణాటక స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సైతం బంద్‌కు మద్దతు పలికాయి. బంద్‌కు కర్ణాటక ఫిల్మ్ ఇండస్ట్రీ సంఘీభావం ప్రకటించింది. అయితే, ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్స్, మెడికల్ షాపులు, అత్యవసర సర్వీసులు, ప్రభుత్వ కార్యాలయాలు, మెట్రో సర్వీసులు యధావిధిగా నడుస్తాయి. ప్రైవేట్ పాఠశాలలు సైతం తెరుచుకోకున్నాయి. బంద్‌కు సంఘీభావంగా విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరిస్తారని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి తెలిపారు. దుకాణాలు, కమర్షియల్ కాంప్లెక్సులు, పరిశ్రమలు, వీధి వ్యాపారులు, హోటల్స్, రెస్టారెంట్లు, థియేటర్లు, మాల్స్, మల్టీప్లెక్స్‌లు మూసివేస్తారు.

# ఖాకీ దుస్తుల్లో ఎవరొచ్చినా కరిచేలా శునకాలకు ట్రైనింగ్

## తనిఖీల్లో పోలీసులకు భయానక అనుభవం



తిరువనంతపురం, సెప్టెంబరు 25: అనుమానిత డ్రగ్ డీలర్ ఇంట్లో ఆకస్మిక తనిఖీ చేపట్టిన పోలీసులపై ఒక్కసారిగా శునకాలు దాడి చేశాయి. ఖాకీ దుస్తులు ధరించిన వారిని గాయపరిచేలా వాటికి శిక్షణ ఇచ్చినట్లు తెలుసుకుని వారు ఖంగుతిన్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారంతో కేరళలోని కొట్టాయంలో ఓ వ్యక్తి ఇంట్లో పోలీసులు ఆకస్మికతనిఖీలు చేపట్టారు. ఆ బృందంలో ఘటనా స్థలానికి సమీపంలోని పోలీసు స్టేషన్‌కు చెందిన సిబ్బంది కూడా ఉన్నారు. సోదాల నిమిత్తం ఇంట్లోకి వెళ్లిన వారిపైకి ఒక్కసారిగా శునకాలు దూసుకెళ్లాయి. అనుమానిత డ్రగ్ డీలర్ ఇంట్లో అన్ని కుక్కలు ఉంటాయని ఊహించలేదు.అవి హింసాత్మకంగా ప్రవర్తిస్తాయని అనుకోలేదు. దాంతో మేం సరిగా సోదాలు చేయలేకపోయాం అని కొట్టాయం ఎస్పీ వెల్లడించారు. అలాగే అధికారులు కుక్కల దాడి నుంచి తమనుతాము రక్షించుకునే సమయంలో నిందితులు చక్కా జారుకున్నారని తెలుస్తోంది. అదృష్టవశాత్తూఏ ఒక్క అధికారి కూడా గాయపడలేదని ఎస్పీ తెలిపారు. అలాగే ఘటనా స్థలం నుంచి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేగా కుండా నిందితుడి గురించి కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. ప్రాథమిక సమాచారం మేరకు నిందితుడు అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అతడు ఒక డాగ్ ట్రైనర్‌గా చెలామణి అవుతున్నాడు. ఖాకీ దుస్తులు ధరించిన వారిని కరిచేలా కుక్కలకు ట్రైనిం గ్ ఇచ్చాడు. అంతకు ముందు శునకాలను అదుపు చేయడం ఎలా? వంటి విషయాల గురించి విశ్రాంత బిఎస్‌ఎఫ్ అధి కారి వద్ద శిక్షణ పొం దాడు. అయితే ప్రత్యేకం గా ఖాకీ దుస్తులు ధరిం చిన వారిని గాయపర చడం గురించి ప్రశ్నలు అడగడంతో అతడిని గెంటేశారు. కానీ ప్రస్తుతం ఉంటున్న ఇంట్లో డాగ్ ట్రైనర్‌గా అందరికీ పరిచయం కావడంతో ఆ ప్రాంతవాసులు అతడింట్లో శునకాలను వదిలివెళ్లేవారు. అందుకోసం ఒక్కో శునకానికి రోజుకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లిస్తున్నారు అని ఎస్పీ తెలిపారు. అలాగే ఘటన సమయంలో అతడి వద్ద 13 శునకాలు ఉన్నా యని, వాటిని యజమానులకు అప్పగించామని వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ డ్రగ్ రాకెట్ వెనుక ఎవరెవరు ఉన్నారో గుర్తించనున్నామని చెప్పారు.

# బిలాస్‌పూర్, రాయ్‌పూర్ ట్రైన్‌లో ప్రయాణించిన రాహుల్‌గాంధీ



**రాయ్‌పూర్, సెప్టెంబరు25:** మొన్నటికి మొన్న రైల్వే హమాలీ అవతారం ఎత్తిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తాజాగా సాధారణ వ్యక్తిలా ట్రైన్‌లో ప్రయాణించారు. పార్టీ నేతలతో కలిసి ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి రాయ్‌పూర్ వరకు ఇంటర్ సిటీ రైల్లో ప్రయాణం చేశారు. తోటి ప్రయాణికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు రాహుల్‌తో ఫొటోలు దిగేందుకు, ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు ఆసక్తి కనబరిచారు. అంతకుముందు ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన గృహ నిర్మాణాలకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ కుల గణన నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గడిచిన కొన్ని నెలల్లో రాష్ట్రంలో 2,600 రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. సమావేశం అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు కుమారి సెల్జా కలిసి రైల్లో ప్రయాణించారు.ఇందుకు సంబంధించిన చిత్రాలను కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పంచుకుంది.

# మరో మహమ్మారి ముప్పు: బ్రిటన్ శాస్త్రవేత్తలు



**లండన్, సెప్టెంబరు 25:** ప్రపంచానికి డిసీజ్ ఎక్స్ రూపంలో మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందని ఆరోగ్యరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి తరహాలో డిసీజ్ ఎక్స్ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిపై ప్రభావం చూపిస్తుందని బ్రిటన్ వ్యాక్సిన్ టాస్క్‌ఫోర్స్‌కు నాయకత్వం వహిస్తున్న డేమ్ కేట్ బింగ్‌హామ్ డేస్పోరని డైలీ మెయిల్ తన కథనంలో పేర్కొంది. కరోనా మహమ్మారి కంటే డిసీజ్ ఎక్స్ ప్రజలపై ఏడు రెట్లు అధిక ప్రభావం చూపిస్తుందని ఆమె వెల్లడించారు. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా మరో కొత్త మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎంతో కాలంగా సూచిస్తూనే ఉంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వైరస్‌లు వేగంగా రూపాంతరం చెందుతున్నాయి. వాటన్నింటినీ మానవాళికి ముప్పుగా భావించలేం. కానీ వాటిలో కొన్ని మనుషులపై తీవ్ర ప్రభావం చూపించవచ్చు. వేలకొద్దీ వైరస్‌లు ఉన్న 25 వైరస్ కుటుంబాలను శాస్త్రవేత్తలు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. వాటిలో ఏదైనా వైరస్ మహమ్మారిగా రూపాంతరం చెందవచ్చు. అయితే జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వైరస్‌లు ఈ జాబితాలోలేవు. కరోనా మహమ్మారి సోకిన వారిలో ఎక్కువ మంది వైరస్ బారి నుంచి బయటపడగలిగారు. కానీ డిసీజ్ ఎక్స్ మాత్రం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మందిపై ప్రభావం చూపిస్తుంది అని డేమ్ కేట్ అభిప్రాయపడ్డారు. డిసీజ్ ఎక్స్‌ను ఎదుర్కొనేందుకు బ్రిటన్ శాస్త్రవేత్తలు ఇప్పటికే వ్యాక్సిన్ అభివృద్ధి చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. సుమారు 200మంది శాస్త్రవేత్తలు విల్ట్‌షైర్‌లోని పోర్టన్ డౌన్ లేబొరేటరీలో జంతువుల నుంచి మనుషులకు వేగంగా వ్యాపించే వైరస్‌లను అడ్డుకునేందుకు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది.



# ఒడెస్సా పోర్టులో రష్యా భారీ విధ్వంసం!

**కీవ్, సెప్టెంబరు 25:** ఉక్రెయిన్‌కు ఉన్న ఏకైక ప్రధాన పోర్టు అయిన ఒడెస్సాపై రష్యా విరుచుకుపడింది. ఈ దాడిలో పోర్టు, ధాన్యం నిల్వ గోదాములు, ఓ హోటల్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. రష్యా ఆధీనంలోని క్రిమియా నౌకాదళ స్థావరం ప్రధాన కార్యాలయంపై ఉక్రెయిన్ క్షిపణి దాడి చేసిన కొన్ని రోజుల్లోనే ఇది చోటు చేసుకోవడం గమనార్హం. మొత్తం 12 కల్బిర్ క్షిపణులు, 19 డ్రోన్లు, రెండు ఒనెక్స్ సూపర్ సోనిక్ క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో కల్బిర్ క్షిపణులను సబ్‌మెరైన్లు, నౌకలపై నుంచి ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. వీటిల్లో అత్యధిక శాతాన్ని తాము కూల్చివేశామని కీవ్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ దాడిలో ఒడెస్సా నౌకాశ్రయంలోని ఆహార ధాన్యాల గోదావులు, ఇతర పోర్టు మౌలిక వసతులు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. ధాన్యపు ఒప్పందం అమలుకు అవసరమైన పరికరాలు, ప్రదేశాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా ఒనెక్స్ క్షిపణులు పోర్టును బాగా దెబ్బతీసినట్లు సమాచారం. కాకపోతే ప్రాణనష్టం నుంచి ఉక్రెయిన్ తప్పించుకొంది. ఈ దాడుల్లో ఓ హోటల్ కూడా తీవ్రంగా దెబ్బతింది. నల్లసముద్రంలోని అంతర్జాతీయ జలాలు కాకుండా పొరుగు దేశాల జలాల్లో నుంచి మాత్రమే ధాన్యం రవాణా చేసేలా మార్గాలను ఉక్రెయిన్ ప్రస్తుతం పరీక్షిస్తోంది. ఇందుకోసం నాటో సభ్యదేశాలైన బల్గేరియా, రొమానియా తీరాలను వాడుకుంటోంది. ఈ మార్గంలో రవాణా చేసిన తొలి రెండు షిప్‌మెంట్‌లు తాజాగా తుర్కియే చేరుకొన్నాయి. ప్రపంచ ఆహార సరఫరా వ్యవస్థల్లో ఉక్రెయిన్, రష్యా రెండూ కీలకమైనవే. మరోవైపు ఉక్రెయిన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను తాము కూల్చేసినట్లు రష్యా ప్రకటించింది. వీటిల్లో కొన్ని క్రిమియా దిశగా దూసుకొచ్చాయని పేర్కొంది.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం: చైనా రాయబారి



**బీజింగ్, సెప్టెంబరకు 25:** ఆసియా క్రీడల్లో భాగంగా కొందరు భారత్ ఆటగాళ్లకు చైనా వీసాలతో పాటు అక్రిడిటేషన్ నిరాకరించడంపై ఇరుదేశాల మధ్య మరోసారి వివాదం మొదలైంది. దీనిపై భారత్ నిరసన తెలియచేసింది. చైనా ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యలకు పాల్పడిందని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాలపై కోల్‌కతాలోని చైనా రాయబారి ఝూ లియూ ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్-చైనాల మధ్య సంబంధాలు స్థిరంగా ఉన్నాయని అన్నారు.ముఖ్యమైన అంశాలపై ఇరుదేశాల నాయకులు చర్చించి ఏకాభిప్రా యాన్ని అమలు చేసేందుకు, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరి చేందుకే, సుస్థిర అభివృద్ధి భాగస్వామ్యానికి భారత్‌తో చర్చలకు చైనా సుముఖంగా ఉంది. ప్రపంచ అభివృద్ధి, శాంతి కోసం భారత్ సహా పొరుగు దేశాలతో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధం. ఈ భాగస్వామ్యం భారత్-చైనా ప్రజలతో పాటు ప్రపంచానికి మేలు చేకూరుస్తుంది' అని కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో లియూ వెల్లడించారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులకు వీసా తిర స్కరణ గురించి మాట్లాడుతూ, ఇది ద్వైపాక్షిక సమస్య. ఆసియా క్రీడలు మన అందరి కోసం..మనమంతా ఓ కుటుంబం. ఈ అంశంపై వారు చైనా రాయ బార కార్యాలయాన్ని సంప్రదించాలి' అని లియూ తెలిపారు.

# కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదికి..లష్కరేతో సంబంధాలు?



**ఒట్టావా, సెప్టెంబరు 25:** ఖలిస్థానీ అంశంతో భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దీప్ దల్లాకు లష్కరే తోయిబా ఉగ్ర ముఠాతో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌లో ఉన్న హిందూ నేతలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరపాలని అర్ష్‌దీప్ కుట్రలు పన్నుతున్నాడని ఢిల్లీ పోలీసులు గుర్తించినట్లు పలు కథనాలు వెలువడ్డాయి. ఇద్దరు అనుమానిత ఉగ్రవాదుల కోసం ఢిల్లీ పోలీసులు చేపట్టిన దర్యాప్తులో భాగంగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ యేడాది జనవరిలో ఢిల్లీలోని జహాంగిర్‌పురిలో ఆయుధాలు లభ్యమయ్యాయి. అనంతరం తనిఖీలు చేపట్టిన పోలీసులు ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను అరెస్టుచేశారు. వారిని విచారించిన పోలీసులు ఇటీవల కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడ్డాయని పోలీసులు ఆ ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్లు సమాచారం. అరెస్టయిన అనుమానిత ఉగ్రవాదుల్లో ఒకడు, తాను అర్ష్‌దీప్ దల్లాతో టచ్‌లో ఉన్నట్లు అంగీకరించినట్లు తెలిసింది. పంజాబ్‌లో ఉగ్ర కార్యకలాపాలకు సిద్ధమవ్వాలని దల్లా, తనకు సూచించాడని విచారణలో చెప్పినట్లు పోలీసులు తమ ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.

# టిడిపి అంటే ఒక కుటుంబం.. కార్యకర్తలు మా బిడ్డలు

## పార్టీ జెండా రెపరెపలాడటం కోసం కార్యకర్తలు లాఠీ దెబ్బలు తింటున్నారు

## చంద్రబాబు స్ట్రాంగ్ పర్సన్.. ఆయన్ను మానసిక క్షోభకు గురిచేయలేరు: నారా భువనేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** టిడీపీ అంటే ఒక కుటుంబమని, కార్యకర్తలు మా బిడ్డల్లాంటి వారని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. టిడిపి జెండా రెపరెపలాడటం కోసం కార్యకర్తలు లాఠీ దెబ్బలు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుపై నిరసనల్లో పాల్గొన్న మహిళల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే రాష్ట్రంలో ఎలాంటి నాయకత్వం ఉందో అర్థం అవుతోందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న శాంతియుత నిరసనలను సైతం అనుమతించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న అణచివేతధోరణిని భువనేశ్వరి తీవ్రంగా తప్పుబట్టారు. కార్యకర్తలు మా బిడ్డలతో సమానం. ఆ బిడ్డలు తల్లిదండ్రుల కోసం నేడు హింసకు గురవుతున్నారని, అక్రమ కేసులకు గురై జైలుకు వెళ్తున్నారని బాధను వ్యక్తం చేశారు. పార్టీ జెండా రెపరెపలాడాలని వారి జీవితాలనే ఫణంగా పెట్టారని, మహిళలు అన్న సంగతికూడా మర్చిపోయి పోలీసులు ఇష్టానుసరంగా లాగిపడేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నేటి లీడర్ షిప్ ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆ ఘటనలే నిదర్శనమన్నారు. పోలీసులు ఏం చేసినా తమ బిడ్డలు బెదరరని, టిడిపి కుటుంబానికి పెద్ద అయిన చంద్రబాబు కోసం బిడ్డల్లాంటి కార్యకర్తలు నిరాహారదీక్ష చేస్తుంటే లాఠీలతో కొట్టడం బాధాకరమన్నారు.

**చిల్లర పనులతో చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేయలేరు:** చిల్లర పనులతో చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేయలేరని, తప్పుడు కేసులతో చంద్రబాబును జైల్లో పెట్టిన ప్రభుత్వం ఆయన భోజనం చేసేందుకు కనీసం టేబుల్ కూడా సమకూర్చలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అడ్వకేట్ లెటర్ పెట్టిన తర్వాత మాత్రమే ఆయనకు టేబుల్ ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇలాంటి చిల్లర ఆలోచనలతో చంద్రబాబును ఎవరూ మానసిక క్షోభకు గురిచేయలేరని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ధైర్యంగా, ఆత్మస్థైర్యంతో ఉన్నారన్నారు.

# వైభవోపేతం..కాణిపాకం రథోత్సవం

## పోటెత్తిన భక్తజనం




కాణిపాకంలో సోమవారం జరిగిన రథోత్సవం, సర్వాలాంకృతులైన స్వామి, అమ్మవార్లు

**కాణిపాకం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి రథోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈమేరకు వేకువజామున దేవస్థానం వారిచే అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరంఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయంనుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్టించి శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు, అశేషంగా తరలివచ్చిన భక్తజనం గణేష్ నామస్మరణల నడుమ కొంత దూరం లాగి వదిలిపెట్టారు. ఈసందర్భంగా రథంపై భక్తులు బొరుగులు, మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులను తీర్చుకున్నారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటలకు వర్షపు జల్లులు కురుస్తున్నా ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పదాతిదళాలు, విచిత్ర వేషదారణలు, కోలాటాలు, చెక్కభజనలు, లంబాడి నృత్యాలు, పొడుగరి మనుషుల వేషధారణలు, పిల్లనగ్రోవి వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు భక్తుల గణేష్ నామస్మరణలు మిన్నంటుతుండగా స్వామివారు రథంపై కాణిపాకం పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పురవీధులన్ని కిక్కిరిశాయి. రథోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులచే ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతికకార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. అలాగే రథోత్సవం సందర్భంగా ప్రధాన ఆలయాన్ని వివిధ రకాల స్వదేశీ,విదేశీ జాతి పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి, రూరల్‌వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఇఇ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి,రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, రంగస్వామి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు,సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి,ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్సవ ఉభయదారులు భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఉగ్రవాది..ధనపిశాచి అంశంపై వాయిదా తీర్మానానికి టిడిపి సభ్యుల పట్టు




మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో మాక్ అసెంబ్లీ నిర్వహించిన టిడిపి నేతలు, జగన్ అవినీతిని వివరిస్తున్న నిమ్మల రామానాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి నేతలు సోమవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్థిక ఉగ్రవాది ధన పిశాచి' అంశంపై వాయిదా తీర్మానాన్ని టిడిపి సభ్యులు ప్రవేశపెట్టారు. మాక్ అసెంబ్లీలో జగన్‌రెడ్డి అవినీతి, దోపిడిని సుస్పష్టంగా ఆధారాలతోసహా టిడిపి సభ్యులకు, మీడియాకు టిడిపి ఎమ్మెల్యే , టిడిఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు వివరించారు.

**రూ.3,30,500 కోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన ధన పిశాచి జగన్:** 16నెలల జైలు జీవితం . 38 క్రిమినల్ కేసులు, 54 డిశ్చార్జి పిటిషన్లు, 158 స్టేలు, లెక్కకు మించిన ఐపిసి సెక్షన్లు, మొన్ననే పూర్తయిన పదేళ్ల బెయిల్ కాలం.,. ఇదీ జగన్‌రెడ్డి సచ్ఛీలత అని తెలిపారు. తన అవినీతి , దోపిడీని ప్రశ్నిస్తూ ప్రభుత్వదుర్మార్గాలు ఎదిరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొసుకొస్తున్నారనే అక్కసుతో కుట్రలు.. కుతంత్రాలతోనే జగన్‌రెడ్డి ఏ తప్పూ చేయని చంద్రబాబుని అన్యాయంగా కటకటాలపాలు చేశారన్నారు. ప్రజలారా వాస్తవం తెలుసుకోండి..జగన్‌రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకలించే ప్రజానాయకుడిని ఆదరించండి అని కోరారు. ఉమ్మడి రాష్ట్రానికి క్విడ్ ప్రోకో , షెల్ కంపెనీలు, మనీ ల్యాండరింగ్, ఇన్‌సైడ్ ట్రేడింగ్ వంటి పదాలను ..వారి తీరుతెన్నులను పరిచయం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని పేర్కొన్నారు. వాటిద్వారా నాడు తండ్రి అధికారాంతో వేల కోట్లు కొట్టేసింది చాలక, ఈ నాలుగేళ్లలో ప్రజలను పీడిస్తూ, రాష్ట్రాన్ని లూఠీచేసి లక్షల కోట్లు సంపాదించారని నిమ్మల రామానాయుడు తెలిపారు. అలాంటి వ్యక్తి ఈ రోజు అవినీతిపై సుభాషితాలు చెప్పటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు.

**రామానాయుడు మాక్ అసెంబ్లీలో వివరించిన అంశాలు** .. ఆయన మాటల్లోనే..టిడిపి అధినేత చంద్రబాబు రాజకీయ చరిత్ర మొత్తం తెరిచిన పుస్తకం అని అన్నారు. అలాంటి వ్యక్తిపై జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నపుడు 26 హౌస్ కమిటీలు వేసి ఏమీ తేల్చలేకపోయారన్నారు. వాటన్నింటిని విచారణలో కడిగిన ముత్యంలా చంద్రబాబు ఆనాడు బయటపడ్డారని అన్నారు. తర్వాత జగన్‌రెడ్డి తల్లి విజయమ్మ గారు చంద్రబాబు అవినీతి చేశారని, న్యాయస్థానాల్లో పిటిషన్లువేసి, ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవటంతో చివరకు తన పిటిషన్లు తానే వెనక్కి తీసుకున్నారని అన్నారు. అదీ చంద్రబాబు నాయుడి నీతి, నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనాలు అని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు వ్యక్తిగతం అలా ఉంటే.. సిఎం జగన్‌రెడ్డి అవినీతి దోపిడీఎలా మొదలై. ఎలా కొనసాగి , నేడు ఎలా పతాక స్థాయికి చేరిందో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ అర్థమయ్యేలా వివరిస్తానని అన్నారు. ఆర్థిక ఉగ్రవాది అయిన జగన్‌రెడ్డి ధనపిశాచిగా మారారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జగన్‌రెడ్డి అతని కుటుంబం అపర కుబేరులుగా ఎదిగిన తీరు.. ఆర్థిక ఉగ్రవాది అయిన **జగన్‌రెడ్డి ధన పిశాచిగా మారిన వైనం..** 2000 సంవత్సరంలో జగన్‌రెడ్డి,ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి , జగన్‌మోహన్‌రెడ్డి బంజారా హిల్స్ రోడ్ నెం.2లో తమకున్న 2075గజాల చిన్న ఇల్లు అమ్ముకోవటానికి అనుమతి నివ్వాలని 2000లో నాటి ప్రభుత్వాన్ని కోరారని తెలిపారు. జగన్‌రెడ్డిపాలన అవినీతిమయం అయ్యిందన్నారు.

**అవినీతిలో కాదు.. నేరచరిత్రలోనూ జగన్‌దే అగ్రస్థానం** తనపై 38 క్రిమినల్ కేసులున్నాయని, స్వయంగా జగన్‌రెడ్డి 2019లో వేసిన తన ఎన్నికల అఫిడవిట్‌లో చెప్పారన్నారు.ఆ కేసులు నిమిత్తం 54 డిశ్చార్జ్ పిటిషన్లు వేశారన్నారు. సదరు కేసుల్లో ఇప్పటి వరకు న్యాయస్థానాల నుంచి ఆయన తెచ్చుకున్న స్టేలు 158 అని తెలిపారు.. ఇక జగన్‌రెడ్డిపై నమోదైన ఐపిసి సెక్షన్ల జాబితా కొండవీటి చాంతాడునే మించిపోతుందని అన్నారు. ఇండియన్ పీనల్ కోడ్‌లోఎన్ని సెక్షన్లు ఉన్నాయో . అన్నీ ఆయనపై ఉన్నాయని తెలిపారు.. మొన్ననే ఆయన తన పార్టీ శ్రేణులతో కలిసి పదవ బెయిల్ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారని అన్నారు. న్యాయస్థానాల కళ్లుగప్పి పదేళ్లుగా బెయిల్‌పై ఉంటున్న వ్యక్తి జగన్‌రెడ్డి దేశ నేర చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారని చెప్పక తప్పదన్నారు. ఈసందర్భంగా జగన్‌రెడ్డి నేరచరిత్ర,క్రిమినల్ మనస్థత్వంపై ప్రముఖులు,న్యాయస్థానాలుచేసిన వ్యాఖ్యలను వివరించారు.

**అవినీతి పుట్ట-చార్జి షీట్లు:** జగన్‌రెడ్డికి చెందిన రూ.43 వేట్ల కోట్లు ఈడీ జప్తు చేసినపుడు , దానికి సంబంధించి సిబిఐ ఆయనపై 11 చార్జిషీట్లు నమోదు చేసిందన్నారు. ఆ చార్జిషీట్లు అన్నింటిలో జగన్ ఎ1 ముద్దాయిగా ఉన్నారన్నారు.అవన్నీ పరిశీలిస్తే ఆయన అవినీతి పుట్టలు, వాటిలో నుంచి బయటకొచ్చిన వేల కోట్ల కట్టల పాములు కన్పిస్తాయన్నారు. ఈ సందర్భంగా ,,విశాఖపట్నం సహా., దాని చుట్టుపక్కల వారంతా పనికారాని సెంటు భూమి, ఇళ్లపట్టాల పేరుతో ఎందుకూ పనికిరాని సెంట్ల పత్రాలకు ఆయన ఆదేశం వ్యక్తం చేశారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు సోమవారం భక్తి శ్రద్దలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులచే సంకల్పం చేయించారు.ఆలయంలో నిత్యం జరిగే పూజలు,అభిషేకాలు,సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఉత్సవాలు నిర్వహణకు వేదపండితులు,ఆలయ అర్చకులు నిర్ణయించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు.ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అబిషేకాలు నిర్వహించారు.విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు.

కలశ స్థాపన,అభిషేకాలు:శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద అలంకారాలను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి కనబడింది.పవిత్రోత్సవాల సందర్భంగా కలశ స్థాపనను శాస్త్రోక్తంగా ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భరద్వాజమహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపారు.పూజల అనంతరం పునీతమైన కలశం నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు.

**లోక కళ్యాణార్థం:** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక కళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయూరారోగ్యాలతో అష్ట్యైశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్ని హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్దతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరిం చారు.ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు ఛైర్మెన్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రదానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, పౌరోహితులు అర్థగిరిస్వామి,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అర్చకులు శ్రీనివాస గురుకుల్, తేజస్వామి, గోవింద్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓవెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ సూపరిం టెం డెంట్ నాగభూషణం, ఆలయ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నేతలు, బిసి సంఘాల డిమాండ్



సమూవేశంలో అభివాదం చేస్తున్న మధుయాష్కీ, వి.హెచ్, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిథ్యం కల్పించాలని పలువురు వక్తలు కోరారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ..బిసి సంక్షేమసంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బిసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు కుందారం గణేష్‌చారి అధ్యక్షతన లక్డీకపూల్‌లోని ఒప్రైవేట్ హోటల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. దీనికి టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహారాజ్ ,మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్యతోపాటు పలువురు బిసిసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓబిసిల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మొన్న జరిగిన సిడబ్ల్యూసి సమావేశాల్లో రాహుల్‌గాంధీతో బిసిసంఘాల సమావేశం జరగాల్సి ఉన్నా అనివర్య కారణాల వల్ల అధి జరగలేదని త్వరలో బిసి సంఘాల నాయకులందరినీ తీసుకెళ్ళి రాహుల్‌గాంధీతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ ఎంపి వి.హెచ్ మాట్లాడుతూ మహిళ బిల్లు మంచిదేనని ..కానీ బిసి మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ మొదటివారంలో 10వేలమంది మహిళలతో జంగ్‌సైరెన్‌సభ నిర్వహిస్తామన్నారు. ప్రధాని మోదీకి వినపడేలా కోటిమంది మహిళలతో లేఖలు రాస్తామన్నారు. కేంద్రం తెచ్చిన మహిళా బిల్లు నారీ వందన్ కాదని ..నారీ వంచన్ బిల్లు అని ఆరోపించారు.

తెలంగాణ వచ్చిందే సబ్బండ కులాల పోరాటంతో అని ఏపార్టీ బిసి సిఎంను ప్రకటించిన పార్టీకే మద్దతు ఉంటుందని లేదంటే కొత్తపార్టీ వస్తుందని జాజుల స్పష్టం చేశారు.

అగ్రవర్ణాల మహిళలే రాజకీయంగా ఎదగాలని మహిళా బిల్లు తెచ్చారని ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధ్ మహారాజ్ ఆరోపించారు.

ఈకార్యక్రమంలో ఎంబిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, నాయకుల ఇందిరా శోభన్, బాలలక్ష్మీ, మణిమంజరి, విక్రంగౌడ్, కనకాల శ్యాం కురుమ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమంపై శ్రద్ధ

## వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత శ్రద్దతో పనిచేస్తోందని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు.గ్రామీణ వ్యవసాయరంగంలో రైతుభరోసా కేంద్రాల ద్వారా విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చారన్నారు.సోమవారం ఆయన శాసనసభలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం జగన్ సిద్ధాంతం అన్నారు,.రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి పంటల వ్యవసాయ ఉత్పత్తి వరకు ప్రభుత్వం అన్ని సేవలు అందిస్తోందన్నారు. కోవిడ్ సంక్షోభంలోను మా ప్రభుత్వం రైతులను ఆదుకుంది.,రైతు సంకేమం కోసం ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తోందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్నారు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు.,రైతులకు సహకారంఅందించే విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుందన్నారు.వ్యవసాయం రాష్ట్రానికి కీలక ఆర్థికవ్యవస్థ అన్నారు,రైతులకు రైతు భరోసా కింద ఏటా మూడు విడుతలుగా పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు.

# భక్తులు సంయమనంతో చక్రస్నానం ఆచరించాలి: టిటిడి ఇఓ ఎవి ధర్మారెడ్డి

**తిరుమల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం జరగనున్న చక్రస్నానం భక్తులు సంయమనంతో వ్యవహరించి విడతల వారీగా పుణ్యస్నానాలు ఆచరించాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి కోరారు. సోమవారం రాత్రి అశ్వవాహన సేవ సందర్భంగా చక్రస్నానం ఏర్పాట్లను పరిశీలించారు. పుష్కరిణివద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. చక్రస్నానం ప్రభావం రోజంతా ఉంటుందని, తమ వంతు వచ్చేవరకు భక్తులు వేచి ఉండి చక్రస్నానం ఆచరిం చాలని కోరారు. కేరళ నిపుణులు గజరాజులను అదుపు చేసేందుకు వినియోగించే పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్సీల విషయంలో టిఎస్ గవర్నర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయంలో రాష్ట్ర గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు, ఈ నిర్ణయానికి అభినందనలు తెలుపడంతోపాటు ధన్యవాదాలు చెబుతున్నావని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గవర్నర్ కోటా, రాష్ట్రపతి కోటాలు మేధావులకు, విద్యావంతులకు, కవులకు, కళాకారులకు, సామాజిక కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన నామినేటెడ్ పదవులు అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో కూడా అనేక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులకు ఎమ్మెల్సీలుగా నియమించాలని గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపితే గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే. కెసిఆర్ కుటుంబానికి సేవ చేసే వ్యక్తులకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాల్సిన అవసరం లేదన్నారు తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనది, ఆమెకు తెలంగాణ ప్రజలకు తరుపున దన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. కెసిఆర్‌కు అనుకూలంగా ఉంటేనే గవర్నర్‌గా వ్యవహ రించినట్టా? కెసిఆర్ చేస్తున్న తప్పిదాలు పొరపాట్లను ఎత్తిచూపుతూ ధూర్యం నిర్ణం తీసుకుంటే, గవర్నర్‌గా మీకు నచ్చరా? అని ప్రశ్నించారు. గవర్నర్ స్వతంత్రంగా వ్యవహారిస్తారు? ఏ పార్టీతో ఆ పదవికి సంబందం ఉండదు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉండాలని కోరకోవడం సమం జసం కాదు, తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయం సరైన నిర్ణయం అన్నారు.

# పోచంపల్లి చేనేత వస్త్రాలకు దక్కిన అరుదైన గౌరవం

## ● మిసెస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీల్లో

## చేనేత వస్త్రాల్లో ఆకట్టుకున్న ఫైనలిస్టులు



**భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో మాజీ మిస్సెస్ ఇండియా అండ్ ఆసియన్ ఫసిఫిక్ మమతా త్రివేది ఆధ్వర్యంలో ఆదివారంరాత్రి జరిగిన మిసెస్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీలో భాగంగా ఫైనల్‌కు ఎన్నుకోబడిన 34 మంది అభ్యర్థులు పోచంపల్లి చేనేత వస్త్రాల ప్రచారంలో భాగంగా ఫైనలిస్టులందరూ చేనేత వస్త్రాలను ధరించి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ ఇక్కత్ వస్త్రాలలో ఫైనల్ ఇక్కత్ వస్త్రాలను ధరించి ప్రేక్షకులను అలరించారు.

ఈ సందర్భంగా మమతా త్రివేది మాట్లాడుతూ .. పోచంపల్లి చేనేత వస్త్ర కళ ఎంతో అద్భుతంగా ఉంటుందని, ఇక్కడ ప్రాంతాన్ని సందర్శించిన తరువాత కార్మికులు చేనేత వస్త్రాల కోసం కష్టపడుతున్న వారికి రావాల్సిన గుర్తింపు రావడంలేదని, ఇది గమనించిన తరువాత కార్మికులకు మా వంతు సహాయం కోసం వస్త్రాల ప్రచారంతోపాటు ఆదరణ లభించే విధంగా వస్త్రాలకు ప్రచారమే లక్ష్యంగా ఇక్కడ అభ్యర్థులు ధరించి ప్రదర్శన నిర్వహించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తెచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.అనంతరం టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్ చేనేత వస్త్రంపై రూపొందించిన జి-20 లోగోను ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, ఉపాధ్యక్షుడు బోగ విష్ణు, కోశాధికారి ముసుకూరి నరసింహ, సభ్యులు సీత లక్ష్మణ్, గంజి బాలరాజ్, సీత భవాని, గుండు ఉప్పలయ్య, తాటి గిరిబాబు, తదితరులు ఉన్నారు.

# నూతన కెవైసి నిబంధనలతో తెలంగాణ పౌరులకు నష్టం

- ప్రవాస తెలంగాణీయుల ప్రయోజనాల రక్షణకు నిబంధనలను పునఃసమీక్షించండి
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు మంత్రి గంగుల కమలాకర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఆహార భద్రత కార్డుల్లో కెవైసి నిబంధనల కారణంగా తెలంగాణ పౌరులు వారి ప్రయోజనాలు నష్టపోతు న్నారని, ఈ మేరకు వాటిని పరిరక్షిస్తూ కేంద్రం కేవైసి నిబంధనలను పునః సమీక్షించాలని కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌ను రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌కోరారు. ఈ మేరకు ఒక లేఖ రాసారు. కొత్త నిబంధనల కారణంగా ప్రజల్లో తీవ్రఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. అయితే దేశం మొత్తం పరిస్థితులకు తెలంగాణ పరిస్థితులకు గల వైవిధ్యం విభిన్నమైంది. పెద్ద సంఖ్యలో గల్ఫ్, ఇతర దేశాలతో పాటు దేశంలో ముంబాయి, భీవండి తదితర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వేలాది మంది వసలు పోయిబతికే దౌర్భాగ్య పరిస్థితులు తలెత్తాయన్నారు. ఈ దుస్థితిని రూపుమాపడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో సుదీర్ఘ పోరాటం చేసిన తెలంగాణాను సాధించుకున్నామని లేఖలో పేర్కొన్నారు.

సాధించిన తెలంగాణాను దేశంలోనే అన్ని రంగాల్లో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుకుంటున్నాము. ఇప్పటికే సాగునీరు, తాగునీరు, పరిశ్రమల ఏర్పాటు తదితర కీలక రంగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించి మౌళిక వసతులతో సహా అన్ని రంగాల్లో దేశానికి మార్గనిర్దేశకత్వం వహిస్తున్నామన్నారు. ఈ కృషితో ప్రస్తుతం వలసలను అరికట్టడంతో పాటు గతంలో వలసపోయిన తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున తిరిగి స్వరాష్ట్రం రావడానికి ప్రోత్స హమిస్తున్నామన్నారు.

అయితే దశాబ్దాల వందత్వాన్ని కేవలం తొమ్మిదేళ్ల స్వల్ప సమయంలో పూర్తిగా రూపుమాపడం ఎంతటి కష్టసాధ్యమో పాలకులుగా మీరు తెలియజనికాదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కేవైసి నిబందనల వల్ల ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాలైన కరీంనగర్, నిజామబాద్, ఆదిలాబాద్, మెదక్ తదితర ప్రాంతాల ప్రజలు గల్ఫ్ దేశాలతో పాటు ఇతర చోట్ల, దక్షిణ తెలంగాణ ఉమ్మడి జిల్లాలైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ తదితరన ప్రాంతాల ప్రజలు బొంబాయి తదితర చోట్ల పెద్ద సంఖ్యలో బతుకులు వెల్లదీస్తున్నారన్నారు. వీరి ప్రయోజనాలు కాపాడటానికి నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలు కాపాడటమే ప్రభుత్వాల అంతిమ ప్రయోజనమైనందున ప్రవాస తెలంగాణ ప్రజలు ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు మానవీయ దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖచ్చితంగా పునః సమీక్షించాలంటూ లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుత కేవైసి నిబంధనల వల్ల దూర ప్రాంతాల నుంచి రాలేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ ప్రజనీకం ప్రయోజనాల్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ఖచ్చితంగా కాపడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురికావోద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అదేరీతిలో ప్రజలకు భరోసా కల్పించాలని, ఆహార భద్రత కార్డుల కేవైసి నిబంధనలను పున: సమీక్షించాలన్నారు.

## అసదుద్దీన్ కేరళ నుంచి పోటీ చేస్తాడా?

### పిసిసి మాజీ చీఫ్ వి.హనుమంతరావు సవాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ కేరళలో పోటీ చేస్తారా అని పిసిసి మాజీ చీఫ్ వి.హనుమంతరావు సవాల్ చేశారు. సెక్యులర్ భావ జాలం కలిగిన రాహూల్‌గాంధీ ఎక్కడి నుంచైనా పోటీచేసి గెలిచే అవకాశం వుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నీవొక మతతత్వవాదివి.. ఆయనకు నీకు పోలిక ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. రాహూల్‌గాంధీని హైదరాబాద్‌లో పోటీ చేయమని అసదుద్దీన్ అనడం ఒక డ్రామా అని ఆయన అవహేళన చేశారు. సామాజిక న్యాయం కోసం రాహూల్‌గాంధీ కృషి చేస్తున్నారని ఆయన ఔన్నత్యం ముందు విఛ్చిన్నకారులు తలదించుకోవాలని అన్నారు. భారత్ జోడోయాత్రతో ప్రేమను పంచారని ద్వేషం వద్దని రాహూల్ ప్రజలను చైతన్యం చేస్తూ దేశంలో సంచరించారని గుర్తు చేశారు.

**మోడీ మెప్పు కోసం అసదుద్దీన్ వ్యాఖ్యలు: టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్**

రాహూల్ గాంధీ హైదరాబాద్‌లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నావ్ కానీ ఆయన ఇక్కడ నుంచి పోటీ చేస్తే అసదుద్దీన్ నీకు ఓటమి తప్పదు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ హెచ్చరించారు. సోమవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ గల్లీ కుక్క గల్లీలో మొరిగినట్లు మోదీ మెప్పుకోసం రాహూల్‌ను సవాల్ చేస్తూ వ్యాఖలు చేశారని దుయ్యబట్టారు. బాబ్రీ మసీదు కూల్చినపుడు ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్‌సింగ్ ప్రభుత్వం ఉందని అసద్ గుర్తు చేసుకోవాలని హితవు చెప్పారు. బిజెపి మెప్పుకోసం అసద్ పాకులాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వల్ల మీరు అన్ని రకాల లబ్దిపొందారి ఎత్తిపొడిచారు. రాహూల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రేమను పంచారు ఆయన ముస్లిం ఓట్లు కూడా పొందుతారు. పాతబస్తీ అభివృద్ధికి ముస్లిం అభివృద్ధికి మీరు ఏం చేశారో వివరిస్తారా అని నిరంజన్ నిలదీశారు. అసద్, ఎంఐఎం కాంగ్రెస్‌కు వ్యతిరేకి కావొచ్చు కానీ ముస్లిం ప్రజలు మాత్రం కాంగ్రెస్, ఇందిరా, రాజీవ్ రాహూల్ సోనియా అభిమానులు అని అన్నారు.

## జిఓ 142ను రద్దు చేయాలి

### కలెక్టరేట్ల ముందు పోరాట కమిటీ ధర్నాలు

### కలెక్టర్లకు సమ్మె నోటీసుల అందజేత

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలోని జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగులు ధర్నాలు చేశారు. జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ .. రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్‌ల అధ్వర్యంలో ఏర్పడిన జీవో 142 రద్దు పోరాట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసినట్టు పోరాట కమిటీ నాయకులు తెలిపారు. 33 జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసి జిల్లా కలెక్టర్లకు జీవో 142 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసులను ఇచ్చినట్టు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగిన ధర్నా కార్యక్రమాల్లో స్టీరింగ్ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, యాద నాయక్, శ్యాంసుందర్, వెంకటేశ్వర రెడ్డి, నెహ్రూచంద్, రాబర్ట్ బ్రూస్ తదితరులు పాల్గొన్నారు. వైద్య, ఆరోగ్య రంగానికి గొడ్డలిపెట్టులాంటి జీవో 142ను వెంటనే రద్దు చేయాలని పోరాట కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవ వనరుల హేతుబద్దీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలన్నారు. కానీ ప్రభుత్వం ఈ జీవోలో అలా చేయలేదని మండిపడ్డారు. ఈ జీవో అమలైతే వైద్య ఆరోగ్య శాఖలో 4వేల పోస్టులు రద్దయ్యే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా వెంటనే జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగంలో అపారమైన అనుభవం ఉన్న క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి నుంచి వివరాలను తీసుకోకుండానే జీవోను రూపొందించారని తెలిపారు. ప్రజలకు, వైద్యులకు ఇబ్బందికరంగా ఉన్న జీవో 142ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇండియన్ మోటోజిపి విన్నర్‌గా మార్కో బెజ్జెకి

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** భారత్‌లో తొలిసారిగా జరిగిన ఆరంభ ఎడిషన్ ఇండియన్ ఆయిల్ -మోటొ జిపి ఇండియన్ గ్రాండ్ ప్రీ రేస్‌లో మూని విఆర్ 46 దూకాటి రేసింగ్ జట్టు రైడర్ మూర్కో బెజ్జెకి (ఇటలీ) ఛాంపియన్‌గా నిలిచాడు. గ్రేటర్ నోయిడాలోని బుద్ద్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన రేసులో బెజ్జెకి అందరికంటే వేగంగా 13ల్యాప్‌లను 36నిమిషాల 59.157 సెకన్లలో పూర్తిచేసి టైటిల్ గెలుచుకున్నాడు. ఆరంభం నుంచి ప్రమాక్ దుకాటి టీమ్‌రైడర్ జార్జ్ మార్టిన్ (స్పెయిన్) తో నుంచి అతనికి గట్టిపోటీ ఎదురైంది. చివరకు మార్కోనే టైటిల్‌గెలుచుకున్నాడు. జార్జ్‌మార్టిన్ రెండోస్థానం సాధించగా ..మెన్‌స్టర్ యమహాకు చెందిన ఫ్రాన్స్ రైడర్ ఫాబియో క్వార్టారరో మూడోస్థానం సొంతం చేసుకున్నాడు. ఈసీజన్ ఛాంపియన్‌సిప్ లిడర్ ప్రాన్సె స్కో బగ్నాయా మరో ఎనిమిది నెలలు మిగిలి ఉండగా క్రాష్ అయ్యాడు. కాగా ఈవిజయంతో మోటో జిపి రైడర్ల ఛాంపియన్‌షిప్‌లో బెజ్జెకి తన అగ్రస్థానం కైవసం చేసుకున్నాడు. రేసు తర్వాత అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ అతను ఈప్రదేశం, ట్రాక్ తనకు చాలానచ్చిందని తెలిపారు. ఈవిషయాన్ని అభిమానులతో కలిసి పంచుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. వారికి మన మనసులో స్థానం ఉంటుందన్నారు.

## చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లిన ముగ్గురు మహిళలు, బాలుడు మృతి

**మనోహరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లిన ముగ్గురు మహిళలు, ఒక బాలుడు మృతి చెందిన సంఘటన మనోహరాబాద్ మండలం రంగాయపల్లిలోని ఊరచెరువులో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం గ్రామానికి చెందిన చంద్రయ్య కుటుంబం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమీప బంధువులైన అంబర్‌పేట్‌కు చెందిన లక్ష్మి (30), బాలమణి (30), వారి కుమారుడు చరణ్ (8)లు వచ్చారు. చంద్రయ్య కూతురు లావణ్య (19)తో కలిసి ఉదయం ఊరచెరువుకు బట్టలు ఉతకడానికి వెళ్లారు. ఈ క్రమం లో బాలమణి కుమారుడు చరణ్ ప్రమాదశాత్తు చెరువులో పడగా తల్లి బాలమణి కుమా రుని కోసం చెరువులోకి దిగి నీటిలో మునిగింది. ఇది గమనించిన లావణ్య, లక్ష్మి ఒకరి తరువాత ఒకరు చెరువులోదిగి నీటమునిగి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు చెరువు వద్దకు వెళ్లి ముగ్గురు మహిళల మృతదేహాలను వెలికి తీశారు. చరణ్ మృతదేహం కోసం చెరువులో గాలిస్తున్నారు. తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, సిఐ శ్రీధర్, మనోహరాబాద్ ఎస్ కరుణాకర్‌రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పండిట్ దీన్‌దయాళ్ లక్ష్యం అట్టడగువర్గాల అభ్యున్నతే

- ఆయన మరణం ఇంకా మిస్టరీగానే మిగిలిపోయింది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** దేశంలో అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయడం, వారిని వృద్ధిలోకి తీసుకు రావాలన్నదే పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యయ్ లక్ష్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా ఆయనకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాన ఉన్న వ్యక్తులకు, సమాజంలో నిర్లక్ష్యానికి గురైన పేదవాల్లకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని అంత్యోదయ విధానాన్ని రూపొందించిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిస్వార్ధంగా ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. భారతీయ జన సంఘం వ్యవస్థాపనకులు, పండిట్‌మరణం ఇంకా మిస్టరీగానే మిగిలిపోవడం బాధకరం అన్నారు. దేశంలో ప్రజలు, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకస్తానాన్ని సంపాదించిన గొప్ప వ్యక్తి అన్నారు. విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, ఇలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం దీన్ దయాల్ ప్రవచించిన అంత్యోదయ సిద్దాంతాన్ని ఆచరణలో పెడుతూ, వారి ఆశయాలకు పునరంకితమైన పనిచేస్తుందన్నారు. పేద ప్రజలకు మేలు జరిగేలా ఉజ్వల యోజన ద్వారా పేదలకు గ్యాస్, జన్ ధన్ ఖాతాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదవారికి ఇండ్లు, స్వచ్ఛ్ భారత్ మిషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేపడుతుందన్నారు. మారుమూల ప్రాంతాలకు దీన్‌దయాల్ గ్రామ జ్యోతి యోజన ద్వారా ప్రతి గ్రామానికి కరెంటు సరఫరా, ప్రతి ఇంటికి తాగునీటి సదుపాయాన్ని కల్పిస్తూ దేశంలోని ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా సేవలందిస్తోందన్నారు. దీన్‌దయాల్ సిద్దాంతాలకు అనుగుణంగా ఆశయాలకు అనుగుణంగా నరేంద్రమోడి ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి ఆచరణలో చూపెడుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో దీన్ దయాల్ ఆలోచనలకు అనుగుణంగా భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందకెళ్తోందన్నారు. దీన్ దయాల్ ఆశయాలకు అనుగుణంగా, క్రమశిక్షణ గల కార్యకర్తలుగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలమంతా పనిచేస్తామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా, కుటుంబ రాజకీయాలకు తావివ్వకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా ముందుకెళ్తామన్నారు.

## రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణంపై నెలకొన్న ప్రతిష్టంభన

### రెవెన్యూ శాఖ అధికారుల ఎన్నికల విధులతో ముందుకు కదలని భూసేకరణ

### పైపులైన్, విద్యుత్‌లైన్ల తరలింపు ఖర్చు కేంద్రానిదే అంటున్న రాష్ట్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రీజినల్ రింగు రోడ్డు విషయం లో కేంద్ర రాష్ట్ర మధ్య ప్రతిష్ఠంభన నెలకొంది. విద్యుత్, టెలికాం, వాటర్‌పైపులైన్ తరలింపు వ్యయం విషయంలో కేంద్రం, రాష్ట్రం మీదంటే మీదని ఒకరిపై ఒకరు నెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నారు. రీజినల్ రింగ్‌రోడ్డు మార్గంలో విద్యుత్‌వైరు,టెలికాం కేబుళ్ళు, తాగునీటి పైపులైన్లు తరించాల్సి న ఆవశ్యకత ఏర్పడుతున్నది. రీజనల్ రింగురోడ్డు ఉత్తరంవైపు రీజనల్ రింగురోడ్డుతో ధ్వంసమయ్యే మౌళిక వసతులు పునస్థాపితం చేయడానికి సుమారు రూ.190 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని ప్రాథమిక అంచనా ఇంజనీర్లు వేశారు. 158 కిలోమీటర్లు నిడివి కలిగిన ఈ రహదారికోసం 4600 ఎకరాలు సేకరించాల్సి వుంది. రెవెన్యూ అధికారులు ఎన్నికల ప్రక్రియలో చరుకుగా పాల్గొంటుడటంతో ఆశించిన వేగంతో భూసేకరణ పనులు ముందుకు సాగటంలేదు. భూసేకరణ ఒక కొలిక్కి వచ్చేలోగా కేబుళ్ళు,పైపులైన్లు తొలగించి పునస్థాపితం చేయాల్సి న అవసం వుంది. విద్యుత్, టెలికాం కేబుళ్ల పైపులైన్లు తొలగించడం బాధ్యత రాష్ట్రప్రభుత్వం మాత్రమే అని ఖరాఖండిగా కేంద్రం వాదిస్తున్నది. కేంద్రం ఈ బాధ్యత తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అంటున్నది. రహదారిపై ఉన్న విద్యుత్‌వైర్లు, టెలికాం తీగలు,తాగునీటి పైపులైన్లు తరలించే బాధ్యత కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నిబంధలన ప్రకారం రాష్ట్రప్రభుత్వం ఆర్అండ్‌బి శాఖ భరించాల్సి వుంటుంది. అయితే రీజినల్ రింగ్ రోడ్డుకోసం జరిగే భూసేకరణలో 50 శాతం ఖర్చును భరించేందుకు రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే ఒప్పుకొంది. ఇపుడు మౌళిక వసతులు షిఫ్టింగ్ బాధ్యతను స్వీకరించలేమని రాష్ట్రప్రభుత్వం అంటున్నది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇందులో కూడా 50శాతం భారం మోయాలని రాష్ట్రప్రభుత్వంను కోరుతున్నది. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కేంద్ర,రాష్ట్రప్రభుత్వం విద్యుత్ టెలికాం కేబుళ్ల తరలింపు వ్యయంపై చర్చలు అనేక పర్యాయాలు జరిగాయి. అయితే మళ్లీ మరో దఫా చర్చించాలని రెండు ప్రభుత్వాలు నిర్ణయించుకున్నాయి.

## వర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

### విధులు బహిష్కరించిన కాంట్రాక్ట్ అధ్యాపకులు

### తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జెఏసి

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాల యాల్లో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విధులను బహిష్కరించి సమ్మె ప్రారంభించినట్టు జేఏసీ నేతలు తెలిపారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో సోమవారం కాంట్రాక్ట్ అధ్యాపకులు విధులను బహిష్కరించి సమ్మె చేసినట్టు జేఏసీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధన తెలిపారు. గత 143 రోజులుగా వివిధ రూపాల్లో యూనివర్సిటీల్లో నిరసన కార్యక్రమాలను చేశామని అయినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇప్పటికే అనేకసార్లు యూనివర్సిటీ అధికారులను, ప్రభుత్వ అధికారులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు.. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని కూడా కలిసినట్టు వారు తెలిపారు. ఎంత మందిని కలిసి ఎన్ని రకాలుగా అభ్యర్థించినప్పటికీ ఫలితం లేకపోవడంతో సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు సమ్మె చేస్తున్నట్టు జేఏసీ నాయకులు తెలిపారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం

### ప్రతియేటా రూ. 500 కోట్లతో నాణ్యమైన మందులు

### టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యాన్ని తీసుకువచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రు లను మరింత బలో పేతం చేస్తున్నామని ప్రతిసంవత్స రం 500కోట్ల రూపా యలను నాణ్యమైన మందులకు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. ఫార్మా సిస్టులు, నర్సులు అందిస్తున్న సేవలు మరువలేనవని ,వీరిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. సోమ వారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి ఆడిటోరియంలో తెలం గాణ ప్రభుత్వ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫార్మసిస్ట్‌డే వేడుకలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ వంద మల్టీనేషన్ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చు కుందని అన్ని ఆసుపత్రుల్లో మూడు నెలలకు సరిపడ మందులను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఆన్‌లైన్ విధానాన్ని అందబాటులోకి తీసుకువచ్చామని, ఫార్మాసిస్టులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 33జిలాల్లో మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ఆసుపత్రుల సంఖ్య కూడా పెరగుతుందని దీనికి ఫార్మాసిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 824 రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫీవర్ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ కె.శంకర్, అసిస్టెంట్ డ్రగ్ కంట్రోల్ రామకిషన్, ప్రభుత్వ ఫార్మా సిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తిని సుదర్శన్‌గౌడ్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రాబర్ట్ బ్రూస్, ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కిషన్‌రెడ్డి కుట్ర వల్లే ఎమ్మెల్సీ ఫైల్ తిరస్కరణ

### బిజెపికి ఓ న్యాయం.. బిఆర్ఎస్‌కు మరో న్యాయమా?

### బలహీన వర్గాల వారిని అణిచివేసే కుట్ర ఇది

### గవర్నర్ తీరుపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కుట్ర వల్లే ఎమ్మెల్సీ ఫైల్‌ను తెలంగాణ గరవ్నర్ తిరస్కరించారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం పొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులు కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ ఎలాంటి సామాజిక సేవ చేయలేదంటూ వీరు రాజకీయ నాయకులని పేర్కొంటూ గవర్నర్ తిరస్కరించడం ఎంతవరకు సమంజసమని మంత్రి ప్రశ్నించారు. తమిళనాడు బిజెపి అధ్యక్షురాలైన తమిళిసై రాజకీయాల నుంచి నేరుగా గవర్నర్ కాలేదా అని అన్నారు. బిజెపికి ఓ న్యాయం బిఆర్ఎస్ పార్టీకి మరో న్యాయమా అని ఆయన నిలదీశారు. గవర్నర్ చర్య సమాఖ్య స్ఫూర్తికి విఘాతం అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందిన వారిని అణిచివేసే కుట్ర ఇదని పేర్కొన్నారు. ప్రధాని బిసి అయినా బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బిసిలను అణిచివేసేందుకు బిజెపి ఇలాంటి నిర్ణయాలను తీసుకుంటున్నదన్నారు. బిజెపిలోఉండి రాజకీయం చేస్తే మాత్రమే పవిత్రమా? ఇతర పార్టీల వారు రాజకీయాలు చేస్తే అపవిత్రం అయిపోతుందా అని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కక్షపూరితంగా తెలం గాణలోని బడుగు బలహీన వర్గాల వారిని ఎదగనీయకుండా కుట్ర చేస్తున్నారని అందుకే ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్రా సత్యనారాయణ, ఎంబసి అయిన దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను గవర్నర్‌కు చెప్పి నిలుపుదల చేయించారని విమర్శించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం దేశంలో 58 శాతం ఉన్న బిసిల రిజర్వేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టాలని, త్వరలో తెలంగాణ వస్తున్న ప్రధాని మోడీకి చెప్పి బిసి బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు

## వ్యాపారంగా విద్య, వైద్యం

### 'యూనివర్సిటీ' సినిమాను ఆదరించండి..

### నటుడు, దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** దేశంలో విద్యా వైద్య కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయని, ప్రముఖ సినీనటుడు, దర్శక నిర్మాత ఆర్.నారా యణ మూర్తి అన్నారు. తాను నటించి దర్శకత్వం వహించి రూపొందించిన 'యూనివర్సిటీ' సినిమా ప్రమోషన్‌లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వం కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ఎంవీఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను సామాజిక చైతన్యం కోసమే సినిమాలు తీస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి నిర్వహించే పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీకేజీ, చూచి రాతలు జరుగుతు న్నాయని చెప్పారు. అక్టోబర్ 13న విడుదలయ్యే యూనివర్సిటీ చిత్రాన్ని అందరూ చూసి ఆదరించాలని కోరారు.

## తప్పతాగి మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త వీరంగం

**చేర్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** చేర్యాలలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన మున్సి పల్ చైర్‌పర్స న్ భర్త అంకుగారి శ్రీధర్‌రెడ్డి సోమవారం తప్పతాగి ఓ వ్యక్తిపై ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు. ఆ మైకంలో వీరంగం సృష్టించాడు. దీంతో ఆగ్రహానికి గురైన స్థానికులు దాడికి ప్రయత్నించడంతో జారుకున్నాడు. మున్సి పల్‌లో కూడా ఇదే తీరు ప్రవర్తిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాను అధికారపార్టీకి చెందిన వ్యక్తినని చెప్పుకుని పట్టణంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వ్యక్తి చేర్యాల మున్సి పాలిటికి చెడ్డపేరు తేవడమే కాకుండా, పార్టీకి చీడపురుగేనని చెబుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, గుజ్జ కృష్ణ తదితరులు

## రాజకీయాలకు అతీతంగా బిసిలు ఐక్యం కావాలి


### ఎంపి ఆర్.కృష్ణయ్య, బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం

### నేటి బిసి సంఘాల సమావేశం అక్టోబర్ మొదటివారానికి వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని అందుకు బిసిలంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యం కావాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్.కృష్ణయ్య ,బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ తెలిపారు. ఈ మేరకు విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26న (మంగళవారం)జరిగే బిసిసంఘాల సమావేశం వినాయక నిమజ్జనాలు, మీలాద్‌ఉన్‌నబీ ఉత్స వాల కారణంగా అక్టోబర్ మొదటివారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లుపెట్టాలని ప్రతిపాదించారు. అలాగే మహిళా బిల్లులో బిసి,ఎస్సి,ఎస్టీ మహిళలు సబ్‌కోటా కల్పించాలని కోరారు. మహిళా బిల్లులో బిసిమహిళలకు ప్రాధాన్యత కల్పించకపోతే మహిళాబిల్లుకు సార్థకత లేదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిథ్యం కల్పించాలని కానీ మనదేశంలో 56శాతం ఉన్న బిసిలకు ఇంత వరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా అణచిపెట్టారన్నారు. ప్రపంచంలో అనచివేత, వివక్షతకు గురైన అన్ని వర్గాలనే గుర్తించి వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేస్తే ..మనదేశంలో మాత్రం పీడిత కులాలను ఇంకా అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగేందర్‌గౌడ్, టి.రాజ్‌కుమార్, బిసి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'మ్యాడ్'

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగు చిత్ర సీమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటి.. విభిన్న చిత్రాలను అందిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నఈ నిర్మాణ సంస్థ ఇపుడొక యూత్‌ఫుల్ అండ్ క్రేజీ ఎంటర్‌టైనర్ ' మ్యాడ్'తో అలరించటానికి వస్తోంది... ఈచిత్రం పూర్తిగా యువ తారాగణంతో రూపొందింది.. హారిక సూర్యదేవర ఈచిత్రంతో నిర్మాతగా పరిచయం అవుతున్నారు.. సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈ వినోదాత్మక చిత్రంలో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ శ్రీ గౌరీ



ప్రియారెడ్డి అవంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా నిర్మాతలు ఈ సెన్సేషనల్ క్రేజీ ఎంటర్‌టైనర్‌ను అక్టోబర్6న విడుదల చేయనున్నట్టు ప్రకటిం చారు. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన టీజర్, పాటలు, ఇతర ప్రచార చిత్రాలు ఆకట్టుకుని సినిమాపై ఆసక్తినిపెం చేశాయి... ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌కి ఫోర్ సినిమాపై సాయిసౌజన్య సహనిర్మాతగా వ్యవహ రిస్తున్నారు.. బీమ్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటింగ్ బాధ్య తలు నిర్వహిస్తున్నారు.. క్రేజీయెస్ట్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మ్యాడ్ చిత్రం యువతను విశేషంగా ఆకట్టుకుని, బ్లాక్‌బస్టర్ అందుకోవటం ఖాయమని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు.

# ప్రేక్షకుల ఆదరణకు ధన్యవాదాలు

## -'రుద్రం కోట' సక్సెస్‌మీట్‌లో నటి జయలలిత

సీనియర్ నటి జయలలిత సమర్పకురాలిగా వ్యవహరిస్తూ ఓ కీలకపాత్రలోనటించిన చిత్రం 'రుద్రం కోట'.. ఏఆర్‌కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈచిత్రాన్నినిర్మించారు.. అనీలన, విభీష, అలేఖ హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం ఈనెల22న స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా 200 థియేటర్లకు పైగా విడుదలై పాజిటివ్ టాక్‌తో రన్ అవుతోంది.. ఈసందర్భంగా తాజాగా ఫిలిం ఛాంబర్‌లో టీమ్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది... చిత్ర సమర్పకురాలు, నటి జయలలిత మాట్లాడారు.. ఈచిత్రాన్ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. విడుదలైన అన్ని ఏరియాల నుంచి మంచి స్పందన వస్తోం దన్నారు.. కథ, కథనాలతోపాటు సంగీతం, దర్శకత్వం,నటీనటుల పెర్ఫామెన్స్ ,నా పాత్ర చాలా



ప్రతి అంశం గురించి ఆడియెన్‌స మాట్లాడుతున్నారని అన్నారు. చూడనివారు మా చిత్రాన్ని చూసి ఇంకా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు రాము కోన మాట్లాడుతూ, జయలలితగారు ఎంతో సపోర్ట్‌చేశారన్నారు. మా టీం అంతా చాలా కష్టపడిందన్నారు.. ఆ కష్టానికి తగ్గ ఫలితం ఈ రోజు మాకు దక్కిందన్నారు.. అందరికీ థియేటర్స్ దొరకటం పెద్ద సమస్యగా మారిందన్నారు. మా చిత్రం అలాంటి సమస్యలేకుండా స్క్రీన్‌మాక్స్ వారు 200 థియేటర్లలో భారీగా రిలీజ్ చేశారని అన్నారు. గుంటూరులోని కొన్ని థియేటర్లను సందర్శించినట్టు తెలిపారు. మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ విభీష, హీరో అనిల్ మాట్లాడారు.

# ప్రపంచంలో రైతుకు మొదటిస్థానం ఇవ్వాలనే.. 'మగపులి'

ఎంబిడబ్ల్యుడిఏ సమర్పణలో సమర సింహారెడ్డి, ఆక్సా ఖాన్ జంటగా తెలుగు శ్రీను దర్శకత్వంలో నారాయణస్వామి నిర్మిస్తున్న చిత్రం 'మగపులి'.. (ఫార్మర్ ఈజ్ ది ఫస్ట్ సిటిజన్ ఆఫ్ ది వరల్డ్ అనేది ట్యాగ్‌లైన్).. ఈచిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లోజరిగింది.. పూజా కార్యక్రమాల అనంతరం హీరో,. హీరోయిన్లపై చిత్రీకరించిన తొలి ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు సుమన్‌క్లాప్ ఇచ్చారు. రైతు టి.రంగడు కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది. చిత్ర దర్శకుడు తెలుగు శ్రీను మాట్లాడుతూ, ఇది నాకు నాల్గవ సినిమా అన్నారు. నిర్మాత నారాయణస్వామికి నేను చెప్పిన కథ




నచ్చగానే ఈ సినిమా చేద్దామన్నారని, అందుకు వారికి ధన్యవాదాలు అన్నారు.. ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం, రైతుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే రైతులు పండించిన పంటను ప్రజలకు చేరవేయటంలో డ్రైవర్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అందుకే నిరుద్యోగులు, రైతులు, డ్రైవర్లు, రాజకీయ నాయకులపై ఈ సినిమా ఉంటుందన్నారు.. నిరుదోయగ సమస్యల వలన చాలా మంది వెనుకబడి ఉన్నారని, రాజకీయ నాయకులు కూడ ఉన్నవారే పదవులు అనుభవిస్తూ నెక్ట్స్ జనరేషన్‌కు ఛాన్స్ ఇవ్వకపోవటం వలనే నిరుద్యోగ సమస్య వస్తోందనే కాన్సెప్ట్‌తో ఈసినిమాను తీస్తున్నామన్నారు. మా సినిమలోనటిస్తున్న సీనియర్ హీరో సుమన్, బాహుబలి ప్రభాకర్, రఘు బాబు, సుధ గార్లకు ధన్యవాదాలు అన్నారు. అక్టోబర్ మొదటి వారంలో షూటింగ్‌స్టార్ట్ అవుతుందన్నారు. మూడు షెడ్యూల్స్‌లో కంప్లీట్ చేసి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని అన్నారు. సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ, దర్శకుడు చెప్పిన కథపై నాకు చాలా ఇంట్రెస్ట్ కలిగిందన్నారు. నిరుద్యోగ సమస్యపై సినిమా తీయటం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరోసమర సింహారెడ్డి, హీరోయిన్ అక్సా ఖాన్ తదితరులు మాట్లాడారు.

# 'చంద్రముఖి-2' అందరికీ నచ్చుతుంది

స్టార్ కొరియోగ్రాఫర్, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలోనటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్ర ముఖి-2'. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించారు. ఈచిత్రాన్ని సీనియర్ దర్శకుడు పి. వాసు తెరకెక్కించారు.. తెలుగు, తమిళ,హిందీ, మలయాళ భాషల్లో

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాఘవ లారెన్స్

పాన్‌ఇండియా మూవీగా ఈనెల 28న విడుదల కానుంది.. తెలుగు రాష్ట్రాల్లో చంద్రముఖి2ను శ్రీలక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను యూవి మీడియా నిర్వహించింది.. రాఘవలారెన్స్ మాట్లాడుతూ, రెబల్ తర్వాత నాకు డైరెక్షన్ ఏసే టైం కుదరలేదని, ఇలా చంద్ర ముఖి2 సినిమాతో మీ ముందుకు వస్తున్నానని అన్నారు. తెలుగు ప్రేక్షకులు ఏమీ ఆశించకుండా ప్రేమిస్తుంటారని తెలిపారు. నేను ఎపుడూ దేవుడ్ని చూడలేదని, ఈ ప్రేమ పేరే దేవుడని అనుకుం టున్నానని అన్నారు.. నేను డ్యాన్స్ కంపోజ్ చేసిన ప్రతి హీరో అభిమాని నాకు ఫ్యాన్ అయ్యారన్నారు.. నాకు చాన్స్ ఇచ్చి హీరోలందరికీ థాంక్స్ అన్నారు.. ఈసినిమా విషయానికొస్తే.. ఫస్ట్ థాంక్స్ సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారికి చెప్పాలనాననరు.. ఆయన నటించిన చిత్రంలో నేను నటించానని అన్నారు. వాసు గారు కథ చెప్పారని, నేను చేయొచ్చాఅని అడిగానని అన్నారు. ఆల్‌దిబెస్ట్




అని చెప్పారనాననరు. నా లైఫ్‌లో నేను ఈ ముగ్గురునీ మర్చిపోలేనని అన్నారు.రజనీకాంత్‌గారు లేకపోతే నేనుడ ఇక్కడ ఉండేవాడినన కాదన్నారు. మెగాస్టార్ చిరంజీవిగారు లేకపోతే మీ అభిమానం నాకు దక్కేది కాదన్నారు. డైరెక్షన్ చాన్స్ నాగార్జున గారు ఇచ్చారన్నారు.. నిర్మాత ఎన్వీప్రసాద్ మాట్లాడుతూ,లైకా నాకు సొంత బ్యానర్ లాంటిదన్నారు. చంద్రముఖి2 సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందన్నారు. పి.వాసు మాట్లాడుతూ, మాకు ఈ సినిమాను ఇచ్చిన లైకా ప్రొడక్షన్స్ వారికి ధన్యవాదాలు అన్నారు.. నా సినిమాలోపనిచేసిన అందరికీ థాంక్స్ అనాననరు. మా నాన్న పీతాంబరం గారు లేకపోయి ఉంటే మేం ఇక్కడ ఉండేవాళ్లం కాదన్నారు. మా గాడ్‌ఫాదర్ ఎన్టీఆర్‌గారే మాకు అన్నీ ఇచ్చారన్నారు. మొదటి పార్ట్‌కు విద్యాసాగర్ గారుచేశారని, రెండోపాటకు కీరవాణిగారురావటం మా అదృష్టం అన్నారు. కార్యక్రమంలో కంగనా రనౌత్, ఎంఎం కీరవాణి, మహిమా నంబియార్,రైటర్ చైతన్య ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

**విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన చిత్రం పెదకాపు1, ద్వారకాక్రియేషన్స్ బ్యానర్‌పై మిర్యాల రవీందర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈనెల 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలోహీరోయిన్‌గా నటించిన ప్రగతి శ్రీవాస్తవ మీడియాతో మాట్లాడారు.**




## ఛాలెంజింగ్ రోల్ చేశా.

**కథ విన్నపుడు ఎలా అన్పించింది?**
కథను శ్రీకాంత్‌గారు చెప్పినపుడు చాలా నచ్చింది. మొదటి నుంచి చివరి వరకు మంచి సస్పెన్స్‌తో చాలా క్యాచీగా అన్పించింది. పెదకాపు కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
పెదకాపు నాకు రీ ఇంట్రడక్షన్ అని చెప్పాలి... ఇంతకుముందు మను చరిత్ర అనే సినిమాచేశాను. తర్వాత కోవిడ్ వచ్చింది..దీంతో ముంబైకి వచ్చేవాను.. తర్వాత ఈసినిమా కోసం ఆడిషన్ ఇచ్చి సెలక్ట్ అయ్యా.

**మీ పాత్ర ఎలా ఉంటుంది?**
పెదకాపులోనా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది.. నా పాత్రే కాదు ఇందులో ఉండే అన్ని పాత్రలు కథలో కీలకంగా ఉంటాయి.. దర్శకుడు శ్రీకాంత్ గారి గత చిత్రాలు చూశాను.. ఆయన సినిమాల్లో హీరోయిన్ పాత్రలుచాలా బలంగా ఉంటాయి.. ఇందులో కూడ నా పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది.

**షూటింగ్ సమయంలో మీరు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?**
పెద్దగా సవాళ్లు లేవనేచెప్పాలి.. ఎందుకంటే ముందే వర్క్‌షాప్ చేశాం.. ముందుగానే రీసెర్చ్ చేసుకున్నాం. మంచి టీం కుదిరింది..దర్శకుడు ప్రతి పాత్ర విషయంలో ముందే క్లారిటీగా చెప్పారు. ఆ పాత్ర ఏంచేస్తుందో తెలుసు కాబట్టి అందులో జీవించే అవకాశం దొరికింది.. డైరెక్షన్ టీం చాలా హార్డ్‌వర్క్ చేసింది. .

**విరాట్ కర్ణతో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
విరాట్ కర్ణ చాలా సపోర్టివ్ కోస్టార్.. ఈసినిమాలో తన పాత్ర ప్రయాణం అద్భుతంగా ఉంటుంది.. ఆ పాత్రలో అందరూ కనెక్ట్ అవుతారు.. తనపెర్ఫామెన్స్ బ్రిలియంట్‌గా ఉంటుంది.

**ఒక నటిగా మీకు స్ఫూర్తి ఎవరు?**
సమంతగారి సినిమాలు ఇష్టం.. అలాగే తాప్సీగారు చేసిన కొన్ని సినిమాలుకూడ ఇష్టం.. చాలా మంచి కథలు ఎంపిక చేసుకుంటారు.. అలాగే త్రిషగారి సినిమాలు కూడ ఇష్టం.

**తెలుగులో ఏ హీరోతో వర్క్‌చేయాలని అనుకుంటున్నారు?**
చాలా మంది ఉన్నారు.. ముగ్గురు పేర్లు చెప్పాలంటే. వరుణ్‌తేజ్ గారితో వర్క్ చేయాలని ఉంది.. అలాగే రామ్‌చరణ్, ప్రభాస్‌గారితో వర్క్‌చేయాలనిఉంది.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**
'గంగం గణేశా' చేస్తున్నా... అలాగే మరికొన్ని కథలు వింటున్నాను.

# 'బర్మా' ప్రారంభం



టీవీ షోస్‌లో తన అద్భుతమైన నటనతో బుల్లితెర ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న నటుడు రక్ష్ రామ్,.ఎంతో ఆసక్తిగా ఎదురుచూసునతన్న యాక్షన్ థ్రిల్లర్ బర్మాతో వెండితెరకు ఎంట్రీ ఇస్తున్నారు. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం పాన్‌ఇండియాగా విడుదల కానుంది. చేతన్‌కుమార్ బర్మాకు దర్శకత్వం వహిస్తున్నారు. బర్మా ముహూర్తం వేడుక బసవం గుడిలోని దొడ్డ గణపతి ఆలయంలో వైభవంగా జరిగింది. అశ్విని పునీత్ రాజ్‌కుమార్ క్లాప్ అందించారు..రాఘవేంద్ర రాజ్‌కుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. ఆదిత్య మీనన్, దీపక్‌శెట్టి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్‌లో ప్రొడక్షన్‌లోకి వెళ్లనుంది.

# మరోవైవిధ్యమైన కథాంశంతో..



స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ ఓ వైపు శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ హీరోల తో సినిమాలు చేస్తూనే మరోవైపు దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్‌పై డిఫరెంట్ చిత్రాలను రూపొందిస్తున్నారు.. తాజాగా దిల్‌రాజు నిర్మాతగా, దర్శకుడు రవి కిరణ్ కోలా ఈసినిమా తెరకెక్కనుంది.. మరోవైవిధ్యమైన కథాంశంతో తెలుగుప్రేక్షకులను మెప్పించటానికి దిల్‌రాజు, శిరీష్, రవి కిరణ్ కోలా సిద్ధమవుతున్నారు.. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన వివరాలను ప్రకటిస్తామని యూనిట్ సభ్యులుతెలిపారు.

# పొలిటికల్ సెటైరికల్ 'జనం'

విఆర్‌పి క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి పి.పద్మావతి సమర్పణలో సుమన్, అజయ్‌ఘోష్, కిషోర్, వెంకటరమణ, ప్రగ్య నైనా ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం జనం... వెంకటరమణ పసుపులేటి స్వీయ దర్శకత్వంలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్‌ను సోమవారం ఫిలిం ఛాంబర్‌లో విడుదల చేశారు.. నటుడు సుమన్, అజయ్‌ఘోష్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయి వెంకట్, దర్శకుడు వి.సముద్ర, దర్శక,నిర్మాత పసుపులేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సుమన్ మాట్లాడుతూ,



ఒంగోలులోషూటింగ్ జరిపామనాననరు. నేటిభారతం కోవలో వస్తున్న చిత్రమన్నారు. నటి సుజాత, దర్శక, నిర్మాత పసుపులేటి వెంకటరమణ తదితరులు ప్రసంగించారు. ప్రగ్న గౌతమ్, సుజాత, జయవాణి, ఆదిత్య నాగేంద్ర, క్రిష్, లక్కీ,సింధు, రిషిత తదతరులు నటిస్తున్నారు.

# సందీప్ కిషన్ కొత్త చిత్రం ప్రారంభం

హీరో సందీప్‌కిషన్ విభిన్న తరహా చిత్రాలతోతన వైవిధ్యం కనబరుస్తూ తెలుగుతోపాటు తమిళంలో నూ మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఊరుపేరు బైరవకోన చిత్రం చేస్తున్న ఆయన ఆ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం 26 చేయటానికి సైన్ చేశారు. మాయవన్ బ్లాక్‌బస్టర్ తర్వాత హీరో సందీప్, దర్శకుడు సివి కుమార్ ఈచిత్రం కోసం మరోసారి కలిసి పనిచేస్తున్నారు.. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి సమర్పణలో రాం బ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తునాననరు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్



ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. మాయవన్ వరల్డ్ నేపథ్యంలో సాగే సైన్‌ఫిక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. మాయవన్‌కి సీక్వెల్ కానుంది.. సూపర్‌విజన్‌తోఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండనుంది.. సోమవారం లాంఛనంగా పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి దామోదర్ ప్రసాద్ క్లాప్ ఇచ్చారు. వెంకట్ బోయనపల్లి కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలిషాట్‌కు జెమినీ కిరణ్ దర్శకత్వం వహించారు.. నవంబర్‌లోసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్‌తెలిపారు. టైటిల్ ఇంకా ఫిక్స్ చేయలేదు..ప్రముఖ తారాగణం నటిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# న్యూజిలాండ్‌లో 'కన్నప్ప' ప్రయాణం



ప్రామిసింగ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు భక్తకన్నప్ప అడ్వెంచరస్ జర్నీ సోమవారం న్యూజిలాండ్‌లో ప్రారంభమైంది.. అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించను న్నారు.. మంచు విష్ణు ఈసినిమాను భారీఎత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. హై టెక్నికల్ వాల్యూస్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది.. ఈమూవీలో ప్రభాస్ కూడ ఓ ముఖ్యపాత్రలో నటిస్తు న్నారు.. పరుచూరి గోపాల కృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ రచయి తలు.. ఈ సినిమా షూట్‌కు సంబంధించిన ప్రకటనను మంచు విష్ణు ట్వీట్ చేశారు.. తన డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్పను తెరకెక్కించే క్రమంలో తోడ్పడుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన థాంక్స్ చెప్పారు. న్యూజిలాండ్‌లోని అద్భుతమైన లొకేషన్లలో కన్నప్ప షూటింగ్‌ను ప్రారం భిస్తున్నామని, ఆ శివ పార్వతుల ఆశీస్సులతో ఏడేళ్ల నా శ్రమ, కల నిజం కాబోతోందని అన్నారు.. ఈసినిమా కోనసం గత ఎనిమిది నెలలుగా టీం అంతా కూడ నిద్రలేని రాత్రులు గడిపిందన్నారు.. ఏడేళ్ల క్రితం తనికెళ్ల భరణిగారు నాతో ఈ కన్నప్ప కాన్సెప్ట్ గురించి చెప్పినపుడే దానిస్థాయిఎలా ఉంటుందో ఊహించు కున్నానని అన్నారు.. ఆ తర్వాత ఈ కథలోకి ఎంతో మంది ప్రతిభావంతమైన నిపుణులుచేరారని పేర్కొన్నారు. ఈచిత్రంలో చాలా మందిసూపర్‌స్టార్స్ నటించబోతున్నట్టు ప్రకటించారు. ఆ వివరాలన్నీ త్వరలో రివీల్ చేయబోతున్నామని తెలిపారు.

# '800' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్

ప్రముఖ శ్రీలంకన్ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా తెరకెక్కిస్తున్న చిత్రం '800'. ట్రైన్ మోషన్ పిక్చర్స్ సంస్థ నిర్మించింది.. మురళీధరన్ పాత్రలో మధుర్ మిట్టల్, మదిమలర్ పాత్రలో మహిమా నంబియార్ నటించారు.. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. బుకర్‌ప్రైజ్ పురస్కార గ్రహీత షెహన్ కరుణతిలకతో కలిసి ఆయన స్క్రిప్టు అందంచారు. శ్రీదేవి మూవీస్‌అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ సమర్పిస్తున్నారు.. అక్టోబర్6న తెలుగు, తమిళ, హిందీ



భాషల్లో సినిమా విడుదలకానుంది.. ఈ సందర్భంగా వివిఎస్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా సోమవారం హైదరాబాద్‌లో '800' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. వివిఎస్ లక్ష్మణ్ మాట్లాడుతూ, మైదానంలో మురళీధరన్ సాధించినది మాత్రమే కాదు. అతని జీవితం అంతా ఇన్‌స్పిరేషన్ అన్నారు. బాల్యంనుంచి రిటైర్ అయ్యే వరకు ఇపుడు కూడ ఇన్‌స్పైర్ చేస్తూనే ఉన్నారన్నారు. అంతటి గొప్ప మనసున్న వ్యక్తి ఈతరంకు రోల్ మోడల్ అన్నారు. ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ, హైదరాబాద్ తనకు స్పెషల్ అని, నేను ఐపిఎల్ నుంచి రిటైర్ అయ్యాక సన్‌రైజర్స్ హైదరాబాద్ టీంకు పనిచేయమని అడిగారని అన్నారు.నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, మధుర్ మిట్టల్ తదితరులు మాట్లాడారు.

# ముఖాన్ని ఎలా కడుగుతున్నారు?



వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, జంక్‌ఫుడ్, దుమ్మూధూళి.. మొటిమలు రావడానికి కారణాలెన్నో! తగ్గవు, తగ్గినా మచ్చల భయం. పోగొట్టుకోవడానికి ఎన్నో ఉత్పత్తులనూ ఆశ్రయిస్తుంటాం. బదులుగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలు. సమస్యను పరిష్కరించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

- రోజూ ఉదయం, రాత్రి పడుకునే ముందు రెండుసార్లు సహజ క్లెన్సర్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీ స్కిన్‌కి సరిపడేవి ఎంచుకుంటే మంచిది రసాయనాల గాఢత ఎక్కువ ఉండే సబ్బులను వాడకపోవడమే మంచిది.
- మేకప్ తొలగించకుండా నిద్రపోవద్దు. వీటికి మార్కెట్‌లో దొరికే మేకప్ రిమూవర్లను వాడొచ్చు. లేదంటే కొబ్బరినూనెతో అయినా తొలగించొచ్చు.
- గోరువెచ్చని నీటినే ముఖాన్ని కడగడానికి ఉపయోగించాలి. తువ్వాలు మెత్తగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే చర్మం మీద దద్దుర్లు వంటివి ఏర్పడతాయి.
- ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత మీ చర్మతత్వానికి సరిపడే మాయిశ్చరైజర్‌ని తప్పక రాయాలి. ఇది మీ చార్మన్ని తేమగా ఉంచేందుకు సాయపడుతుంది. ❑

# ఏ తోడూ లేని మహిళలకు అండగా..



తల్లిదండ్రుల్లేని ఓ అమ్మాయి.. భవిష్యత్తు గురించి బంగారు కలలు కనకూడదా? భర్తలేడు.. పిల్లలు ఉన్నా ఆదరించరు. అప్పుడు ఆ స్త్రీ ఎవరిపై ఆధారపడాలి? పెళ్లికాని మహిళలు జీవితాంతం నిస్సహాయంగా ఉండిపోవాల్సిందేనా? ఇలా ఏ తోడూ లేని మహిళలకీ, వాళ్ల పిల్లలకీ అండగా ఉండేందుకు తమిళనాడు ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. ఆ వివరాలను ప్యూచర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకు రాలు, ఈ కమిటీలో కీలక సభ్యురాలు కల్యాణంతి సచ్చిదానందం గూర్చి తెలుసుకుందాం..

వితంతు, ఒంటరి నిస్సహాయ మహిళలు ఎవరో ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందే. అదీ లేనివారికి ఎన్జీవోలు కాస్త అండగా ఉంటున్నాయి. అయితే ఆ సంస్థలకు సరైన నిధులు అందకపోతే వాళ్లూ ఏం చేయలేకపోతున్నారు. దీంతో తల్లి దండ్రులని కోల్పోయిన.. వింతతు మహిళల పిల్లలు నేరాలకు పాల్పడతున్నారు. పట్టించుకునే వారు లేక మత్తు పదార్థాలకు బానిసవుతున్నారు. ఇలాంటి వారందరికీ ఒక దారి చూపించేందుకే.. గతేడాది సెప్టెంబరులో తమిళనాడు ప్రభుత్వం విడో, డెస్టిట్యూట్ విమెన్ వెల్ఫేర్ బోర్డుని ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ రంగాల్లో పని చేసే నిపుణులు, ఎన్జీవో సారథులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సహా 24 మంది కీలకపాత్ర పోషించారు. వీరంతా నిస్సహాయ స్త్రీలకు తోడుగా ఉండటంపై వివిధ ప్రణాళికలు తయారు చేశారు. ఈ తరహా బోర్డు ఏర్పడటం దేశంలోనే తొలిసారి.



**ఏ కష్టమొచ్చినా....** వివిధ ప్రజా పథకాల అమలు గురించి ప్రజలతో చర్చిస్తున్నప్పుడు చాలామంది ఒంటరి మహిళలు తమ కష్టాల గురించి చెప్పుకొచ్చారు. అలా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, సామాజిక సంక్షేమ, మహిళా సాధికారతశాఖ మంత్రి, ఈ కమిటీ ఛైర్మన్ పి.గీతాజీవన్‌ల సారథ్యంలో ఈ బోర్డు ఏర్పాటైంది. రాజ్యసభ ఎంపి కనిమొళి సోము, చెంగల్పట్టు ఎమ్మెల్యే వరలక్ష్మి, మహిళలు, పిల్లల నేర విభాగంలో పనిచేస్తున్న ఐపిఎస్ అధికారిణి కల్పనా నాయక్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి ఇన్నోసెంట్ దివ్యతో పాటు సేవామార్గంలో నడుస్తున్న మహిళలు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

**ఫిర్యాదు అందగానే ......** ..వితంతు, నిస్సహాయ మహిళ నుంచి సాయం కావాలని ఫిర్యాదు అందగానే ఆమె అవసరాలకు అనుగుణంగా వివిధ శాఖల్ని అప్రమత్తం చేసేలా ఏర్పాటు చేస్తున్నాం. ముందు ఆమెకు ఆశ్రయం కల్పించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం, అవసరమైతే చదువుకొనేలా చేయడం, అర్హతను బట్టి ఉద్యోగం చూపించడం, ఉపాధి అందుకోవడానికి కావాల్సిన శిక్షణ ఇవ్వడం, ఆమెకున్న అర్హతను బట్టి వివిధ పథకాల నుంచి సాయం అందేలా బోర్డు బాధ్యతలు తీసుకుంటుంది. వారి ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత కూడా బోర్డు బాధ్యతే. నీడలేని వారికి వన్‌స్టాప్ విమెన్ కేంద్రాలు, హాస్టళ్లు, సేవా కేంద్రాల్లో చేర్పిస్తాం. ఒంటరి మహిళలు, వారి పిల్లలు చదువులు, ఇతరత్రా భరోసా ప్రభుత్వ ఖర్చుతోనే పూర్తవుతాయి. శాఖల సమన్వయంతో ఆ పిల్లల్ని రోల్‌మోడల్‌గా మార్చి వారు మరొకరికి సాయపడే స్థాయిలో ఉద్యోగం, ఉపాధి పొందేలా బోర్డు కార్యాచరణ రూపొందిస్తోంది. ❑

# గృహాశోభకు సింపుల్ చిట్కాలు..

ఇల్లు అందంగా ఉంటే మనకు ఆహ్లాదంగా ఉంటుంది. మరి ఉన్న సరంజామాని పొందిగ్గా అమర్చుకునేందుకు ఇంటీరియర్ డిజైనర్లు సూచిస్తున్న సలహాలు పాటించి చూడండి.

- కుర్చీలు, సోఫాలు లాంటివి స్టోరేజ్‌కి పనికొచ్చే తరహావి కొనండి. అప్పుడు చిన్న చిన్న వస్తువులు అందులోకి వెళ్లిపోయి కొంత ఖాళీ స్థలం మిగులుతుంది.
- వంటింటి కబోర్డ్స్‌లో ఉప్పుపప్పుల డబ్బాలు కావచ్చు. హాలు, డ్రాయింగ్ రూముల అరల్లో అలంకరణ వస్తువులూ బొమ్మలు కావచ్చు. ఒక దానికొకటి మ్యాచ్ అయ్యేలా చూసుకోండి అప్పుడే చూడముచ్చటగా ఉంటాయి.
- డైనింగ్ టేబులు పక్కనున్న గోడ మీద చెట్టుచేమల్లాంటి ల్యాండ్‌స్కేప్ చిత్రించండి. అద్వితీయం ఉంటుంది. అయితే కర్టెను, టేబుల్ క్లాత్, కార్పెట్ మొదలైనవి ఆ చిత్రానికి అనుకూలమైన రంగులవ్వాలి.



- ఈ తరం పిల్లలకి ఎన్ని దుస్తులున్నా తృప్తి లేక ఇంకా ఇంకా కొంటూనే ఉంటారు. మరి అవన్నీ భద్రపరచడానికి బీరువాలు, వార్డ్‌రోబ్‌లూ సరిపోవు కదా!కబోర్డ్స్ పక్కన రాడ్స్ ఏర్పాటు చేసుకుంటే దాంతో చాలా దుస్తులు అక్కడ హ్యాంగర్లకి తగిలించవచ్చు.
- రాక్స్‌లో పై వరసన కొన్ని హుక్స్ పెట్టిస్తే.. హ్యాండ్‌బ్యాగ్, షాపింగ్‌బ్యాగ్, బెల్టులు లాంటివి తగిలించవచ్చు. అడ్డు అనిపించవు. ❑

# డిప్రెషన్‌ను తగ్గిస్తుంది..



కొన్ని పదార్థాల్లో ఆలివ్ నూనెనే ఉపయోగించమంటారు ఆహార నిపుణులు. ఆనీ ఇతర నూనెల కంటే ధర ఎక్కువ కనుక కొందరు సంకోచిస్తారు. ఇంతకీ ఈ నూనె ఎందుకు మంచిదో, దీని ప్రత్యేకత ఏమిటో చూద్దాం. విటమిన్లు, ఖనిజాలు ఉన్న పోషకాహారమిది ఇందులో గుండెకు మేలు చేసే కొవ్వు ఉంది. అత్యంత ఆరోగ్య కొవ్వుగా దీన్ని వర్ణిస్తారు. ఈ నూనె ఉపయోగించేవారిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపాళాలు పనితీరు మెరుగవుతుంది. సాధారణ నూనెకు బదులు ఆలివ్ నూనె ఉపయోగించే వారిలో గుండె జబ్బులు చాలా తక్కువని అధ్యయనాల్లో తేలింది. మధుమేహాన్ని నివారిస్తుంది. కీళ్లనొప్పులను తగ్గిస్తుంది. దీనికి చేపనూనె జతచేస్తే సత్వర ప్రయోజనం ఉంటుంది. చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. మచ్చలను మొటిమలను పోగొడుతుంది. ముడతలు పడకుండా కాపాడుతుంది. కాళ్ల పగుళ్ల తగ్గుతాయి. ఇందులోని ఇ-విటమిన్ రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. కళ్ల కింద వలయాలు ఏర్పడనివ్వదు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్నందున రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఊబకాయం రాదు. ఇది యాంగ్జయిటీ, డిప్రెషన్లను కూడా తగ్గిస్తుంది. ఆలివ్ నూనె అల్జీమర్స్, కాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్న శాస్త్రవేత్తలు ఈ అంశమై మరిన్ని పరిశోధనలు చేస్తున్నారు. ❑

## చెలి చిట్కా

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసపి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి.

# కిడ్నీ స్టోన్స్‌తో బాధపడుతున్నారా?



శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, ఉప్పు, కాల్షియంను కిడ్నీలు వడబోసి బయటకు పంపిస్తాయి. కాల్షియం, మినరల్స్, యూరిక్‌ఆసిడ్ వంటి వాటి కలయిక వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడు తుంటాయి. కిడ్నీలో రాళ్లు చిన్నసైజులో ఉంటే అవి మూత్రం ద్వారా బయటపడిపోతాయి. అయితే పెద్ద సైజులో ఉండే రాళ్లు కిడ్నీలోనే ఉండి భరించలేని నొప్పిని కలగజేస్తాయి. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోడం ద్వారా కిడ్నీలో రాళ్ల ఏర్పడకుండా చూసుకోవచ్చు. 'కిడ్నీ స్టోన్స్' నుంచి బాధ తప్పించుకోవాలంటే....

**కిడ్నీ బీన్స్ :** వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కిడ్నీలో రాళ్లు పొడి కావాల్సిందే కిడ్నీ బీన్స్‌ను నాన బెట్టి తరువాత ఉడికించుకుని ఇంగువ కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ కిడ్నీ స్టోన్స్‌ను మూత్రం ద్వారా బయటకు విసర్జించేలా చేస్తుంది.

**ఆపిల్ సిడార్ వెనిగర్ :** ఇది కాల్షియం ఆక్సలేట్, ఇతర మినరల్స్ వల్ల ఏర్పడిన రాళ్లను ముక్కలు చేస్తుంది. భోజనానికి మందు ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే కిడ్నీలో ఏర్పడిన రాళ్ల ముక్కలు మారి మూత్రం ద్వారా బయటకు పోతాయి.

**తులసి ఆకులు :** ఎండిన తులసి ఆకులను నీళ్లలో వేసి మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది. రోజూ మూడుసార్లు ఈ నీరు తాగితే రాళ్లు ఇట్టే కరిగిపోతాయి.

**దానిమ్మరసం :** రోజూ దానిమ్మ, నిమ్మరసం తాగినా ఫలితం ఉంటుంది. ❑

# విరామం తీసుకోవాల్సిందే..

ఇంటిపనీ, ఆఫీసుపనీ ఎంత సమర్థంగా నిర్వర్తిస్తున్నా.. అప్పుడప్పుడు అలసట, అసహనం తప్పకపోవచ్చు. ఇందుకు ఈ పొరపాట్లు కారణం కావొచ్చు.

- ఆపీసు నుంచి ఇంటికొచ్చాక విశ్రాంతి పేరుతో సెల్‌ఫోన్లలోనో, ఐపాడ్‌లోనో సినిమాలు చూసేందుకు ప్రాధాన్యం ఇస్తాం. ఆ ప్రభావం మన నిద్రపై పడుతుంది. మగత నిద్ర కాస్తా.. మర్నాడు బడలికను తెచ్చేస్తుంది. దాంతో ఆ ప్రభావం పనిపైనా పడుతుంది. అందుకే నిద్రపోయే ముందు కనీసం గంట ముందు.. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటం అవాటు మార్చుకోవాలి.
- కార్యాలయంలో పనిచేసే బల్లపై, రకరకాల కాగితాలూ, పెన్నులూ, తినే పదార్థాలు, వంటివన్నీ పేర్చేస్తున్నారా? వన్నీ తెలియకుండానే మానసిక శక్తినిహరించేస్తాయంటున్నారు కొన్ని అధ్యయనాలు. కాస్త తీరిక చేసుకుని అన్నీ ఓ క్రమంలో పెట్టి చూడండి. చెత్తను తీసేయండి ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది.



- ఈరోజుల్లో కంప్యూటరుతోనే ఎక్కువ పనులు, మరి మీరు కూర్చున్న స్థలంలో వెలుతురు సరిగా ఉందో లేదో చూసుకున్నారా? తక్కువ వెలుగులో కూర్చుని పని చేయడం, జిగేల్‌మనేంత వెలుతురు ఉంచుకోవడం రెండూ పొరపాటే. వీటివల్ల నష్టాలు వెంటనే కనిపించకపోవచ్చు. కానీ కళ్ళు త్వరగాఅలసిపోతాయి. మీ సిస్టమ్ లైటింగ్ పరిశీలించుకోండి.
- ఆఫీసుకు వెళ్లింది మొదలు.. గంటల తరబడి కూర్చుని పనిచేస్తుంటాం. దానివల్ల బరువు పెరగడం ఒక్కటేకాదు. శక్తి కూడా తగ్గుతుంది. అందుకే అవకాశం వచ్చినప్పుడల్లా బరువు పెరగడం ఒక్కదే కాదు. శక్తి కూడా తగ్గుతుంది. అందుకే అవకాశం వచ్చినప్పుడల్లా విరామం తీసుకోండి. లేదంటే ఈ ప్రభావం మెదడుపై పడి క్రమంగా ఒత్తిడి మొదలవుతుంది. అలసలాట తప్పదు, ఐదు నిమిషాల విరామమైనా తీసుకుంటూ ఉంటే సాంత్వన దొరుకుతుంది. ❑

# పిల్లల్లో జ్ఞాపకశక్తికి..

కొంతమంది పిల్లల్ని ఏం అడిగినా.. తెలియదు, మర్చిపోయా వంటి సమాధానాలు వస్తుంటాయి. మరి ఇలాంటి పిల్లలు చురుగ్గా ఉండి.. చకచకా సమాధానాలు చెప్పాలంటే ఏం చేయాలి?

- ఒమేగా-3, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లతో నిండిన ఆహారాన్ని ఇవ్వాలి. అలాగే పండ్లూ, కూరగాయాలూ, తృణ ధాన్యాలూ, గింజలూ, చేపలను భోజనంలో చేర్చండి. సమతుల్య ఆహారం మెదడును ఆరోగ్యంగా ఉంచి జ్ఞాపకశక్తిని పెంచుతుంది.
- పిల్లలకు తగినంత నిద్ర అందుతోందో లేదో చూసుకోండి. ఎందుకంటే జ్ఞాపకశక్తికీ, నిద్రకీ దగ్గర సంబంధం ఉంది. అలాగే పిల్లలు ఆటలాడు కొనేలా, వ్యాయామం చేసేలా వారిని ప్రోత్సహించండి. ఈ విధమైన శారీరక శ్రమ మెదడులో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. పిల్లలు చురుగ్గా ఉండేలా చూస్తుంది.
- పజిల్స్, చెస్ వంటి జ్ఞాపకశక్తిని మెరుగుపరిచే ఆటల్లో చిన్నారుల్ని నిమగ్నం చేయండి. పుస్తకాలు చదివించి.. అందులో ప్రశ్నలు అడగండి. లేకపోతే వాళ్ల అర్థం చేసుకున్న దాన్ని ఒక కథలా చెప్పమనండి. ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుంది.
- కొన్ని విషయాలు ఎంత చెప్పినా అర్థం కావు. అలాంటప్పుడు బొమ్మలు వేసి చెప్పండి. యానిమేషన్ కథలుంటే చూపించండి. ఎందుకంటే కొందరు పిల్లలు చిత్రాల రూపంలో చూసిన విషయాన్ని ఎప్పటికీ మర్చిపోరు. అలాగే వాళ్లకి ఏమైనా ఒత్తిడి ఉందేమో తెలుసుకోండి. ఆ వయసులో ఒత్తిడేంటి అనుకోవద్దు. ఆ చిట్టిబుర్రకీ ఎన్నో సమస్యలుండొచ్చు. మాట్లాడి అదేం పెద్ద సమస్యకాదు. నాన్నా అని సరిద్దిచెప్పండి. వాళ్ల ఆసక్తి చూపిస్తే ధాన్యం నేర్పించండి. ❑



# మొటిమలను తగ్గించే చింతపండు..

వంటకాలకు పుల్లపుల్లటి రుచిని అందించే చింతపండు.. సౌందర్య పోషణలోనూ ఉపయోగ పడుతుందన్న విషయం చాలామందికి తెలిసుండదు. కానీ మొటిమలు, మచ్చలు.. వంటి చర్మ సమస్యల్ని తగ్గించడం దగ్గర్నుంచి ముఖ కాంతిని పెంచేదాకా.. అందాన్ని ఇనుమడింపజేసే శక్తి దీని సొంతం అంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో చింతపండుతో ఇంట్లోనే తయారుచేసుకొనే కొన్ని ఫేస్‌ప్యాక్స్ ఏంటో తెలుసుకుందాం.

**మొటిమలకు...** నిమ్మకాయంత పరిమాణంలో చింతపండును తీసుకొని దాన్ని పావుకప్పు



వేడినీటిలో వేసి కాసేపు నాననివ్వాలి. ఆపై దీన్నుంచి పిప్పిని వేరుచేయాలి. ఇందులోంచి టేబుల్ స్పూన్ గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్‌లా వేసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒకేసారి ఎక్కువ మొత్తంలో చేసుకొని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఈ ఫేస్‌ప్యాక్ తరచుగా వేసుకుంటూ ఉంటే మొటిమల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది అంతేకాకుండా చర్మం కొత్త మెరుపును సంతరించుకుంటుంది.

**ప్రకాశవంతమైన చర్మం కోసం...** టేబుల్‌స్పూన్ చింతపండు గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి రాసుకొని ఇరవై నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ మీ చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది.


**బ్లీచ్‌గానూ....** చింపతండు గుజ్జుకు అరటిపండు గుజ్జు, శెనగపిండిన జతచేసిపేస్ట్‌లా చేసుకోవాలి.దీనిని చర్మానికి పట్టించి ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమం బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి చర్మాని శుభ్రం చేస్తుంది.

**స్క్రబ్‌గా...** చింతపండు గుజ్జును కొద్ది మొత్తంలో తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి. ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. ఈ మిశ్రమం జిడ్డు చర్మం కలిగిన వారికి, మొటిమల సమస్యతో బాధపడే వారికి మంచి ఔషధంలా పనిచేస్తుంది.

**టోనర్‌గా...** రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని.. దీనికి రెండు చెంచాల టీ డికాషన్‌ను కలపాలి. ముఖం కడుక్కున్న తర్వాత ఈ మిశ్రమంలో దూదిని ముంచి ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లటి నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం ఏంటంటే చింపండును చర్మానికి నేరుగా రాసుకోకూడదు. దీనిని ఇతర పదార్థాలతో కలిపి మాత్రమే వాడాలి. అంతేకాదు. చింతపండును ఉపయోగించడం వల్ల కొంతమందిలో అలర్జీ వంటి దుష్ప్రభావాలు కూడా రావచ్చు. కాబట్టి ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసిన తర్వాతే ఉపయోగించడం మంచిది. ❑

# వినాయకుడిని నిమజ్జనం ఎందుకు ?

ఆధ్యాత్మికం



భాద్రపదమాసంలో ఎటుచూసినా పచ్చదనమే కనిపిస్తుంది. ఆ ప్రకృతిలో తిరగడమే ఓ పండుగలా తోస్తుంది. సృష్టికి కారణమైన శక్తికి ప్రతిరూపంగా, ఆ వాతావరణం నిలుస్తుంది. ఆ శక్తిని తల్చుకుంటూ, తమ జీవితాలు ఎలాంటి ఆటంకాలూ లేకుండా ముందుకు సాగిపోవాలనుకుంటూ.. విఘ్నాధిపతి అయిన వినాయకుడిని కొలుచుకుంటాము. అదే వినాయక చవితి. వినాయక చవితి సంప్రదాయం యావత్తూ, ప్రకృతికి అనుగుణాగానే సాగుతుంది. నదులోను, వాగులలోనుదొరికే ఒండ్రుమట్టితో ఆ స్వామి ప్రతిమను రూపొందిస్తాము. ఏకవింశతిపత్రపూజ పేరుతో 21రకాల ఆకులతో ఆయనను కొలుస్తాము. ఇలా కొలుచుకున్న స్వామిని, ఆయనను పూజించిన పత్రితో సహా నిమజ్జనం చేస్తాము. సృష్టి, స్థితి, ఆయనే మూడు దశలూ ఈ పూజలో కనిపిస్తాయి. ఈ మూడింటికి విరుద్ధంగా పూజ సాగిందంటే.. అందులో ఏదో కృత్రిమత్వం మొదలైందనే అర్థం. వినాయకుడి పూజ కోసం మట్టి విగ్రహం, పత్రాలు ఉపయోగించడం వెనక మరో కారణం కూడా కనిపిస్తుంది. ఒండ్రు మట్టిలోనూ, పత్రాలలోనూ ఔషధ గుణాలు ఉంటాయి. గణపతికి చేసే షోడశోపచార పూజలో భాగంగా మాటిమాటికీ ఈ విగ్రహాన్ని, పత్రాలనూ తాకడం వల్లా.. వాటిలోని ఔషధ తత్వం మనకి చేరుతుంది పూజ ముగిసిన తర్వాత ఓ తొమ్మిది రోజుల పాటు ఆ విగ్రహాన్నీ, పత్రాలనూ ఇంట్లో ఉంచడం వల్ల.. చుట్టూ ఉన్న గాలిలోకి ఆ ఔషధ గుణాలు చేరతామయి. ఇలా తొమ్మిది రోజులపాటు విగ్రహాన్నీ, పత్రాలనీ ఇంట్లో ఉంచుకున్న తర్వాత దగ్గరలో ఉన్న జలాశయంలో నిమజ్జనం చేస్తాము. ఈ క్రతువులో ఎక్కడా ఎలాంటి శేషమూ మిగలదు. అంతేకాదు ! వినాయక చవితి నాటికి వర్షాలు ఊపదుకుంటాయి. వాగులూ, నదులూ ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటాయి. అలాంటి సమయంలో తీరం వెంబడి మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల వరద పోటు తగ్గే అవకాశం ఉంటుంది. పైగా ఈ కాలంలో ప్రవహించే నీటిలో క్రిమికీటకాలు ఎక్కువగా ఉంటాయని అంటారు. నిమజ్జనంలో విడిచే పత్రితో నీరు కూడా క్రిమి రహితంగా మారిపోతుందన్నది పెద్దల మాట. అందుకేనేమో! నిమజ్జనం చేసే ఆచారం ఉన్న దసరా, బతుకమ్మ పండుగలు కూడా వర్షరుతువులోనే వస్తాయి. ఇదండీ నిమజ్జనం వెనుక ఉన్న విశేషం. అయితే ప్రకృతి పరమైన విశేషాలతో పాటు ఇందులో సామాజికాంశాలూ లేకపోలేదు. వాడవాడలా వినాయక చవితి విగ్రహాలు వెలసిన తర్వాత, ఇరుగూపొరుగూ కలిసి కోలాహలంగా ఈ వేడుకని జరుపుకోవడమూ చూడవచ్చు. మొహమాటాన్ని వీడి నలుగురితో ఆడుతూ పాడుతూ బంధాలని పెంచుకోవడమూ జరుగుతుంది. అయితే ఆ వేడుకలోని హోరు శృతి మించడం, ప్రతిష్ట కోసం భారీ రంగు విగ్రహాలని నీటిలో కలపడం.. నిమజ్జనం వెనుక ఉన్న ఉద్దేశాలని దెబ్బతీస్తున్నాయి. ప్రకృతిని కొలవడం, భక్తితో పూజించడం అన్న లక్ష్యాలని పక్కన పెట్టి ప్రకృతి వినాశనానికీ, ఆడంబరానికీ పెద్ద పీట వేస్తున్నాయి. ❑



## ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన టీమిండియా మహిళల జట్టు

**హాంగ్జౌ, సెప్టెంబరు 25:** ఆసియా క్రీడల్లో భారత క్రికెట్టు జట్టు సత్తా చాటింది. టి20 పోటీల్లో స్వర్ణపతకాన్ని సాధించింది. ఫైనల్స్‌లో శ్రీలంకను ఓడించి గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్స్‌లో శ్రీలంకను భారత మహిళల జట్టు 19 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలం జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 97 పరుగులు మాత్రమే చేసింది. భారత జట్టులో స్మృతి మంధాన 46 పరుగులు, జెమీమి రోడ్రిగ్స్ 42 రన్స్ చేశారు. శ్రీలంక జట్టులో హాసిని పెరీరా 25 రన్స్, నీలాక్షి డిసిల్వా 23 పరుగులు చేశారు.



## టీమిండియాకు నీ దిష్టి తగలకూడదు!

### మైకేల్ వాన్‌పై వసీం జాఫర్ సెటైర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఓపెనర్ వసీం జాఫర్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగే మాటల యుద్ధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. భారత్, ఇంగ్లండ్ జట్ల ప్రదర్శనలపై కామెంట్స్ చేస్తూ ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటారు. ఇక టిమిండియా అంటే మైకేల్ వాన్ విద్వేషంతో రగిలిపోతాడు. ఎప్పుడూ భారత జట్టుకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతుంటాడు. వాటికి వసీం జాఫర్ దిమ్మతిరిగే కౌంటరిస్తాడు. ఈ ఇద్దరి సోషల్ మీడియా వార్‌ను ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ఈ ఇద్దరూ భారత్, ఆస్ట్రేలియా సిరీస్ సందర్భంగా మరోసారి వార్తల్లో నిలిచారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే సందర్భంగా మైకేల్ వాన్ ఆసక్తికర పోస్టు పెట్టాడు. ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకంగా పోస్టు పెట్టే వాన్ ఈ సారి మాత్రం అందుకు భిన్నంగా ట్వీట్ చేశాడు. స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి టాప్ క్లాస్ ప్లేయర్లు లేకపోయినా కెఎల్ రాహుల్ సారథ్యంలోని భారత జట్టు ఆసీస్‌పై మెరుగైన ప్రదర్శన చేస్తుందంటూ వాన్ కొనియాడాడు. శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ సెంచరీలతో కదం తొక్కడంతో భారత్ భారీ స్కోరు చేయడం ఖాయమే అని అంటూ టీమిండియా 400 స్కోరు దిశగా అడుగులేస్తోందని కితాబిచ్చాడు. అంతటితో ఆగకుండా వన్డే ప్రపంచకప్ జట్టులో భారత్‌ను ఓడించే జట్టే విజేతగా నిలుస్తుందని జోస్యంచెప్పాడు. ఇక మైకేల్ వాన్ వరుస ట్వీట్లకు వసీం జాఫర్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు. అద్భుతంగా ఆడుతున్న టీమిండియాకు ఎవరి దిష్టి తగలొద్దు అనే అర్థం వచ్చేలా మిరప కాయలు, నిమ్మకాయ,బొగ్గుముక్క వేలాడదీసిన ఫొటోను వాన్‌షేర్ చేశాడు. ఈ పొటోకు భారత్, ఆస్ట్రేలియాఅనే హ్యాష్‌ట్యాగ్ జతచేశాడు. వసీంజాఫర్ ఇచ్చినకౌంటర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## వరల్డ్‌కప్‌కు ముందు టీమిండియాకు మరో శుభసూచకం

### ఈ సారి ట్రోఫీ పక్కాగా మనదే!

**ముంబయి:** ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు వరుస శుభసూచనాలు ఎదురవుతున్నాయి. 2011 వరల్డ్‌కప్ లాగా ఈ సారి కూడా మెగా టోర్నీ భారత్‌లోనే జరుగుతుండటం మొదటి శుభసూచకమైతే రెండోది టీమిండియా ఆటగాళ్ల అరివీర భయంకరమైన ఫామ్. ఈ రెంటితో పాటు భారత్‌కు తాజాగా మరో శుభసూచకం కూడా ఎదురైంది. అదేంటంటే ఈసారి భారత్ ప్రపంచ నంబర్ వన్‌జట్టుగా బరిలోకి దిగనుండటం ప్రపంచ నంబర్ వన్ జట్టైనంత మాత్రాన భారత్ వరల్డ్‌కప్ ఎలా గెలుస్తుందని చాలామందికి సందేహం కలగవచ్చు. అయితే ఐసిసి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్‌వన్ వన్డే జట్టుగా అవతరించిన విషయం తెలిసిందే. వన్డేలతో పాటు భారత్ మూడు ఫార్మాట్లలోనూ టాప్ జట్టుగా కొనసాగుతుంది. ఆసీస్‌పై తొలి వన్డేలో విజయంతో భారత్ ఈ అరుదైన ఘనతను సాధించింది. వరల్డ్ నంబర్‌వన్ జట్టు హోదాలోనే భారత్ మూడు ఫార్మాట్లలోనూ టాప్‌జట్టుగా కొనసాగుతుంది. ఆసీస్‌పై తొలి వన్డేలో విజయంతో భారత్ ఈ అరుదైన ఘతనలను సాధించింది. వరల్డ్ నంబర్ వన్‌జట్టు హోదాలోనే భారత్ ప్రపంచకప్ బరిలోకి కూడా దిగనుంది. చరిత్రను ఓసారి పరిశీలిస్తే గత రెండు వన్డే వరల్డ్‌కప్‌ల్లో నంబర్‌వన్ జట్లుగా బరిలోకి దిగిన జట్లే జగజ్జేతలుగా ఆవిర్భవించాయి. 2015 వరల్డ్‌కప్‌లో నంబర్‌వన్ టీమ్‌గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఐదోసారి వరల్డ్ చాంపియన్‌గా అవతరించగా 2019 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ కూడా నంబర్ వన్ వన్డే జట్టుగా బరిలోకి దిగి తమ తొలి వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అంతకుముందు 2003,2007 ఎడిషన్లలో కూడా ఆస్ట్రేలియా నంబర్‌వన్ వన్డే జట్టుగా వరల్డ్‌కప్ బరిలోకి దిగి టైటిల్ చేజిక్కించుకుంది. ఈ లెక్కన ఈసారి నంబర్‌వన్డే జట్టుగా రంగంలోకి దిగుతున్న భారత్, వన్డే ప్రపంచకప్‌కు ముచ్చటగా మూడోసారి ముద్దాడటం ఖాయమని అభిమానులు అనుకుంటున్నారు.






## విజయ్‌సేతుపతి కుటుంబాన్ని బెదరించారు

### ముత్తయ్య మురళీధరన్ వ్యాఖ్యలు

**చెన్నై:** దిగ్గజ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కుతోన్న చిత్రం 800. ఎంఎస్.శ్రీపతి దర్శకుడు. అక్టోబర్ 6వ తేదీన ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మురళీధరన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సినిమా విశేషాలను పంచుకున్నారు. అనంతరం ఆయన ఈ ప్రాజెక్టు నుంచి విజయ్‌సేతపతి వైదొలగడానికి గల కారణాన్ని వెల్లడించారు. 800 చిత్రాన్ని తెరకెక్కించాలని మేము ఎప్పుడో అనుకుఅనుకున్నాం. ఐపిఎల్ ఆడుతోన్న రోజుల్లో ఓ సారి మేము ఉన్న హోటల్‌లోనే విజయ్‌సేతుపతి సైతం బసచేశారు. షూట్ నిమిత్తం ఆయన ఆ హోటల్‌లో ఉండాల్సి వచ్చింది. దీంతో మా దర్శకుడు విజయ్‌సేతుపతితో నాకు మీటింగ్ ఏర్పాటు చేశాడు. దాదాపు అయిదు రోజుల తర్వాత రెండు గంటలపాటు ఆయన మాకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. నా ఆట తీరంటే తనకెంతో ఇష్టమని ఆయన నాతో చెప్పారు. ఈ క్రమంలోనే మము 800 కథ గురించి ఆయనతో డిస్కస్ చేశాం. కథ విన్నాక ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కథలో నటించే అవకాశాన్ని తాను వదుకోనని తప్పకుండా భాగం అవుతాననని చెప్పారు. మా మధ్య డీల్‌కూడా కుదిరింది. ఈ క్రమంలోనే తమిళనాడుకు చెందిన పలువురు వ్యక్తుల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడం, కుటుంబ సభ్యులు సైతం బెదిరింపులు ఎదుర్కోవడంతో ఆయన ఈ ప్రాజెక్టు నుంచి పక్కకు జరిగారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్. శ్రీలంక ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవిత కథతో తెరకెక్కిన చిత్రం 800. టైటిల్ పాత్రను మధుర్ మిత్తల్ పోషించారు. ఈ సినిమాలో ప్రధాన పాత్రధారుడిగా మొదట విజయ్ సేతుపతిని ఎంచుకున్నారు. దీనిపై పలువురు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ్‌సేతుపతికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు.



## కపిల్ దేవ్ కిడ్నాప్ .. విడియో వైరల్

**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్రికెటర్, వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ కిడ్నాప్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. కపిల్‌దేవ్ నిజంగా కిడ్నాప్ అయ్యారా? అని ప్రశ్నిస్తున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్ సైతం ఇదే ప్రశ్న వేసాడు. కపిల్ దేవ్ కిడ్నాప్‌కు సంబంధించిన వీడియోను ట్వీట్‌చేసిన గంభీర్ ఎవరికైనా ఈ వీడియో క్లిప్ వచ్చిందా? ఇందులో ఉన్నది కపిల్ దేవ్ కానుకుంటున్నా. ఆయన సురక్షితంగా ఉన్నారని భావిస్తున్నా అని క్యాప్షన్‌గా రాసుకొచ్చాడు. ఈ వీడియోలో ఇద్దరు వ్యక్తులు కపిల్‌దేవ్‌ను చేతులు వెనక్కు కట్టి, నోటికి బట్ట కట్టి లాక్కెళ్తున్నారు. వెనక్కు చూసిన కపిల్‌దేవ్ ఏవో సైగలు చేస్తూ కనిపించాడు. అయితే ఈ వీడియో ఓ అడ్వర్టైజ్‌మెంట్ కోసం చిత్రీకరించారని కొందరు అంటుంటే ఇది మార్ఫింగ్ వీడియో అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. కపిల్‌దేవ్ సురక్షితంగా ఉన్నారని, ఇది జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఇంకొందరు తీసిపారేస్తున్నారు. కపిల్‌దేవ్ కిడ్నాప్ అయితే పరిస్థితి గందరగోళంగా ఉంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.ఇది అడ్వర్టైజ్‌మెంట్ స్టంట్ అని, జనాలను పిచ్చోళ్లను చేసేందుకు కంపెనీలు ఎంతకైనా దిగజారుతాయి అనేందుకు ఈ వీడియో నిదర్శనమని అభిమానులు మండిపడుతున్నారు. ఈ తరహా వీడియోలు గతంలోనూ వైరల్ అయ్యాయని ఆ తర్వాత ఇవన్నీ వ్యాపార ప్రకటనలుగా తేలాయని నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. ఈ వీడియోపై కపిల్‌దేవ్ స్పందిస్తేనే క్లారిటీ రానుంది. ఇక కపిల్‌దేవ్ చివరిసారిగా ప్రధాని నరేంద్రమోడీతో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో కనిపించారు.

## హైడ్రామా తర్వాత పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు వీసాలు మంజూరు చేసిన ఇండియా

**న్యూఢిల్లీ:** వారం రోజుల నుంచి కొనసాగిన హైడ్రామా తర్వాత పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు, టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఇండియా వీసాలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో 27వ తేదీ రాత్రి దుబాయ్ మీదుగా పాక్ జట్టు ఇండియాకు బయల్దేరనుంది. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు చేరుకోనుంది. భారత్ వీసాలను మంజూరు చేయకపోవడంతో ఐసిసికి పాక్ క్రికెట్ బోర్డు ఈ రోజు లేఖ రాసింది. ప్రపంచకప్ సమయంలో పాకిస్థాన్‌పట్ల ఇండియా వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని లేఖలో పిసిబి పేర్కొంది. 29వ తేదీన హైదరాబాద్‌లో ప్రాక్టీస్ మ్యాచ్ ఉన్న సమయంలో కూడా ఇంతవరకు వీసాలు మంజూరు చేయలేదని అసహనం వ్యక్తం చేసింది. ఈ పరిణామాల అనంతరం పాక్‌జట్టుకు ఇండియా వీసాలను మంజూరు చేసింది.

# వాణిజ్యం

## నిలకడగా పసిడి ధరలు

**ముంబై, సెప్టెంబరు 25:** రెండు రోజులుగా పసిడి ధరలు స్థిరంగా ఉండడంతో మధ్య తరగతి ప్రజలు షాపింగ్ చేసేందుకు మొగ్గుచూపతున్నారు. ఈక్రమంలో 22 క్యారెట్ల 10 గ్రాముల రిటైల్ ధరలను దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే, చెన్నైలో రూ.55,200, ముంబైలో రూ.54,950, ఢిల్లీలో రూ.55,100, కోల్‌కతాలో రూ.54,950, హైదరాబాద్‌లో రూ.54,950, కేరళలో రూ.54,950, పుణెలో రూ.54,950, వడోదరలో రూ.55వేలు, జైపూర్‌లో రూ.55,100, మధురైలో రూ.55,200, నాసిక్‌లో రూ.54,980 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరలు పరిశీలిస్తే, చెన్నైలో రూ.60,220, ముంబైలో రూ.59,950, ఢిల్లీలో రూ.60,100, కోల్‌కతాలో రూ.59,950, బెంగళూరులో రూ.59,950, కేరళలో రూ.59,950, వడోదరలో రూ.60వేలు, జైపూర్‌లో రూ.60,100, లక్నోలో రూ.60,100, మధురైలో రూ.60,220, నాగపూర్‌లో రూ.59,950, నాసిక్‌లో రూ.59,980 వద్ద స్థిరంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, కడప, అనంతపురం, విశాఖపట్నం, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర 54,950 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.59,950లుగా కొనసాగుతోంది. ఇక వెండి రిటైల్ ధరలను పరిశీలిస్తే, కేజీ వెండి ధర రూ.79 వేలుగా విక్రయించబడుతోంది.



## నిధుల సమీకరణకు బ్యాంకుల ప్లాన్ !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** పలు అవసరాల కోసం ఆయా లిస్టెడ్ కంపెనీలు, బ్యాంకులు డెట్ రూట్‌లో నిధులు సేకరిస్తుంటాయి. ఇందులో భాగంగా రెండు రోజులోనే ఏకంగా 18వేల కోట్ల సేకరణకు పూనుకున్నాయి. లిస్టెడ్ కార్పొరేట్‌లు, బ్యాంకులు సెప్టెంబరు 25-26 మధ్య డెట్ మార్గంలో 18,101 కోట్ల వరకు సమీకరించబోతున్నారని తెలిసింది. సోమవారం ఒక్కరోజు దాదాపు 4,671 కోట్లు సమీకరణకు రేడీ అయ్యారు. నెలారంభం నుంచి సెప్టెంబరు 22 వరకు బ్యాంకులు సహా పలు కార్పొరేట్ సంస్థలు 31వేల కోట్లకు పైగా నిధులు సమీకరించాయి. నెలాఖరు నాటికి ఈ మొత్తం 50వేల కోట్లకు చేరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ అదే జరిగితే, ఈ ఆర్థికసంవత్సరం ప్రారంభం నుంచి డెట్ మార్గంలో 50వేల కోట్లకుపైగా నిధులు సమీకరించడం ఇది మూడోసారి అవుతుంది. ఏప్రిల్‌లో 52వేల కోట్లకుపైగా జూన్‌లో అత్యధికంగా ఒక లక్ష కోట్లకుపైగా ఇప్పటికే ఆయా సంస్థలు సమకూర్చుకున్నాయి. ఇప్పుడు తాజాగా దాదాపు 5వేల కోట్ల సమీకరణ జరుగుతోంది. సెప్టెంబరు 25న 10యేళ్ల కాలానికి శాశ్వత బాండ్ల ద్వారా 2 వేల కోట్లు సమీకరించడానికి ఆర్ఇసి సిద్ధంగా ఉంది. దాదాపు ఏడేళ్ల పరిమితితో శ్రీ సిమెంట్ 700 కోట్లు, 10 యేళ్ల సబార్డినేటెడ్ బాండ్లతో హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో 320 కోట్లు, 21 నెలలతో హెచ్‌డిబి ఫైనాన్షియల్ 300 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నాయి. ఇవికాక మూడున్నరేళ్ల వ్యవధితో గోద్రెజ్ ఇండస్ట్రీస్ 500 కోట్లు, 5యేళ్లతో ఎస్ఎస్‌పి కన్‌స్ట్రక్షన్స్ 551 కోట్లను సమీకరించనున్నాయి. ఇక ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు శాశ్వత బాండ్ల ద్వారా 3వేల కోట్లు, కెనడా బ్యాంకు 10యేళ్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ల ద్వారా 5వేల కోట్లు, ఐదేళ్ల సామాజిక ప్రభావ బాండ్ల ద్వారా నాబార్డ్ 3వేల కోట్లను నేడు సమీకరించనున్నట్లు తెలిసింది. దేశీయ అతిపెద్ద రుణదాత ఎస్‌బిఐ తన నాలుగవ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్ల జారీ ద్వారా 7.49శాతం కూపన్ రేటుతో 10 వేల కోట్ల రూపాయలను ఇప్పటికే సమీకరించింది.





## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 25:** దేశీయస్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు, రోజంతా ఒడుదుడుకుల మధ్య కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 14.54 పాయింట్లు లాభపడి 66,023.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 0.30 పాయింట్ల అతి స్వల్ప లాభంతో 19,674.55 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలోరూపాయి విలువ రూ.83.14 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా స్టీల్ మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, టిసిఎస్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. శ్యామ్ మెటాలిక్స్ షేరు విలువ 2.82 శాతం పెరిగి రూ.447 వద్ద నిలిచింది. ఈ కంపెనీ లిథియం ఐయాన్ బ్యాటరీకి కావాల్సిన అల్యూమినియం ఫాయిల్స్‌ను తయారుచేయనున్నట్లు ప్రకటించింది. జెఎస్‌డబ్ల్యు ఇన్‌ఫ్రా ఐపిఒలో తొలిరోజు 28శాతం షేర్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. రిటైల్ విభాగంలో పూర్తి షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి.



## హోల్‌మార్క్ ఆప్టో లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 25:** హోల్‌మార్క్ ఆప్టో మెకాట్రానిక్స్ కంపెనీ ఐపిఒ సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. తొలిరోజే ఇన్వెస్టర్లను ధనవంతులను చేసింది. ఏకంగా 65శాతం ప్రీమియంతో రూ.65.25 రేటుకు జాబితా చేయబడింది. అసలు కంపెనీ ఒక్కో షేరును రూ.40 కి విక్రయించగా, ప్రారంభంలోనే రూ.25.25 లాభాన్ని సంపాదించి పెట్టింది. ఐపిఒ లిస్టింగ్ తర్వాత హోల్‌మార్క్ ఆప్టో మెకాట్రానిక్స్ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కుచేరాయి. దీంతో కంపెనీ షేర్లు రూ.68.50 రేటుకి చేరాయి. కంపెనీ ఐపిఒ 15 సెప్టెంబరు 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి సెప్టెంబరు 20న ముగిసింది. కంపెనీ ఐపిఒ దరఖాస్తు దారులకు షేర్ల కేటాయింపును 25 సెప్టెంబరు 2023న ఖరారు చేసింది. కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఇన్వెస్టర్ల నుంచి బలమైన స్పందనను పొందింది. ఈ క్రమంలో 85.81 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒ రిటైల్ కేటా 75.78 రెట్లు, ఇతర కేటగిరీల్లో 93.27 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ పెట్టుబడిదారులు ఒక లాట్‌కు 3వేల షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుందని కంపెనీ నిర్ణయించింది. అంటే ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనాలంటే 1.20 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఐపిఒకు ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 87.30 శాతం ఉండగా, ప్రస్తుతం అది 62.54 శాతానికి తగ్గింది.




## డెల్టా కార్ప్ షేరు పతనం

**ముంబై, సెప్టెంబరు 25:** ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలపై ఇటీవల భారత ప్రభుత్వం జిఎస్‌టి పెంచింది. ఇది కాకుండా నిబంధనలు పాటించడంలో గతంలో అలసత్వం వహించారంటూ జిఎస్‌టి విభాగం షాకిచ్చింది. గేమింగ్, క్యాసినో వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీకి ఈ వ్యవహారంపై నోటీసులు అందాయి. దీంతో దాని షేర్లలో భారీ పతనం నమోదైంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ నుంచి మొత్తం 16,822 కోట్లకుగాను పన్ను నోటీసుఏలు అందినట్లు డెల్టా కార్ప్ తెలిపింది. జులై 2017-మార్చి 2022 మధ్య కాలానికి ఈ నోటీసులు వచ్చినట్లు పేర్కొంది. ఇదే విషయాన్ని గత శుక్రవారం ఎక్స్ఛేంజీలకు కూడా తెలియచేసింది. దీంతో సోమవారం షేరు విలువ ఏకంగా 20శాతం క్రాష్ అయింది. డెల్టా కార్ప్ ఇలా క్రాష్ కావడం దాదాపు 3 నెలల వ్యవధిలో ఇది రెండోసారి. మొదటిసారిగా ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలపై జిఎస్‌టి కౌన్సిల్ 28శాతం టాక్స్ విధించిన సమయంలో ఈ యేడాది జులై 12న 23శాతం నష్టపోయింది. కాగా ప్రస్తుతం 20శాతం పడి పోవడంతో రెండో అతిపెద్ద క్రాష్‌గా నమోదైంది. షేరు వాల్యూ క్షీణతతో డెల్టాకార్ప్ మార్కెట్‌క్యాప్ 4,692 వేల కోట్ల నుంచి 3,850 కోట్లకు పడిపోయింది. ఈ రెండు భారీ క్రాష్‌ల వల్ల ఈ యేడాదిలో 30.91శాతం క్షీణించింది. అయితే మొత్తం టాక్స్ డిమాండ్ విలువలో డెల్టా కార్ప్‌పై 11,140 కోట్లు, దాని అనుబంధ సంస్థలు క్యాసినో డెల్టిన్‌డెన్ జాంగ్, హైస్ట్రీట్ క్రూయిసెస్, డెల్టా ప్లెజర్ క్రూయిసెస్‌పై దాదాపు 5,682 కోట్లకు జిఎస్‌టి విభాగం నోటీసులు ఇచ్చింది. పన్ను డిమాండ్లు కేవలం డెల్టా కార్ప్ ఒక్క సమస్యే కాదు, పరిశ్రమ వ్యాప్తంగా ఉన్నాయి. ప్రస్తుతం మాకు అందిన ఈ నోటీసులు ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఉన్నట్లు మా న్యాయనిపుణులు భావిస్తున్నారు. వీటిని సవాలు చేయడానికి అందుబాటులో ఉన్న చట్టపరమైన అన్ని పరిష్కారాలను అనుసరిస్తాము' అని కంపెనీ వెల్లడించింది.



## రూ.2వేల నోట్ల మార్పిడికి 5రోజులే గడువు!

**ముంబై, సెప్టెంబరు 25:** రెండు వేల రూపాయల నోట్ల మార్పినడికి గడువు దగ్గరపడుతోంది. బ్యాంకుల్లో మార్చుకోవడానికి ఆర్‌బిఐ ఇచ్చిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. అంటే ఇంకా అయిదు రోజులే మిగిలుంది. ఒక వేళ ఇప్పటికీ రూ.2వేల నోట్లు మార్చుకోకుంటే వెంటనే ఆ పని పూర్తి చేయండి. ఆర్‌బిఐ క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ.2వేల నోట్లను ఉపసంహరించుకున్న విషయం విదితమే. నోట్ల మార్పుడికి మే 23 నుంచి బ్యాంకుల్లో మార్చుకు నేందుకు అనుమతిచ్చింది. ఏదైనా బ్యాంకు శాఖలో ఒక రోజులో గరిష్టంగా రూ.20వేల విలువైన రూ.2వేల నోట్లను మార్చుకోవచ్చు. అదే సాధారణ సేవింగ్స్ అకౌంట్లు, జన్‌ధన్ ఖాతాల్లో డిపాజిట్లకు మాత్రం ఎలాంటి పరిమితీ లేదు. ఒకవేళ ఒకే రోజు రూ.50వేలకు పైబడి డిపాజిట్ చేయాల్సి వస్తే మాత్రం ఐటి నిబంధనల ప్రకారం పాన్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. నోట్ల మార్పిడికి స్లిప్ గానీ, ధ్రువీకరణ పత్రం గానీ అవసరం లేదని ఆర్‌బిఐ చెప్పినప్పటికీ, కొన్ని బ్యాంకులు మాత్రం ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొటున్నాయి. సెప్టెంబరు 26, 27 తేదీల్లో నోట్లు మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. 28న మిలాద్-ఉన్-నబి కారణంగా బ్యాంకులు పని చేయవు. మళ్లీ 29, 30 తేదీల్లో బ్యాంకులు పనిచేయనున్నాయి. ఆయా తేదీల్లో బ్యాంకు పనివేళల్లో పనినోట్లు మార్చుకోవచ్చు. సెప్టెంబరు 1 నాటికి 7శాతం నోట్లు వెనక్కి రావాలని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. గడచిన 25 రోజుల్లో ఎన్ని నోట్లు బ్యాంకులకు చేరాయి. ఇంకా మొత్తంగా ఎన్ని చేరుతాయి? అనేది తెలియరావాలి. అలాగే సెప్టెంబరు 30 తర్వాత రూ.2వేల నోటు గురించి ఆర్‌బిఐ ఏం నిర్ణయం తీసుకుంటోందనేది ఆసక్తికరం. అయితే నిర్దేశిత గడువు దాటిన తర్వాత కూడా రూ.2వేల నోటు లీగల్ టెండర్‌గా కొనసాగే అవకాశం ఉందని, లావాదేవీలకు అనుమతివ్వకుండా ఆర్‌బిఐ శాఖల వద్ద మాత్రమే మార్చుకునేందుకు అవకాశం ఇవ్వొచ్చని తెలుస్తోంది. అదే సమయంలో డెడ్‌లైన్‌లోపు ఎందుకు మార్చుకోలేకపోయిందీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.